


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





## నేడు లోకేష్ తిరుపతి పర్యటన

- వివరాలు 7 లో..



## నారీ శక్తి వందన్

మహిళా రిజర్వేషన్ బిల్లుపై పార్టీల అధ్యక్షులకు సీఎం చంద్రబాబు లేఖ

3

### క్వాంటమ్ టెక్నాలజీకి..

## అమరావతి లాంచ్ పాడ్

- దేశంలో తొలి క్వాంటమ్ రిఫరెన్స్ ఫెసిలిటీల ఆవిష్కరణ
- 45 లక్షలమందికి క్వాంటమ్, ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ
- క్వాంటమ్ మౌలిక సదుపాయాలతో రాష్ట్ర భవిష్యత్ నిర్మాణం
- ఔషధాలనుంచి క్రయోజెనిక్స్ వరకూ పరిశోధనలకు కేంద్రంగా క్వాంటమ్ వ్యాలీ
- ఎస్ఆర్ఎం, మేధాటవర్స్‌లోని 1ఎస్, 1క్యూ టెస్ట్‌బెడ్‌లను జాతికి అంకితంచేసిన సీఎం చంద్రబాబు

2

*ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లో ఓ సరికొత్త టెక్ అధ్యాయం ప్రారంభమైంది. దేశంలోనే తొలి క్వాంటమ్ రిఫరెన్స్ ఫెసిలిటీ ఆవిష్కృతమైంది. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, గన్నవరంలోని మేధా టవర్స్‌వద్ద ఏర్పాటు చేసిన 1ఎస్, 1క్యూ క్వాంటమ్ రిఫరెన్స్ ఫెసిలిటీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతికి అంకితం చేశారు. క్వాంటమ్ టెక్నాలజీకి అమరావతిని లాంచ్‌పాడ్‌గా మారుస్తామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.*




## ఉగ్రవాదం కన్నా ప్రమాదం వైసీపీ ఉన్మాదం



- ఆస్తి, అధికారం కోసం కుటుంబాన్నే విస్మరించారు
- ఎంపీలు 'ఆత్మాహుతి దళం' అని మాట్లాడుతున్నారు
- అది పార్టీయా? ఉగ్రవాద సంస్థనా? చెప్పాలి
- చంపేస్తాం, నరికేస్తామని బెదిరించే 'గొడ్డలి పార్టీ'
- రాష్ట్రంనుంచి ఉన్మాద శక్తులను తరిమికొట్టాలి
- జగన్‌రెడ్డిపై మంత్రి కొలుసు పార్థసారధి ధ్వజం

- వివరాలు 9 లో..



## కసి, పట్టుదలే.. మన ఉన్నతి

- సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించండి
- ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులకు అన్నివిధాలా ప్రోత్సాహం
- ప్రతి ఏడాదీ మిమ్మల్ని గుర్తించి ప్రోత్సహించాలనేది ప్రభుత్వ లక్ష్యం
- సమగ్రశిక్ష ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం
- ఎవరెస్ట్ పర్వతారోహణ చేయనున్న ప్రత్యేక అవసరాలుగల విద్యార్థుల బృందం
- నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను ప్రారంభించిన మంత్రి లోకేష్
- దేశంలోనే తొలిసారిగా ప్రత్యేక ప్రతిభావంతుల ఎవరెస్ట్ శిఖర అధిరోహణ యాత్ర
- విద్యార్థులను అభినందిస్తూ.. శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

4

## నేరడి బ్యారేజ్ ఏడాదిన్నరలో పూర్తి చేస్తాం



- నిరాటంకంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు
- తెలుగుదేశం హయాంలోనే గ్రామాల అభివృద్ధి
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- టెక్కలిలో అభివృద్ధి పనుల ప్రారంభం

- వివరాలు 11 లో..

## హంద్రీనీవా ప్రాజెక్టుకు ప్రాధాన్యం



- టీడీపీ హయాంలోనే రాయలసీమ అభివృద్ధి
- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

11

## ప్రజల్లోకి పార్టీ సిద్ధాంతాలు

- ఎన్టీఆర్, చంద్రబాబుల ఆశయ సాధనే మన మార్గం
- టీడీపీ బలోపేతానికి ప్రత్యేక సమయం పెట్టండి
- "కాఫీ కబుర్లు"లో క్లస్టర్ ఇన్‌చార్జిలకు మంత్రి లోకేష్ దిశానిర్దేశం

5



## నాడు ఎన్టీఆర్, చంద్రబాబు... నేడు మోదీ

తెలుగు గడ్డ నుంచి దేశ రాజధానికి - మహిళా రిజర్వేషన్ల ఆవిర్భావ గాథ

తల్లికి వందనంతో పాటు - పార్టీ కమిటీల్లో స్త్రీశక్తికి పెద్దపీట వేసిన నారా లోకేష్

- వివరాలు 8 లో..

### అంబేద్కర్ బాటలోనే

## కూటమి ప్రభుత్వం

- మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి
- విజయవాడలో రాష్ట్రస్థాయి జయంతి వేడుకలు

11



### ఏ మొహం పెట్టుకుని

## జువ్వలదిన్నె వెళ్తావు?



- నాడు ఫిషింగ్ హార్బర్ రాకుండా అడ్డుకోలేదా?
- పోర్టురాకుండా జీవోలు ఇప్పించింది మీరు కాదా?
- జగన్‌కు మంత్రి అనగాని సూటి ప్రశ్న
- మత్స్యకారులను రెచ్చగొట్టాలని చూస్తున్నారని ధ్వజం

10

## ఢిల్లీకి మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు



- పార్లమెంట్‌లో మహిళా బిల్లుకు నైతిక మద్దతు
- 18న పీఎంని కలిసి ధన్యవాదాలు
- చేనేత, జౌళి మంత్రి సవిత వెల్లడి

12

చైతన్యరథం

# క్వాంటమ్ టెక్నాలజీకి.. అమరావతి లాంచ్ పాడ్

- దేశంలో తొలి క్వాంటమ్ రిఫరెన్స్ ఫెసిలిటీల ఆవిష్కరణ
- 45 లక్షలమందికి క్వాంటమ్, ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ
- క్వాంటమ్ మౌలిక సదుపాయాలతో రాష్ట్ర భవిష్యత్ నిర్మాణం
- ఔషధాలనుంచి క్రయోజెనిక్స్ వరకూ పరిశోధనలకు కేంద్రంగా క్వాంటమ్ వ్యాలీ
- ఎస్ఆర్ఎం, మేధాటవర్స్‌లోని 1ఎస్, 1క్యూ టెస్ట్‌బెడ్‌లను జాతికి అంకితంచేసిన సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లో ఓ సరికొత్త టెక్ అధ్యాయం ప్రారంభమైంది. దేశంలోనే తొలి క్వాంటమ్ రిఫరెన్స్ ఫెసిలిటీ ఆవిష్కృతమైంది. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, గన్నవరంలోని మేధా టవర్స్‌వద్ద ఏర్పాటు చేసిన 1ఎస్, 1క్యూ క్వాంటమ్ రిఫరెన్స్ ఫెసిలిటీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతికి అంకితం చేశారు. క్వాంటమ్ టెక్నాలజీకి అమరావతిని లాంచ్‌పాడ్‌గా మారుస్తామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. క్వాంటమ్ రిఫరెన్స్ ఫెసిలిటీలను ప్రారంభించిన అనంతరం క్వాంటమ్ రంగనిపుణులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "ప్రపంచ క్వాంటమ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత మొట్టమొదటి క్వాంటమ్ రిఫరెన్సు ఫెసిలిటీని ప్రారంభించటం సంతోషంగా ఉంది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటమ్ ఫెసిలీటీ, మేధాటవర్స్‌లో 1క్యూ పేరిట మరో క్వాంటమ్ సిస్టం ఏర్పాటు చేశారు. ప్రపంచ క్వాంటమ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు, ప్రజలకు శుభాకాంక్షలు తెలియ చేస్తున్నాను. క్వాంటం సైన్స్ వందేళ్లు పూర్తైన సందర్భంగా ప్రపంచ క్వాంటమ్ దినోత్సవం రోజున దీన్ని సాకారం చేసుకుని చరిత్ర సృష్టించాం. విజ్ఞానమే సామాజిక ప్రగతికి చిహ్నమని చెప్పిన అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అమరావతిలో క్వాంటమ్ కంప్యూటర్ రిఫరెన్స్ ఫెసిలిటీని ప్రారంభించుకున్నాం. క్వాంటమ్ టెక్నాలజీని పరిశోధకులకు, కంపెనీలకు, విద్యార్థులకు అందుబాటులో ఉంచేలా ఈ టెస్ట్ బెడ్‌లను ఏర్పాటు చేయటంపై అందరికీ అభినందనలు. భారత తొలి ఓపెన్-యాక్సెస్ క్వాంటమ్ ఫెసిలిటీలతోపాటు అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తోన్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు. ఏక్యూవీని వేగంగా పూర్తిచేయటంలో సహకరిస్తున్న కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాండికర్‌కు ధన్యవాదాలు. అమరావతిలో ప్రారంభమైన 1ఎస్ , 1క్యూ క్వాంటమ్ హార్డ్‌వేర్ టెస్ట్‌బెడ్స్ క్వాంటమ్ ఉపకరణాలను పరీక్షించడానికి, సర్టిఫై చేయడానికి కీలకం. దేశంలోని తొలి క్వాంటమ్ కంప్యూటర్లకు ఆంధ్రప్రదేశ్ వేదిక అయినందుకు గర్విస్తున్నాను. ఐటీ రంగంలో కీలక పాత్ర పోషించిన తెలుగు గడ్డ ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీకి వేదికగా మారటం సంతోషదాయకం" అని ముఖ్యమంత్రి అన్నారు.

## క్వాంటమ్ రంగంలో ఆత్మనిర్భర్‌గా ఆంధ్రప్రదేశ్

"పారిశ్రామిక రంగానికి విద్యుత్ కీలకం. డిజిటల్ యుగానికి ఇంటర్నెట్ అంతే ముఖ్యం. ఆధునిక ఆవిష్కరణలకు క్వాంటమ్ టెక్నాలజీ ప్రధానం. క్వాంటమ్ సాంకేతికతలో సాధికారిత సాధించిన దేశాలే భవిష్యత్తును శాసించే అవకాశం ఉంటుంది. భారతీయ పరిశోధకులకు క్వాంటమ్ హార్డ్‌వేర్ పరీక్షించేందుకు అమరావతి క్వాంటమ్ రిఫరెన్స్ ఫెసిలిటీ ప్రధాన కేంద్రం అవుతుంది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని అమరావతి 1ఎస్ కంప్యూటర్ పరిశోధనలకు, మేధా టవర్స్‌లోని అమరావతి 1క్యూ కంప్యూటర్ పారిశ్రామిక వినియోగానికి తోడ్పడతాయి. అమరావతిలో ఏర్పాటైన ఈ రెండూ టెస్ట్ ఫెసిలిటీలు క్వాంటమ్ టెక్నాలజీలో దేశ సామర్థ్యాన్ని పెంచాయి. కేవలం 8 నెలల్లోనే క్వాంటమ్ కంప్యూటింగ్ రిఫరెన్సు ఫెసిలిటీలు వాస్తవరూపం దాల్చాయి. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో క్వాంటమ్ కంప్యూటర్లను నిర్మించాలని నేను ఇచ్చిన సూచనలమేరకు ఇవి ఏర్పాటయ్యాయి. దేశానికి, ప్రపంచానికి కావాల్సిన క్వాంటమ్ కంప్యూటింగ్ పరికరాలు కూడా ఇక్కడే తయారు చేసేలా కార్యాచరణ చేపట్టాం. ముంబైలోని టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్, బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, పూణెలోని డీఆర్డీఓ సహా వివిధ సంస్థల భాగస్వామ్యంతో స్వదేశీ టెక్నాలజీతోనే ఈ క్వాంటమ్ టెస్ట్ బెడ్‌లు సిద్ధమయ్యాయి. ఇక వ్యూహాత్మక టెక్నాలజీల్లో భారత్ ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం లేదని భావిస్తున్నాను. దేశీయంగానే క్వాంటమ్ ఉపకరణాలు తయారు చేయటం ఆత్మనిర్భర్ కార్యక్రమంలో కీలకమైన అంశం. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో రూపొందించుకున్న 10 సూత్రాల్లో డీప్ టెక్ కూడా ఓ కీలకమైన అంశం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

## డిసెంబరు నుంచి అమరావతి క్వాంటం వ్యాలీ

"కృష్ణా నదీతీరంలో ప్రజా రాజధాని అమరావతిని బ్లూ-గ్రీన్ సిటీగా కాలుష్యరహితంగా నెట్ జీరో కాన్సెప్టుతో నిర్మిస్తున్నాం. అమరావతిని శాశ్వత రాజధానిగా పార్లమెంటు చట్టబద్ధత కల్పించింది. తిరుపతిలో స్పేస్ సిటీ, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, గ్రీన్ హైడ్రోజన్, విశాఖలో మెడ్ టెక్, అనంతపురంలో సెమీ కండక్టర్ ఉత్పత్తి కేంద్రాలు అభివృద్ధి చేస్తున్నాం. డేటా సెంటర్ సహా, ఏఐ మౌలిక సదుపాయాలను కూడా త్వరలోనే ప్రారంభించబోతున్నాం. 15 బిలియన్ యూఎస్ డాలర్లతో గూగుల్ అతిపెద్ద పెట్టుబడిని ఏపీలో పెడుతోంది. ప్రతీ పౌరుడికీ ఏఐలాంటి సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలన్నదే మా లక్ష్యం. డిసెంబరునుంచి అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ కూడా ప్రారంభమవుతుంది. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్‌తోపాటు ప్రతీ వెయ్యిమందికి ఒక స్టార్టప్‌ను తీసుకురావాలని ఆలోచన చేస్తున్నాం. ఆర్టీఐహెచ్ ద్వారా స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహిస్తున్నాం. ఐఐటీ చెన్నై, ఐబీఎం, వైసర్ సంస్థల భాగస్వామ్యంతో 45 లక్షలమందిని ఏఐ, క్వాంటం, డేటా సెక్యూరిటీలో నిపుణులుగా తీర్చిదిద్దుతాం. సాంకేతికతను అనుసరించటం కాదు... ఆవిష్కరణల స్థాయికి ఏపి ఎదిగేలా చర్యలు చేపడుతున్నాం. కొత్త సంస్థలు, నైపుణ్యం, క్వాంటమ్ మౌలిక సదుపాయాలతో రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం. ఔషధాల ఆవిష్కరణ, వ్యవసాయ ఉత్పాదకత, రక్షణ పరిశోధన, లాజిస్టిక్స్, క్రయోజనిక్స్, ఫ్యాబ్రికేషన్, యాంప్లిఫైడ్ రీసెర్చ్‌లాంటి రంగాల్లో వినూత్న ఆవిష్కరణలు వస్తాయి. డిజిటల్ లావాదేవీలు మరింత సురక్షితంగా మారే అవకాశం ఉంది. క్లైమేట్ మోడలింగ్‌లాంటి అంశాలను చేపట్టవచ్చని" ముఖ్యమంత్రి వెల్లడించారు.

## తొలి క్వాంటమ్ టెస్ట్ ఫెసిలిటీ కలిగిన రాష్ట్రంగా ఏపీ

అమరావతి క్వాంటమ్ వ్యాలీలో భాగంగా నిర్మితమైన తొలి క్వాంటమ్ టెస్ట్ బెడ్స్‌తో ఆంధ్రప్రదేశ్ ఈ టెస్ట్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా మారింది. ఈ రెండు క్వాంటమ్ టెస్ట్ ఫెసిలిటీల ద్వారా క్వాంటమ్ కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించి సర్టిఫై చేసేందుకు అవకాశం ఏర్పడినట్టైంది. తద్వారా క్వాంటమ్ కంప్యూటర్ హార్డ్ వేర్‌ను పరీక్షించి సర్టిఫై చేసే సామర్థ్యాన్ని అమరావతి క్వాంటమ్ వ్యాలీ అందిపుచ్చుకుంది. మైనస్ 273 డిగ్రీల ఉష్ణోగ్రత మధ్య క్వాంటమ్ హార్డ్‌వేర్, సెమీ కండక్టర్లను పరీక్షించేలా రిఫరెన్స్ ఫెసిలిటీలను ఏర్పాటు చేశారు. క్వాంటమ్ కంప్యూటింగ్ పరికరాలు, ఉపకరణాలు తయారు చేసే వివిధ సంస్థలు, పరిశోధకులు, విద్యార్థులకు అందుబాటులో ఉండేలా ఎస్ఆర్ఎం వర్సిటీలోని 1ఎస్ క్వాంటమ్ రిఫరెన్స్ ఫెసిలిటి ఓపెన్ యాక్సెస్‌గా మార్చారు.

కార్యక్రమానికి కేంద్ర శాస్త్రసాంకేతిక శాఖ కార్యదర్శి అభయ్ కరాండికర్, వర్చువల్‌గా ప్రధాని సాంకేతిక సలహాదారు అజయ్ సూద్, డీఆర్డీఓ డీజీ ఆర్వీ ప్రసాద్, క్యూబిట్ ఫోర్స్ ఫౌండర్ వెంకట సుబ్రమణియన్, ఎస్ఆర్ఎం వర్సిటీ ప్రెసిడెంట్ సత్యనారాయణ్, వీసీ ప్రొఫెసర్ సతీష్ కుమార్, ఐఐటీ చెన్నై, తిరుపతి ప్రొఫెసర్లు కామకోటి, సత్యనారాయణ ఏపీ స్టేట్ క్వాంటమ్ మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్ తదితరులు హాజరయ్యారు.







# మహిళా రిజర్వేషన్ బిల్లు

## పార్టీల అధ్యక్షులకు సీఎం చంద్రబాబు లేఖ


అమరావతి (చైతన్య రథం): రాజకీయ పార్టీల అధ్యక్షులు, రాష్ట్రంలోని రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలక సీఎం చంద్రబాబు లేఖ రాశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు 'నారీ శక్తి వందన్'కు పార్లమెంట్‌లో మద్దతు తెలపాలని లేఖలో కోరారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, వైకాపా అధ్యక్షుడు జగన్, ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల, సీపీఎం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శులకు సీఎం లేఖలు రాశారు. "మహిళలకు మూడో వంతు రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాని సంకల్పాన్ని బలపరుద్దాం. బిల్లు ప్రవేశపెట్టే ఈనెల 16 భారత ప్రజాస్వామ్యంలో చారిత్రక ఘట్టం. నారీ శక్తి వందన్ అధినియం మహిళా సాధికారతకు, దేశ ఉన్నతికి దోహదపడుతుంది. ప్రభుత్వం, పరిపాలన, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరగాలి. అప్పుడే నిజమైన ప్రగతి సాధ్యం. భరతమాతను పూజించే దేశంగా నారీ శక్తికి వందనం పలుకుదాం" అని సీఎం చంద్రబాబు లేఖలో పేర్కొన్నార.

**ముఖ్యమంత్రి చంద్రబాబు రాసిన లేఖలోని పూర్తి సారాంశం.**

*నమస్కారం,*

*భారత ప్రజాస్వామ్యంలో ఏప్రిల్ 16, 2026 ఒక చారిత్రాత్మక, ఆనందకరమైన రోజుగా నిలుస్తుంది. మహిళా రిజర్వేషన్ అమలుకు బాటలువేసే 'నారీ శక్తి వందన్ అధినియం'సవరణ బిల్లు పార్లమెంట్ ఉభయసభల ముందుకు రానుండటంతో దశాబ్దాల కల నిజమవుతోంది. భారత ప్రజాస్వామ్యంలో శాశ్వతంగా నిలిచేలా, సమానత్వం సాధించేందుకు ఇది గొప్ప ముందడుగు.*

*"యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా" ఎక్కడ మహిళలను గౌరవిస్తారో... అక్కడ దేవతలు కొలువై ఉంటారని మన భారతీయ ధర్మం చెబుతోంది. దీనికి నిదర్శనమే 'నారీ శక్తి వందన్ అధినియం'. చట్ట సభల్లో మన ఆడబిడ్డలకు 33 శాతం రిజర్వేషన్లు 2029నుంచే అమల్లోకి వచ్చేలా చట్ట సవరణకు కేంద్రం సంకల్పించింది. ఇందుకోసం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించడం గొప్ప ఆలోచనగా నేను భావిస్తున్నాను.*



*ప్రపంచంలో మరే దేశంలోనూ లేని విధంగా చట్టసభల్లో మహిళలకు మూడోవంతు సీట్లు కేటాయించడం ప్రతీ భారతీయుడు గర్వించే సందర్భం. మహిళా సాధికారత దిశగా మనం చేస్తున్న ఆలోచనలు సాకారం అవుతుండటం అభినందనీయం. 'నారీ శక్తి వందన్ అధినియం' సవరణకు పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెడుతున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల తరపున, మహిళామూర్తుల తరపున ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేటి నిర్ణయం... రేపటి నూతన రాజకీయ పంథాకు, సాధికారతకు నాంది పలుకుతోంది.*

*ప్రభుత్వంలో, పరిపాలనలో, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని మొదటినుంచీ నేను బలంగా నమ్ముతాను. మహిళలకు సముచిత స్థానంతోనే సమాజాభివృద్ధి సాధ్యం. రాష్ట్ర, దేశ పురోగతిలో మహిళలు కీలక పాత్ర పోషించాలన్నది నా అభిమతం. విద్య, వైద్యం, పరిశోధనలు, టెక్నాలజీ, క్రీడలు, రక్షణ, పారిశ్రామిక, వాణిజ్య, సేవారంగాల్లో మహిళలు చూపుతున్న ప్రభావం అసామాన్యం. కఠోర శ్రమ, కర్తవ్య దీక్షతో నేడు ప్రతీ రంగంలోనూ మహిళలు తమ ప్రతిభ నిరూపించుకుంటున్నారు.*

*పార్లమెంట్‌తోపాటు రాష్ట్ర విధాన సభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే అంశంపై దశాబ్దాలుగా చర్చలు జరుగుతూనే ఉన్నాయి. 2023లో మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడితే ఎంపీలంతా పార్టీలకు అతీతంగా ఒకే తాటిపైకి వచ్చి మద్దతు పలికారు. ఆ రోజు భారత ప్రజాస్వామ్య చరిత్రలో అత్యంత ముఖ్యమైన మైలురాయిగా నేను భావించాను.*

*మహిళా రిజర్వేషన్ బిల్లుపై విస్తృతంగా చర్చలు జరిగాయి. త్వరితగతిన ఈ చారిత్రక చట్టం అమల్లోకి రావాలన్న ఏకాభిప్రాయం కూడా నాడు వ్యక్తమైంది. ప్రధానమంత్రి నాయకత్వంలో మహిళా రిజర్వేషన్లపై నిపుణులు, భాగస్వాములు, రాజకీయ పార్టీలనుంచి ప్రజాస్వామ్యయుతంగా అందరి అభిప్రాయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలనుంచే మహిళా రిజర్వేషన్లు అమలు కావాలన్న ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షకు మనందరం మద్దతు పలుకుదాం.*

*మహిళా రిజర్వేషన్‌పై అంతా ఒకే స్వరం వినిపించాలని ఆడబిడ్డల తరుపున బాధ్యతతో ఈ లేఖ రాస్తున్నాను. అన్ని రాజకీయ పార్టీలు, పార్లమెంటు సభ్యులు ఏకగ్రీవంగా ఇందుకు మద్దతు పలకాల్సిన అవసరం ఉంది. మన ఇంటి ఆడబిడ్డలను, మన దేశ మహిళలను గౌరవించుకునే ఈ అవకాశాన్ని మనందరం అదృష్టంగా భావిద్దాం. ఈ పవిత్ర ఘట్టంలో భాగస్వామి అయ్యే సందర్భాన్ని ఎవరూ వదులుకోవద్దు. చట్టసభల్లో మహిళలకు మూడోవంతు ప్రాతినిధ్యం కల్పించే చట్టాన్ని అమల్లోకి తెచ్చేందుకు మనస్ఫూర్తిగా మద్దతు పలకాలని కోరుతున్నాను. భరతమాతను పూజించే దేశంగా నారీ శక్తికి వందనం పలికే గొప్ప క్షణాలకు 140 కోట్లమంది భారతీయులు సిద్ధంగా ఉండాలి. ఈ చట్టం రాజకీయాలకు అతీతం... ఇది దేశ గౌరవానికి సంబంధించిన విషయం. ప్రతీ పార్టీ, ప్రతీ ఎంపీ ఈ చారిత్రాత్మక నిర్ణయంలో తమ ముద్ర వేయాలి. 'నారీ శక్తి వందన్ అధినియం' అమలుపరిచే విషయంలో ప్రధాని నరేంద్ర మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని సమష్టిగా బలపరుద్దాం అని విజ్ఞప్తి చేస్తున్నాను.*

*'నారీ శక్తీ వందన్ అధినియం' మహిళా సాధికారతతోపాటు దేశ ఉన్నతికి దోహదపడుతుంది. ఈ చారిత్రాత్మక విజయాన్ని చేకూర్చడంలో ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరుతున్నాను.*

**- నారా చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి**

# 'నారీ శక్తి వందన్'

## మనం ఆశించే రోజొస్తుంది: సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): 'నారీ శక్తి వందన్' చట్ట సవరణ బిల్లుకు మద్దతు పలికితే.. మనం ఆశించే రోజు వస్తున్నట్టేనని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం ఎక్స్ పోస్టు పెడుతూ.. "మహిళా రిజర్వేషన్ 'నారీ శక్తి వందన్'కు పార్లమెంట్‌లో మద్దతుపై రాష్ట్రంలోని రాజకీయ పార్టీల అధ్యక్షులకు, రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలకు ఈరోజు లేఖ రాశాను. 2029 ఎన్నికలనుంచే మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల అమలు చేసేలా తీసుకువస్తున్న 'నారీ శక్తి వందన్' చట్ట సవరణ బిల్లుకు మద్దతు పలకాలని లేఖలో కోరాను. మహిళలకు పార్లమెంట్, విధాన సభల్లో మూడోవంతు రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పాన్ని బలపరుద్దామని విజ్ఞప్తి చేశాను. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లు ప్రవేశపెట్టే ఈనెల 16 తేదీ భారత ప్రజాస్వామ్యంలో చారిత్రక ఘట్టంగా నిలుస్తుంది. 'నారీ శక్తి వందన్ అధినియం' మహిళా సాధికారతతోపాటు దేశ ఉన్నతికి దోహదపడుతుందని నా అభిప్రాయం. ప్రభుత్వంలో, పరిపాలనలో, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని నమ్ముతాను. భరతమాతను పూజించే దేశంగా నారీ శక్తికి వందనం పలుకుదాం" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# క్వాంటమ్ స్వయంసాధనలో ఏపీది కీలక అడుగు...

## కేంద్ర శాస్త్ర సాంకేతిక సలహాదారు అజయ్ కుమార్ సూద్



అమరావతి (చైతన్య రథం): ఏపీ రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్వాంటమ్ రిఫరెన్స్ టెస్ట్ ఫెసిలిటీని ప్రారంభించడం.. క్వాంటమ్ టెక్నాలజీలో స్వయం సమృద్ధి సాధనలో కీలక అడుగుగా చూడాలని కేంద్ర శాస్త్ర సాంకేతిక సలహాదారు అజయ్ కుమార్ సూద్ స్పష్టం చేశారు. క్వాంటమ్ రిఫరెన్స్ టెస్ట్ ఫెసిలిటీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర శాస్త్ర సాంకేతిక సలహాదారు అజయ్ కుమార్ సూద్ వర్చ్యువల్‌గా మాట్లాడుతూ.. "విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు క్వాంటమ్ రిఫరెన్స్ టెస్ట్ ఫెసిలిటీల ద్వారా క్వాంటమ్ రంగంలో విప్లవాన్ని అందిపుచ్చుకున్నారు. అమరావతి ఏఐ, క్వాంటమ్ రంగాల్లో దేశానికి హబ్‌గా మారుతుంది. క్వాంటమ్ టెక్నాలజీని అందిపుచ్చుకోవటంలో సీఎం చంద్రబాబు చూపిస్తున్న వేగం అంతటా వ్యక్తంకావాలి. ఈ రంగంలో నిపుణుల్ని కూడా సత్వరం సిద్ధం చేసుకోవాలి. ఐటీలాగే క్వాంటం రంగంలోనూ ప్రపంచానికి మన సత్తా చాటాలి. అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు ద్వారా ఆంధ్రప్రదేశ్ కీలకమైన ముందడుగు వేసింది. కేవలం క్వాంటమ్ అల్గారిథమ్స్ మాత్రమే కాదు, ఆటమిక్, క్రయోజనిక్ తదితర రంగాలనూ అందిపుచ్చుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా మారిపోతున్న వివిధ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని టెక్నాలజీ పరంగా మనం బలోపేతం కావాల్సి ఉంది. క్వాంటమ్ హార్డ్‌వేర్ తయారీలో భాగంగా ఇవాళ ప్రారంభించుకున్న రిఫరెన్సు ఫెసిలిటీలు కీలకంగా మారతాయి. దేశీయంగా తయారు చేసుకున్న ఉపకరణాలు స్వయం సమృద్ధిని సాధించటంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఈ క్వాంటమ్ ప్రయణాన్ని సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ డెవలప్‌మెంట్‌తోపాటు ఇతర ఆవిష్కరణలకూ విస్తరించాలని కోరుతున్నాను" అన్నారు.



*భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. చిత్రంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు, పలువురు నేతలు.*



# ఆదర్శప్రాయుడు అంబేద్కర్

## 135వ జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళి

అమరావతి (చైతన్య రథం): భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘన నివాళి అర్పించారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "అంటరానితనంతో కులవివక్షకు గురై కూడా ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వించే అత్యున్నత స్థాయికి ఎదిగిన అంబేద్కర్ ఆదర్శప్రాయుడు. ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశంగా మన దేశం నిలుస్తోందంటే దానికి కారణం ఆయన మనకు ఇచ్చిన రాజ్యాంగం. సమాన అవకాశాలు, హక్కులు అందించి, ప్రతి పౌరుడికీ రాజ్యాంగ రక్షణ కల్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనే మన లక్ష్యం కావాలి. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, బాధ్యత కలిగిన పౌరుడిగా ఉండడమే ఆ మహనీయునికి మనమిచ్చే ఘన నివాళి" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



# మహోన్నతుడు అంబేద్కర్

## జయంతి సందర్భంగా మంత్రి లోకేష్ నివాళి

అమరావతి (చైతన్య రథం): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఘన నివాళి అర్పించారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "పేద, బడుగు బలహీనవర్గాల శ్రేయస్సు, దేశ అభివృద్ధికి జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్. సమాజంలో అంటరానితనం నిర్మూలన, వివక్షపై అలుపెరుగని పోరాటం చేశారు. భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుంది. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశానికి వారు అందించిన సేవలను స్మరించుకుందాం" అని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

చైతన్యరథం



# కసి, పట్టుదలే.. మన ఉన్నతి



- సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించండి
- ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులకు అన్నివిధాలా ప్రోత్సాహం
- ప్రతి ఏడాదీ మిమ్మల్ని గుర్తించి ప్రోత్సహించాలనేది ప్రభుత్వ లక్ష్యం
- సమగ్రశిక్ష ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం
- ఎవరెస్ట్ పర్వతారోహణ చేయనున్న ప్రత్యేక అవసరాలుగల విద్యార్థుల బృందం
- నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను ప్రారంభించిన మంత్రి లోకేష్
- దేశంలోనే తొలిసారిగా ప్రత్యేక ప్రతిభావంతుల ఎవరెస్ట్ శిఖర అధిరోహణ యాత్ర
- విద్యార్థులను అభినందిస్తూ.. శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

ఉండవల్లి (చైతన్య రథం): కసి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదంటూ విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రత్యేక ప్రతిభావంతులకు ఏపీ సమగ్రశిక్ష ఆధ్వర్యంలో దేశంలోనే మొదటిసారిగా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలుగల విద్యార్థుల బృందం నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలుగల విద్యార్థుల బృందం నేపాల్ ఎవరెస్ట్ శిఖర అధిరోహణ యాత్ర చేపట్టడం దేశంలో ఇదే తొలిసారి. 21మంది విద్యార్థుల బృందం ఏప్రిల్ 15నుంచి 30వరకు 16 రోజులపాటు సాహస యాత్ర చేపట్టనుంది. 5,364 మీటర్ల ఎత్తులోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను ప్రభుత్వ విద్యాసంస్థల్లో 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులు అధిరోహించనున్నారు. వీరిలో 8మంది బాలికలున్నారు. 15న మధ్యాహ్నం విద్యార్థుల బృందం నేపాల్ రాజధాని ఖాట్మండూకు చేరుకోనుంది. అక్కడినుంచి ఈ ఎవరెస్ట్ పర్వతారోహణ సాహసయాత్ర ప్రారంభం కానుంది.

> *చిన్నప్పుడు మిమ్మల్ని ఎగతాళి చేసి ఉంటారు. ఎన్నో మాటలు అని ఉంటారు. వాటన్నిటిని అధిగమించి మీరు ఈ స్థాయికి వచ్చారు. అందుకు కారణం మీలో ఉన్న కసి, పట్టుదల, కమిట్మెంట్, ఫైర్.*

### కసి, పట్టుదలే మనల్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి

నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థులతో మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వారితో ముఖాముఖి నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. "ప్రత్యేక అవసరాలుగల విద్యార్థుల నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్ర చాలా ఆసక్తిగా అనిపిస్తోంది. మాలో ఉండని కృషి,పట్టుదల మీలో ఉంటాయి. మీ జీవితంలో ఇప్పటివరకు ఎన్నో మాటలు, అవమానాలు ఎదుర్కొని ఉంటారు. వాటన్నింటిని అధిగమించి ఇక్కడి వరకు వచ్చారు. మనలో ఉన్న కసి, పట్టుదలే మనల్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి" అని మంత్రి లోకేష్ ధైర్యం చెప్పారు.

### సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించండి

"ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులకు అన్ని విధాల అండగా ఉంటాం. సపోర్ట్ చేస్తాం. మీలాంటి వారిని ప్రోత్సహిస్తే సమాజంలో మార్పు వస్తుంది. దీనిని నేను వ్యక్తిగతంగా తీసుకుంటా. మా కుటుంబంలో కూడా ఒకరు సరిగా మాట్లాడటానికి తడబడేవారు. అనేక ఇబ్బందులు పడ్డారు. అతన్ని చాలామంది ఎగతాళి చేసేవారు. దేవుడు ప్రతి కుటుంబానికి ఓ పరీక్ష పెడతాడు. ఆ పరీక్షను జయించే శక్తి కూడా ఇస్తాడు. మీ అందరికీ ఆ శక్తి ఉంది. ప్రభుత్వం కూడా మద్దతుగా ఉంటుంది. సవాళ్లను అధిగమనించి ప్రపంచాన్ని జయించండి. సమాజం మిమ్మల్ని గౌరవించాలి. సొంత పిల్లల్లా చూసుకోవాలి. వ్యక్తిగా నేను ఆశించేది సమాజంలో మీరు తీసుకురావాలి" అని లోకేష్ పిలుపునిచ్చారు.

### ప్రతి ఏడాది మిమ్మల్ని గుర్తించి ప్రోత్సహించాలనేది ప్రభుత్వ లక్ష్యం

"ప్రతి ఏడాది మిమ్మల్ని గుర్తించి ప్రోత్సహించాలనేది ప్రభుత్వ లక్ష్యం. నూతన ఆవిష్కరణలను సీఎం చంద్రబాబునాయుడు ఎప్పుడూ ప్రోత్సహిస్తారు. ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ఒకమాట చెప్పారు. అమ్మకు చెప్పలేని పని చేయవద్దని సూచించారు. దీనిని అందరూ జీవితాంతం గుర్తుపెట్టుకోవాలి. జీవితంలో అనేక దశల్లో ఉపాధ్యాయుల దగ్గర నుంచి ఎంతోమంది సాయం అందిస్తారు.

> *ప్రతి కుటుంబానికి ఏదోక రకమైన పరీక్ష పెడతాడు దేవుడు. ఆ పరీక్షను జయించే శక్తిని కూడా దేవుడే ఇస్తాడు.*

> *సమాజం మిమ్మల్ని గౌరవించాలి. సొంత బిడ్డల్లా మిమ్మల్ని చూసుకోవాలి. ఒక వ్యక్తిగా సమాజంలో నేను ఆశించే మార్పు కొంతైనా తీసుకురావాలన్నదే నా లక్ష్యం.*

నా జీవితంలో కూడా పలువురు ఉపాధ్యాయులు, రాజిరెడ్డిలాంటి ప్రొఫెసర్లు సాయం చేశారు. మనం కూడా సమాజానికి ఎంతోకొంత తిరిగి ఇవ్వాలి. మీ జీవితంలో కనీస 10మందికి సాయపడాలి. అందరికీ ఆదర్శంగా ఉండాలి.

మిమ్మల్ని చిన్నచూపు చూడాలంటే భయపడాలి. కసితో, పట్టుదలతో పనిచేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్య, దివ్యాంగులకు ప్రోత్సాహం, అభ్యసన ఫలితాలపై దృష్టిపెట్టామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను విద్యార్థులు విజయవంతంగా పూర్తిచేయాలి" అని కోరుకుంటూ, వారిని అభినందిస్తూ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అందరితో కలిసి గ్రూఫ్ ఫోటో దిగారు. కార్యక్రమంలో పాఠశాల విద్య డైరెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, సమగ్రశిక్ష ఎస్పీడీ బి శ్రీనివాసరావు, ఏఎస్ పీడీ కె రవీంద్రనాథ్ రెడ్డి, అడ్వెంచర్ స్పోర్ట్స్ అకాడమీ సీఈవో శేఖర్‌బాబు, అడ్వెంచర్ స్పోర్ట్స్ అకాడమీ పర్వతారోహకులు సాయిక్ హిమాన్షు, రఘునాథరెడ్డి, ఎం పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



## మేమేంటో ప్రపంచానికి చూపించాలన్నదే నా లక్ష్యం

నేను పాఠశాలనుంచి ఇంటికి, ఇంటినుంచి పాఠశాలకు మాత్రమే వెళ్లేవాడిని. ఏవైనా ఫంక్షన్స్ ఉంటే వెళ్లేవాడిని కాదు. నా రూపుచూసి అందరూ ఎగతాళి చేసేవారు. నంబూరువద్ద ఎవరెస్ట్ బేస్ క్యాంప్ సెలక్షన్స్ జరుగుతున్నాయని మా టీచర్ చెబితే వెళ్లాను. సెలెక్ట్ అయ్యాను. గండికోట అడ్వెంచర్ స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ అందించారు. అక్కడ నాలాంటి విద్యార్థులు పరిచయమయ్యారు. ట్రైనింగ్ బాగా ఇచ్చారు. అనంతరం లద్దాఖ్ వెళ్లాం. మేమంటే ఏంటో ప్రపంచానికి చూపించాలనే కాన్ఫిడెన్స్‌తో వెళ్లాం. మేం అక్కడ ట్రెక్కింగ్ చేశాం. మాలాంటివారిని స్ఫూర్తిగా తీసుకుని మరికొంత మంది ముందుకొస్తారు. నీకు ప్రపంచమంటే ఏమిటో తెలియదు కదా. నీ ఫ్రెండ్స్ ఎవరూ పట్టించుకోరు. నువ్వు ఎదగాలి అని తల్లిదండ్రులు ప్రోత్సహించారు. ఈ అవకాశం కల్పించిన మంత్రి నారా లోకేష్‌కు, సమగ్రశిక్ష ఎస్పీడీ బి శ్రీనివాసరావుకు ధన్యవాదాలు. ముమ్ముందు మరింత మద్దతు అందించాలని కోరుకుంటున్నాను.



**- జి.విశ్వాస్, పదో తరగతి,**
**రామవరప్పాడు జడ్పీ హైస్కూల్, విజయవాడ**

## మన కష్టమే మన విజయమని నమ్ముతున్నా

నేను ఇల్లు, కాలేజీ తప్ప ఎక్కడికీ వెళ్లను. తిరుపతిలో సెలెక్షన్స్ ఉన్నాయని, ప్రయత్నించాలని మా భవిత స్కూల్ టీచర్లు శ్యామల, రాజేశ్వరి చెబితే వెళ్లాను. నీ కష్టమే నీకు విజయం తీసుకువస్తుందని చెప్పారు. సెలెక్ట్ అయిన తర్వాత గండికోట తీసుకెళ్లారు. బాగా ట్రైనింగ్ ఇచ్చారు. అక్కడ సెక్యూరిటీ కూడా ఉంది. కాబట్టి మాకు సులభమైంది. గండికోట అడ్వెంచర్ స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ సమయంలో రోజూ బాగా నడిపించేవారు. వెళ్లిపోదాం అనుకున్నాను. కష్టం తర్వాతే ఫలితం ఉంటుందని సార్స్ చెప్పారు. లద్దాఖ్‌లో మైనస్ ఐదు డిగ్రీల చలిలో ట్రెక్కింగ్ చేశాం. ఇప్పుడు అంతా బాగుంది. ఇలాంటి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు.



**- బి.సింధు, సెకెండ్ ఇంటర్,**
**ప్రభుత్వ జూనియర్ కళాశాల, న్యూపేట్, చంద్రగిరి, తిరుపతిజిల్లా**

## చేసి చూపిస్తానని చెప్పి.. విజయం సాధించాను

ఎవరెస్ట్ శిఖర అధిరోహణ యాత్ర చేపడుతుండటం చాలా ఆనందంగా ఉంది. గండికోటలో బాగా శిక్షణ ఇచ్చారు. మొదట మా నాన్న వద్దు, వచ్చేయమన్నారు. అమ్మ మాత్రం పట్టుపట్టింది. స్కూల్ ఫ్రెండ్స్ కూడా నువ్వు చేయలేవన్నారు. నేను చేసి చూపిస్తానని చెప్పా. మా గ్రూఫ్ ఫోటో చూసిన తర్వాత మా అమ్మ చాలా సంతోషించింది. లద్దాఖ్ చూసిన తర్వాత నా మైండ్ పోయింది. అక్కడి సుందర ప్రదేశాలు చాలా బాగున్నాయి. చలివేసినా అందరూ ఉండటంవల్ల ముందుకుసాగాం. ఇలాంటి అవకాశం కల్పినందుకు ధన్యవాదాలు. నేను సెలెక్ట్ అయిన మా ఫ్రెండ్స్ అందరూ క్లాప్స్ కొట్టారు.



**- పి.రూప సాయిశ్రీ, 9వ తరగతి,**
**గొల్లపాలెం జడ్పీ హైస్కూల్, గోరింట, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా.**

చైతన్యరథం



# ప్రజల్లోకి పార్టీ సిద్ధాంతాలు

మంగళగిరి (చైతన్య రథం): పార్టీ సిద్ధాంతాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, పార్టీ సిద్ధాంతాలే నాయకత్వానికి బలమని విద్య, ఐటి మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జుల శిక్షణ తరగతుల్లో భాగంగా "కాఫీ కబుర్లు"కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ... "తెలుగుజాతి విశ్వఖ్యాతి అంటే గుర్తుకొచ్చేది అన్న ఎన్టీఆర్. తెలుగుజాతి శక్తిఏంటో ప్రపంచానికి చూపించిన వ్యక్తి చంద్రబాబు. వీరిద్దరూ బలమైన సిద్ధాంతాలతోనే విజయం సాధించారు. వారిని ఆదర్శంగా తీసుకోవాలి" అని నేతలకు మంత్రి సూచించారు.

- ఎన్టీఆర్, చంద్రబాబుల ఆశయ సాధనే మన మార్గం
- టీడీపీ బలోపేతానికి ప్రత్యేక సమయం పెట్టండి
- "కాఫీ కబుర్లు"లో క్లస్టర్ ఇన్‌చార్జిలకు మంత్రి లోకేష్ దిశానిర్దేశం



### సిద్ధాంతాలే నాయకత్వానికి బలం

"ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మాత్రమే కాకుండా, వాటి వెనుక ఉన్న పార్టీ సిద్ధాంతాలను కూడా ప్రజలకు వివరించడం అత్యంత కీలకం. కార్యకర్తల మధ్య ఐక్యత, క్రమశిక్షణ ఉంటేనే పార్టీ మరింత బలపడుతుంది. సిద్ధాంతాలపై ఆధారపడి ప్రజల్లో విశ్వాసం పెంచుకుంటేనే దీర్ఘకాలిక రాజకీయ విజయాలు సాధ్యమవుతాయి. సిద్ధాంతపరంగా ఎదిగిన నాయకత్వమే పార్టీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది" అని మంత్రి దిశానిర్దేశం చేశారు.

### ఆరు ముఖ్య సిద్ధాంతాలు గ్రామస్థాయికి తీసుకెళ్లాలి

"ఎన్ని పనులున్నా సీఎం, నేను ప్రతివారం ఏదోక రోజు పార్టీ కార్యాలయంలో గడుపుతూ ప్రజా సమస్యలను వింటూ పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాం. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ప్రత్యేక సమయం కేటాయించాలి. పార్టీ ప్రవేశపెట్టిన ఆరు ముఖ్య సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కల్పించాలి" అని మంత్రి సూచించారు.

### పార్టీతో కార్యకర్తలను అనుసంధానం చేసేది 'మై టీడీపీ'

"ప్రతి బూత్, క్లస్టర్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేయడం అత్యవసరం. రాజకీయాల్లో కొత్తతరాన్ని ప్రోత్సహిస్తూ, సిద్ధాంతపరంగా శిక్షణ పొందిన నాయకత్వాన్ని నిర్మించాల్సిన అవసరం ఉంది. "మై టీడీపీ" యాప్ ద్వారా కార్యకర్తలు తమ కార్యకలాపాలను తప్పనిసరిగా నమోదు చేయాలి. ప్రతి ఒక్కరి పనితీరును పార్టీ అధినేత పర్యవేక్షిస్తున్నారు. వ్యక్తిగత పనులు పూర్తిచేసుకుని కొంత సమయం కేటాయించి క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటిని అధికారుల ద్వారా పరిష్కరించేందుకు కృషి చేయండి. సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించండి. కష్టపడిన వారికి తగిన గుర్తింపు తప్పకుండా లభిస్తుంది" అని హామీ ఇచ్చారు.

### రెడ్ బుక్ సమాజ బాగు కోసం.. రాజారెడ్డి రాజ్యాంగంతో ఈ విధ్వంసం

"గతంలో దేవాలయంలాంటి తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై, చంద్రబాబు ఇంటిపై, నాయకులపై వైసీపీ నాయకులు దాడులకు పాల్పడ్డారు. కార్యకర్తలను హింసించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలపై దమనకాండకు పాల్పడ్డారు. అమర్‌నాథ్ గౌడ్, అబ్దుల్ సలాం, తోట చంద్రయ్యలను వెంటాడి మరీ చంపారు. డా.సుధాకర్, కోడెల శివప్రసాద్, మిస్బా అనే చిన్నారిలను వేధించి మరణానికి కారకులయ్యారు. అధికారంలో ఉన్నప్పుడు విధ్వంసం, దాడులు, హత్యలు, అవినీతితో చెలరేగిపోయిన జగన్.. అధికారం పోయాక కూటమి ప్రభుత్వంపై విష ప్రచారాలతో విరుచుకుపడుతున్నాడు. ఐకమత్యంగా పోరాట స్ఫూర్తితో వైసీపీ ఫేక్ ఫ్యాక్టరీనుంచి వచ్చే ఫేక్ సమాచారాన్ని తిప్పికొట్టండి. నా రెడ్ బుక్ సమాజ బాగు కోసమైతే, రాజారెడ్డి రాజ్యాంగంతో జగన్ సమాజాన్ని నాశనం చేయాలనుకున్నాడు. ఏ ఆత్మ చెప్పిందో కానీ మావిగన్ అంటూ కలవరిస్తున్నాడు జగన్" అని మంత్రి లోకేష్ ఎద్దేవా చేశారు.

### నేతల మధ్య సఖ్యత ముఖ్యం

"రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉంది కాబట్టే అమరావతికి చట్టబద్ధత వచ్చింది, విశాఖ ఉక్కు పరిరక్షణ జరిగింది. రాష్ట్రానికి ప్రత్యేక నిధుల సాధన వంటి విజయాలు సాధ్యమవుతున్నాయి. పొత్తు ధర్మాన్ని పాటిస్తూ కూటమి భాగస్వాములతో కలిసి పని చేయాలి. కుటుంబంలా ఐక్యంగా ఉంటేనే ప్రభుత్వం స్థిరంగా ఉంటుంది. కుటుంబసభ్యుల మధ్య కలహాలు వస్తే అంతా కలిసి కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకున్నట్టే, కూటమి నేతలు కుటుంబంలా కూర్చొని చర్చించుకుని విభేదాలు విడనాడలి" అని మంత్రి లోకేష్ పార్టీ శ్రేణులకు సూచించారు.









చైతన్యరథం

# ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటా

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి లోకేష్ 88వ రోజు ప్రజాదర్బార్

## ప్రజలనుంచి వినతులు స్వీకరణ.. అండగా ఉంటామని భరోసా



మంగళగిరి (చైతన్య రథం): మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ 88వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ ప్రాంతాలనుంచి పార్టీ కార్యాలయానికి వచ్చిన సామాన్యులు, టీడీపీ కార్యకర్తలను మంత్రి ఆప్యాయంగా పలకలించారు. వివిధ సమస్యలపై వారినుంచి వినతులు స్వీకరించారు. నంద్యాల జిల్లా జూపాడు మండలం 35 బొల్లవరం, తాటిపాడు, భాస్కరాపురం గ్రామాల పరిధిలోని సుమారు 72 ఎకరాలను నిషేధిత భూముల జాబితా 22(ఏ)1(సి)లో చేర్చారని, విచారించి ఆయా భూములను నిషేధిత భూముల జాబితానుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయా భూములు వారసత్వంగా తమకు సంక్రమించాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షలమంది ఉన్న టూవీలర్స్ మెకానిక్‌లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ టూవీలర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి కోరారు. రాష్ట్రంలో ముదిరాజ్ సామాజికవర్గానికి ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముదిరాజ్ సంఘం ఆంధ్రపదేశ్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.



### డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తున్న విజయ్ కలాంకు మంత్రి లోకేష్ అభినందన

అంతకుముందు డ్రగ్స్, ఇతర మత్తుపదార్థాల వినియోగంవల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు డ్రగ్స్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ మిషన్ దండి మార్చ్ 2.0 పేరుతో తిరుపతినుంచి విశాఖ వరకు వెయ్యి కిలోమీటర్ల మేర సైకిల్ యాత్ర చేపట్టిన వైబ్రంట్స్ ఆఫ్ కలామ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు విజయ్ కలాంను పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసి మంత్రి అభినందించారు. ఇప్పటివరకు విజయ్ కలాం 549 కి.మీల సైకిల్ యాత్రను పూర్తిచేశారు.

















# లోకేష్‌కు ఘన స్వాగతం

- **తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్న విద్యా మంత్రి**
- **నేడు తిరుపతి, నెల్లూరు జిల్లాలో పర్యటన**



తిరుపతి (చైతన్య రథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో పర్యటనల నేపథ్యంలో మంగళవారం రాత్రే తిరుపతి ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఎయిర్‌పోర్టులో మంత్రి లోకేష్‌ను సాదరంగా స్వాగతించిన టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన లోకేష్.. అభిమానులతో ఫోటోలు దిగి ఉత్సాహపర్చారు. బుధవారం తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో మంత్రి నారా లోకేష్ పర్యటించనున్నారు. బుధవారం ఉదయం తిరుపతి పట్టణం రాజీవ్ గాంధీ కాలనీలో ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను మంత్రి లోకేష్ ప్రారంభిస్తారు. అనంతరం చంద్రగిరి హైస్కూల్ గ్రౌండ్స్‌లో స్వర్గీయ నారా రామ్మూర్తినాయుడు క్రీడా వికాస కేంద్రాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం తిరుపతి సమీపం అవిలాలవద్ద ఏర్పాటు చేసిన వేదికలో చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొంటారు. సాయంత్రం నెల్లూరులో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కుమారుడి వివాహ వేడుకకు మంత్రి లోకేష్ హాజరవుతారు.






















## "ఎదురుచూపులకు నేటితో ముగింపు"

అమరావతి (చైతన్యరథం): ఫలితాలొస్తున్నాయి. విద్యార్థుల కష్టానికి తగిన ఫలితాలు అందుకోబోతున్నారు. బుధవారం ఇంటర్ ఫలితాలు వెలువడుతున్న నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ విద్యార్థులను ఉత్సాహపరుస్తూ 'నేటితో ఎదురుచూపుల కు ముగింపు"అంటూ ట్వీట్ చేశారు. "ఇంటర్మీడియన్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలు నేటి ఉదయం 10:31 గంటలనుంచి విడుదల కానున్నాయి. resultsbie.ap.gov.inలో వెంటనే చూసుకోండి లేదా క్యూలను దాటవేయండి.వాట్సాప్ (9552300009)లో మాన మిత్రకు "Hi" అని పంపండి. సెకన్లలో మీ ఫలితాన్ని పొందండి.ప్రతి విద్యార్థికి ఆల్ ది బెస్ట్! ఇది మీ క్షణం. వెళ్లి రాణించండి" అంటూ ఎక్స్ పోస్టులో మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు.

# నాడు ఎన్టీఆర్, చంద్రబాబు... నేడు మోదీ

## తెలుగు గడ్డ నుంచి దేశ రాజధానికి - మహిళా రిజర్వేషన్ల ఆవిర్భావ గాథ

## తల్లికి వందనంతో పాటు - పార్టీ కమిటీల్లో స్త్రీశక్తికి పెద్దపీట వేసిన నారా లోకేష్

సనాతన ధర్మంలో "స్త్రీ"కి పూజనీయ గౌరవాన్ని ఇచ్చిన ఘనత భారతదేశానిదే. నేటి స్వాతంత్ర్య భారతదేశములో తొలిసారిగా మహిళలకు చట్టసభల్లోనూ 33% రిజర్వేషన్ల కేటాయింపుతో.. రాజకీయ కీర్తిని, సామాజిక గౌరవాన్ని, సమానత్వపు హక్కులను చట్టబద్ధం చేసే సుముహూర్తపు గడియలకు మరికొన్ని గంటలే మిగిలి ఉన్నాయి. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తున్నారన్న శుభ సందర్భం గూర్చి ప్రస్తుతం దేశమంతా చర్చ జరుగుతోంది. జాతీయ స్థాయిలో నరేంద్ర మోడీ నాయకత్వంలో తీసుకొస్తున్న ఈ ప్రతిష్టాత్మక సంకల్పానికి అన్ని రాష్ట్రాలు, అన్ని వర్గాలు జేజేలు పలుకుతున్నాయి. భారతదేశ ప్రగతికి ఈ సంకల్పం సత్ఫలితాలను ఇవ్వబోతుందని ప్రపంచ స్థాయి రాజకీయ మేధావి వర్గాలు సైతం కితాబిస్తున్నాయి. మరి ఇంత గొప్ప సంకల్పానికి తెలుగు గడ్డపై నాలుగు దశాబ్దాల క్రితమే నందమూరి తారక రామారావు నాంది పలికారన్నది.. ఓ సజీవ చరిత్ర.

### మూడు దశాబ్దాల క్రితమే తెలుగు గడ్డపై చట్టసభల్లో రిజర్వేషన్లు

ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో మహిళా సాధికారత ప్రగతిని పరిశీలిస్తే, అది ఒక్కరోజులో ఏర్పడిన వ్యవస్థ కాదు. దశాబ్దాలుగా రూపుదిద్దుకున్న ఒక సామాజిక, ఆర్థిక మార్పు. ముఖ్యంగా నందమూరి తారక రామారావు నాయకత్వంలో 1983లో ప్రారంభమైన మార్పులు మహిళల జీవితాల్లో ప్రాథమిక భద్రతను తీసుకొచ్చాయి. రాజకీయ సాధికారతలో భాగంగా 1994-95 కాలంలో పంచాయతీలు, మున్సిపాలిటీలలో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంతో వేలాది మహిళలు ప్రజాప్రతినిధులుగా ఎదిగారు. అలాగే 1997 జనవరి 3న ప్రారంభమైన జన్మభూమి కార్యక్రమం ద్వారా గ్రామస్థాయి కమిటీలలో 30 శాతం పైగా మహిళా ప్రాతినిధ్యం కల్పించి స్థానిక పాలనలో వారి పాత్రను గణనీయంగా పెంచడం జరిగింది. అదేవిధంగా రూ.2 కిలో బియ్యం పథకం ద్వారా సుమారు 1.5 నుంచి 2 కోట్ల కుటుంబాలకు ఆహార భద్రత కల్పించబడగా, దాని ప్రత్యక్ష లబ్ధిదారులు సుమారు 70 నుంచి 80 లక్షల మంది మహిళలే. భర్తను కోల్పోయిన మహిళలకు పింఛన్ల రూపంలో నెలకు రూ.50 నుంచి రూ.75 వరకు అందించడం ఆ కాలానికి గణనీయమైన సహాయంగా చరిత్రకెక్కింది. ఉచిత ఇళ్ల స్థలాల పంపిణీ ద్వారా మహిళల పేరుతో ఆస్తి కల్పించడం కుటుంబాల్లో వారి స్థానాన్ని బలోపేతం చేసింది. నందమూరి తారక రామారావు తీసుకున్న ఈ నిర్ణయం ప్రధానంగా మహిళలను రక్షించాలి, నిలబెట్టాలి అనే సంక్షేమ దృక్పథమే ప్రధానంగా కనిపించింది. 1995 తరువాత నారా చంద్రబాబు నాయుడు పాలనలో మహిళా సాధికారతకు కొత్త దిశ దశ లభించింది. సంక్షేమం నుంచి ఆర్థిక స్వావలంబన వైపు దృష్టి మళ్లింది. డ్వాక్రా, స్వయం సహాయక సంఘాలు (SHGs) గ్రామీణ మహిళల జీవితాలను పూర్తిగా మార్చేశాయి. సుమారు 40 లక్షల మంది మహిళలు SHGs లో సభ్యులై, మైక్రో ఫైనాన్స్ ద్వారా రూ.5,000 నుంచి రూ.50,000 వరకు రుణాలు పొందారు. వెలుగు /ఐకెపీ వంటి ప్రాజెక్టుల ద్వారా మరో 60 లక్షల మంది మహిళలు ఆదాయం సృష్టించే కార్యకలాపాల్లో పాల్గొన్నారు. ఇది కేవలం పథకాల అమలు కాదు.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మహిళలను కేంద్రంగా నిలబెట్టిన నిర్మాణాత్మక మార్పు. కుటుంబాల్లో నిర్ణయాధికారంలో కూడా మహిళల పాత్ర పెరగడం ఈ దశలో ముఖ్యమైన పరిణామం. మహిళా సాధికారత సాధనలో ఆంధ్రప్రదేశ్లో ఎన్టీఆర్, చంద్రబాబు తీసుకొచ్చిన ఈ సంస్కరణలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. 2014 - 2019 మధ్య కాలంలో మహిళా సంక్షేమం మరో కీలక దశలోకి ప్రవేశించింది. నాటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పసుపు కుంకుమ పథకం ద్వారా సుమారు 90 లక్షల మంది మహిళలకు రూ.10,000 చొప్పున నేరుగా నగదు అందించడం జరిగింది. NTR భరోసా పింఛన్ల ద్వారా సుమారు 30 లక్షల మహిళలకు నెలకు రూ.1,000 నుంచి రూ.2,000 వరకు నాడు చంద్రబాబు ప్రభుత్వం అందించింది. అదేవిధంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు పెళ్ళికానుక పథకం ద్వారా 3 నుంచి 5 లక్షల యువతులు రూ.25,000 నుంచి రూ.1,00,000 వరకు సహాయం పొందారు. చంద్రన్న బీమా ద్వారా ప్రమాద మరణాలకు రూ.5 లక్షల వరకు భద్రత కల్పించడం కుటుంబాల్లో ఆర్థిక రిస్క్‌ను తగ్గించి మహిళలకు చేదోడు వాదోడుగా నిలిచింది. ఈ విధంగా ఓవైపు సంక్షేమం మరోవైపు ఆర్థిక బలోపేతం అనే ద్వంద్వ విధానంతో సుమారు 1.2 కోట్ల మంది మహిళలు వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందినట్లు నాడు పలు కేంద్ర ప్రభుత్వ సంస్థలే అంచనా వేసి ప్రకటించాయి.

### ఆస్తిలో సమాన హక్కు దేశానికే ఆదర్శం

ఆంధ్రప్రదేశ్‌లో మహిళా సాధికారతకు పునాది వేసిన కీలక నిర్ణయాల్లో భాగంగా, నందమూరి తారక రామారావు నాయకత్వంలోని ప్రభుత్వం 1986లో హిందూ వారసత్వ చట్టానికి రాష్ట్ర స్థాయిలో సవరణలు చేసి కుమార్తెలకు కూడా కుమారుల మాదిరిగానే పితృఆస్తిపై సమాన హక్కు కల్పించడం ద్వారా చట్టపరమైన విప్లవానికి శ్రీకారం చుట్టింది. ఈ సంస్కరణ కుటుంబ ఆర్థిక వ్యవస్థలో మహిళల స్థానాన్ని బలపరిచినట్టే కాకుండా దేశవ్యాప్తంగా తరువాతి చట్టాలకు మార్గదర్శకంగా నిలిచింది; ఇదే భావనతో కేంద్రం Hindu Succession (Amendment) Act, 2005ను 2005 సెప్టెంబర్ 9న అమల్లోకి తీసుకువచ్చింది. మహిళల ఉన్నత విద్యాభివృద్ధి దిశగా 1983లో తిరుపతిలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం స్థాపనతో ప్రత్యేక అవకాశాలు కల్పించారు.

ప్రధానంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో 1983నుంచి ప్రారంభమైన మహిళా సాధికారత ప్రయాణం 2024-2026 కాలానికి వచ్చేసరికి మరింత విస్తృత రూపం దాల్చిందని గణాంకాలు సూచిస్తున్నాయి. ప్రస్తుతం స్వయం సహాయక సంఘాల (SHGs) వ్యవస్థలో సుమారు 90 లక్షల నుంచి 1 కోటి మంది మహిళలు కొనసాగుతుండగా, 2024 తర్వాత అమలులోకి వచ్చిన NTR విద్యా లక్ష్మి పథకం ద్వారా ఒక్కో మహిళకు రూ.10,000 నుంచి రూ.1,00,000 వరకు తక్కువ వడ్డీ రుణాలు అందుతున్నాయి. అదే సమయంలో కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు వివాహ భద్రతను కొనసాగించగా, పావలా వడ్డీ రుణాలు చిన్న వ్యాపారాల వైపు మహిళలను ప్రోత్సహిస్తున్నాయి. అయితే 2019 - 2024 మధ్య వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పాలనపై కల్తీ మద్యం ఘటనలు, అమరావతి ఉద్యమంలో మహిళల పట్ల వ్యవహారం వంటి అంశాలపై విమర్శలు వెల్లువెత్తాయి. మొత్తంగా 1983 నుంచి 2026 వరకు వివిధ ప్రభుత్వాల పథకాల ద్వారా లక్షల స్థాయి నుంచి కోట్ల స్థాయికి పెరిగిన ఈ లబ్ధిదారుల సంఖ్య మహిళా సంక్షేమ విధానాల విస్తరణను ప్రతిబింబిస్తోంది. అయితే మహిళల ఆదాయం, జీవన ప్రమాణాలు, నిర్ణయాధికారం వంటి అంశాల్లో వచ్చిన మార్పే అసలు అభివృద్ధి ప్రమాణమని గుర్తించాలి.

### తొలి రోజుల్లో 4.4 శాతమే

మరికొన్ని గంటల్లో పార్లమెంటులో ఆమోదం పొందనున్న మహిళా బిల్లుతో.. భారతదేశంలో మహిళల రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుదల కీలక మలుపు తిరగనుంది. వాస్తవానికి 1952లో మొదటి లోక్‌సభలో మహిళల ప్రాతినిధ్యం కేవలం.. 4.4% (22 మంది) మాత్రమే ఉండగా, 2019లో అది 14.4% (78 మంది)కి పెరిగింది. స్థానిక సంస్థలలో 1992లో వచ్చిన 73వ, 74వ రాజ్యాంగ సవరణల తర్వాత దేశవ్యాప్తంగా 15 లక్షల మందికి పైగా మహిళలు పంచాయతీలు, మున్సిపాలిటీలలో ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యారు. ఇందులో సుమారు 46% వరకు మహిళలే ఉన్నారని కేంద్ర గణాంకాలు సూచిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో మూడు దశాబ్దాలకు ముందుగానే 33% రిజర్వేషన్లు అమలు చేయడం వల్ల ఈ సంఖ్యలు వేగంగా పెరిగాయి. అదేవిధంగా, మహిళల ఆర్థిక భాగస్వామ్యం పెరగడంతో SHGs ద్వారా దేశవ్యాప్తంగా 8 కోట్లకు పైగా మహిళలు ఆర్థిక కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు. ఈ గణాంకాలతో మహిళా సాధికారత.. కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం కాకుండా, రాజకీయ, ఆర్థిక రంగాల్లో సమగ్రంగా విస్తరిస్తోందని స్పష్టం చేస్తున్నాయి.

- గుంటుపల్లి శ్రీదేవి చౌదరి
రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు
కావలి- నెల్లూరు జిల్లా



# సేంద్రియ సేద్యం రైతుకు దన్ను

- సృజనాత్మక ఆలోచనతో 'ఏలూరు రైతు సంపద'
- ఆసక్తి రేకెత్తిస్తోన్న జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ప్రయోగం




ఏలూరు (చైతన్య రథం): సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులను ప్రోత్సహించడం, నాణ్యమైన ఆహార ఉత్పత్తులకు బ్రాండ్ ఇమేజ్ కల్పించడమే లక్ష్యంగా ఏలూరు కలెక్టర్ వెట్రిసెల్వి చొరవ తీసుకున్నారు. 'ఏలూరు రైతు సంపద' డాట్ ఇన్ అనే ఒక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీని ద్వారా జిల్లాలో సేంద్రియ సేద్యం చేస్తున్న అన్నదాతలు వారు పండించే ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించుకునే అవకాశాన్ని ఉచితంగా కల్పించారు. ప్రస్తుతం మార్కెట్లో సేంద్రియ ఉత్పత్తుల పేరుతో జరుగుతున్న మోసాలను నియంత్రించడం, రైతు- వినియోగదారులకు మధ్య దళారీ వ్యవస్థ లేకుండా ఉండేందుకు ఈ ప్రత్యేక ప్లాట్‌ఫాంను కలెక్టర్ ఏర్పాటు చేయించారు. వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ అయ్యే ఉత్పత్తులను జిల్లా వ్యవసాయ-ఉద్యానశాఖలు ధ్రువీకరిస్తాయి. దాంతో వినియోగదారులు నేరుగా పోర్టల్లోకి వెళ్లి కావాల్సిన ఉత్పత్తులను ఎంపిక చేసుకుని రైతుతో మాట్లాడి తీసుకోవచ్చు.


### సృజనాత్మక ఆలోచనలో భాగంగా..

వచ్చే సమావేశం నాటికి ప్రతి కలెక్టర్ ఒక సృజనాత్మక ఆలోచనతో రావాలని ఇటీవల కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఆ దిశగా ఏలూరు కలెక్టర్ ఈ వెబ్‌సైట్ రూపకల్పనకు చొరవ తీసుకున్నారు. జిల్లా వ్యవసాయ, ఉద్యానశాఖ, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలశాఖ అధికారులను సమన్వయం చేసుకుని దీన్ని రూపొందించారు. ఉత్పత్తులను కొనుగోలు చేసినప్పుడు ఆన్‌లైన్‌లో చెల్లింపులు చేయటానికి క్యూఆర్ కోడ్ వినియోగదారులకు అందుబాటులో ఉంచారు. దూర ప్రాంతాలకు చెందిన వారు ఎవరైనా బుక్ చేసుకుంటే వారికి సరకులు పంపటానికి కార్గో బస్సులు, పార్సిల్ సర్వీసులు సులభతరం చేయాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్యాకింగ్, బ్రాండింగ్, లేబులింగ్, సర్టిఫికేషన్‌పై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. త్వరలో జరిగే కలెక్టర్ల సదస్సులో దీన్ని ప్రజంట్ చేయనున్నారు.

**250 రకాల ఉత్పత్తులు:** జిల్లాలో 50 వేల ఎకరాల్లో సేంద్రియ సాగు చేస్తున్నారు. కూరగాయలు, పండ్లు, పప్పులు, చిరు ధాన్యాలు, వంటనూనెలు, కొబ్బరినూనె, మసాలా దినుసులు, హోమ్మేడ్ చాక్లెట్లు, బెల్లం, పొడులు వంటి సుమారు 250 రకాల ఉత్పత్తులను 500 మంది రైతులు అప్లోడ్ చేశారు. ఈనెల 18 లేదా 19న ఏలూరులో రైతు సంపద ఉత్పత్తుల భారీ మేళాను ఏర్పాటుచేసి ఈ వేదికను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కలెక్టర్ నిర్ణయించారు. జిల్లాలో ఆయా శాఖల్లో పనిచేసే అధికారులు, ఉద్యోగులు రైతుల ఉత్పత్తులను ఏదో ఒకటి ఆర్డర్ చేసుకోవాలని సోమవారం పీజీఆర్ఎస్‌కు హాజరైన అధికారులకు కలెక్టర్ సూచించారు.

# ఉగ్రవాదంకంటే ప్రమాదం వైసీపీ ఉన్మాదం

- ఆస్తి, అధికారం కోసం జగన్మోహన్ రెడ్డి కుటుంబాన్నే విస్మరించారు
- ఎంపీలు 'ఆత్మహుతి దళం' అని మాట్లాడుతుంటే అది పార్టీయా, ఉగ్రవాద సంస్థా?
- చంపేస్తాం, నరికేస్తాం అని బెదిరించే వైసీపీ ఒక 'గొడ్డలి పార్టీ'
- సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు, రెచ్చగొట్టే వీడియోలు
- నాసిరకం మద్యంతో వేల మంది ప్రాణాలు తీసిన ఘనత జగన్‌దే
- బాబాయి హత్యను గుండెపోటుగా చిత్రీకరించిన అరాచక పార్టీ వైసీపీ
- రాష్ట్రం నుంచి ఉన్మాద శక్తులను తరిమికొట్టాలి
- గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి కొలుసు పార్థసారథి



మంగళగిరి (చైతన్యరథం): గ్రామీణ ప్రాంతాల్లో ఒక సామెత ఉంటుంది.. "కుటుంబ గౌరవాన్ని రోడ్డు మీద పడేసే వాడిని చూసి, నీ బతుకు చెడ ఎందుకు పుట్టావురా?" అని తిట్టుకుంటారు. ఈరోజు జగన్మోహన్ రెడ్డి పరిస్థితి కూడా అలాగే ఉందని గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. అధికారం కోసం, ఆస్తి కోసం కన్నతల్లిని, తోడబుట్టిన చెల్లిని కూడా లెక్కచేయకుండా తన రక్త సంబంధీకులచేతే శాపనార్థాలు పెట్టించుకునే స్థాయికి ఆయన దిగజారిపోయారని ధ్వజమెత్తారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబ గౌరవాన్ని ఈరోజు జగన్ బజారున పడేశారు. వైసీపీ అనుసరిస్తున్న అరాచక విధానాలు, ఆ పార్టీ నాయకుల ఆలోచనా ధోరణి చూస్తుంటే అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలైన ఆల్‌ఖైదా, ఐసిస్ వంటి వాటికి, వీరికి పెద్ద తేడా లేదనిపిస్తోందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

'ఉగ్రవాద సంస్థలు సమాజానికి ఎంత నష్టం జరుగుతుందో ఆలోచించకుండా, భయాందోళనలు సృష్టించడం ద్వారా తమ సిద్ధాంతాలను ప్రజలపై రుద్దాలని చూస్తాయి. వైసీపీ కూడా సరిగ్గా అదే బాటలో నడుస్తోంది. బాంబులు వేయడం, మారణాయుధాలతో దాడులు చేయడం ద్వారా ప్రజల్లో భయం పెంచి దాని ద్వారా పబ్లిసిటీ పొందాలనేది ఉగ్రవాదుల వ్యూహం. వైసీపీ నాయకులు కూడా అదే రకమైన అరాచక భాషను, దాడులను నమ్ముకున్నారు. అమాయక యువకుల్లో ఉండే భక్తిని, నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని ఉగ్రవాద సంస్థలు వారిని ఎలాగైతే ఊబిలోకి లాగుతాయో వైసీపీ కూడా యువతను తప్పుదోవ పట్టిస్తోంది. ఉగ్రవాద సంస్థల మాదిరిగానే సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వీడియోలు, తప్పుడు ప్రచారాల ద్వారా సమాజంలో విషం చిమ్ముతోంది. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి అరాచకమే అజెండాగా సాగుతున్న వైసీపీ విధానాలు రాష్ట్రానికి ఎంత ప్రమాదకరమో గుర్తించాలి' అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అది గొడ్డలి పార్టీ...

'ఉగ్రవాదులు సమాజంలో భయాందోళనలు సృష్టించడానికి వ్యవస్థలను, వనరులను ఎలాగైతే ధ్వంసం చేస్తారో, వైసీపీ నాయకులు కూడా అదే బాటలో వెళ్తున్నారు. "జగన్మోహన్ రెడ్డి ఏం చెబితే అది చేస్తాం.. అవసరమైతే ఆత్మహుతి దళంగా మారుతాం" అని మిథున్ రెడ్డి వంటి సీనియర్ ఎంపీ మాట్లాడటం చూస్తుంటే ఇది ప్రజాస్వామ్య పార్టీనా లేక ఉగ్రవాద ముఠానా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. చంపేస్తాం, నరికేస్తాం, పొడిచేస్తాం అని మాట్లాడే వారు ప్రజాస్వామ్యవాదులు ఎలా అవుతారు. సొంత తండ్రి, బాబాయి మరణాలను కూడా రాజకీయం కోసం ఆయుధాలుగా వాడుకున్న చరిత్ర జగన్మోహన్ రెడ్డిది. నిరంతరం నరుకుతాం, చంపుతాం అని బెదిరించే వారి భాష ఉగ్రవాదుల కంటే ఘోరంగా ఉంది. అందుకే ప్రజలు వైసీపీ ని ఒక రాజకీయ పార్టీగా కాకుండా "గొడ్డలి పార్టీ"గా చూస్తున్నారని ఎద్దేవా చేశారు. ఉగ్రవాద సంస్థలు ఏ విధంగా అయితే అభివృద్ధిని, వ్యవస్థలను కుప్పకూలుస్తాయో.. గత ఐదేళ్లలో వైసీపీ నేతలు కూడా రాష్ట్ర వనరులను, వ్యవస్థలను అదే విధంగా విధ్వంసం చేశారు. వీరి ఉన్మాదపూరిత భావజాలం రాష్ట్ర భవిష్యత్తుకు గొడ్డలిపెట్టు. ప్రజలందరూ ఈ అరాచక ధోరణిని గమనించాలి' అని మంత్రి విజ్ఞప్తి చేశారు.

## ఉన్మాదానికి పరాకాష్ట

కశ్మీర్ వంటి ప్రాంతాల్లో విధ్వంసం సృష్టించే ఉగ్రవాదుల నోట మనం 'ఆత్మహుతి దళం' అనే మాట వింటాం. కానీ దురదృష్టవశాత్తూ ఈరోజు వైకాపా ఎంపీలే తాము జగన్ కోసం ఆత్మహుతి దళాలుగా మారుతామని చెప్పడం వారి ఉన్మాదానికి పరాకాష్ట. "జగన్ ఏం చెబితే అది చేస్తాం" అనడం ప్రజాస్వామ్యమా లేక ముఠా పాలనా?. భారతదేశ చరిత్రను గమనిస్తే, గాంధీజీ, నెహ్రూ వంటి మహోన్నత నాయకుల కాలంలో కూడా అంతర్గత ప్రజాస్వామ్యం ఉండేది. నాయకత్వం తీసుకునే నిర్ణయాల్లో తప్పులుంటే సుభాష్‌చంద్రబోస్ వంటి వారు నిర్మొహమాటంగా వ్యతిరేకించారు. కానీ వైసీపీ నాయకులు తమ ఆస్తులు కాపాడుకోవడం కోసం, దోచుకున్నది దాచుకోవడం కోసం జగన్ చెప్పిన ప్రతి అరాచకానికీ గుడ్డిగా తల ఊపుతున్నారు. ఇలాంటి "గుడ్డి విధేయత" భారత రాజకీయాల్లో ఎప్పుడూ లేదు.' అని గుర్తు చేశారు.

బలహీనవర్గాలకు చెందిన తోట చంద్రయ్య చేసిన తప్పేంటి? ఆయన ఏమైనా సమాజానికి నష్టం చేశారా? కేవలం ఒక పార్టీ సిద్ధాంతాన్ని నమ్ముకున్నందుకు, ఆయనను తమ వైపు తిప్పుకోలేక నడిరోడ్డుపై దారుణంగా హత్య చేస్తారా? ఒక సామాన్య కార్యకర్తను కూడా బతకనివ్వని ఈ వికృత భావజాలం ఉగ్రవాదం కాక ఇంకేమిటని నిలదీశారు. వైసీపీ పాలనలో ఎదురు తిరిగిన వారిని, ప్రశ్నించిన వారిని ఏ విధంగా అణచివేశారో ఈ రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని మంత్రి అన్నారు. రేపల్లెలో తన సోదరిని అవమానించారని ప్రశ్నించిన చిన్నారి అమర్నాథ్ గౌడ్‌ను అత్యంత కిరాతకంగా సజీవ దహనం చేశారంటే వీరి ఉన్మాదం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. మాస్క్ అడిగిన పాపానికి ఒక దళిత డాక్టర్‌ను పిచ్చోడిగా ముద్రవేసి వేధించి, చివరకు ప్రాణం పోయేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఒక పార్లమెంట్ సభ్యుడిని అని కూడా చూడకుండా తమను విమర్శించారనే నెపంతో కిడ్నాప్ తరహాలో అరెస్ట్ చేసి కస్టడీలో హింసించి ప్రాణాపాయ స్థితికి తీసుకెళ్లిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిది అని పార్థసారథి విమర్శించారు.

రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా, యువతకు ఉపాధి దొరకకుండా చేయడమే వైసీపీ ఏకైక లక్ష్యంగా కనిపిస్తోందని మంత్రి ఆరోపించారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తుంటే వారిని బెదిరించేలా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారు. మేము అధికారంలోకి వస్తే మిమ్మల్ని జైల్లో పెడతాం, మీ అంతు చూస్తామని బెదిరింపులకు దిగడం వల్ల రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలు వెనక్కిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణంగా ఏ రాజకీయ పార్టీ అయినా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు "ప్రభుత్వం కంటే మెరుగ్గా సంక్షేమం అందిస్తాం" అని చెప్తుందని, కానీ వైసీపీ మాత్రం కేవలం విధ్వంసం, బెదిరింపులు, హత్యలే అజెండాగా పెట్టుకుందని మంత్రి మండిపడ్డారు. ఈ విధ్వంసక భావజాలం నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని పిలుపునిచ్చారు.


## హాని చేసే వారిని వెనకేసుకు వస్తారా!

'సాధారణంగా ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజా సమస్యల మీద పోరాడుతుంది. కానీ జగన్మోహన్ రెడ్డి తీరు ఇందుకు భిన్నంగా ఉంది. తెనాలిలో గంజాయికి బానిస అయి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఒక వ్యక్తిపై పోలీసులు చర్యలు తీసుకుంటే.. జగన్ స్వయంగా వెళ్లి అతన్ని పరామర్శించడం సిగ్గుచేటు. సమాజానికి హాని చేసే వారిని వెనకేసుకురావడం ఏ రకమైన రాజకీయం? రైతుల పరామర్శ పేరుతో జగన్ నిర్వహించిన ర్యాలీల్లో "నరుకుతాం.. చంపేస్తాం" అనే బోర్డులు పట్టుకోవడం, రప్పారప్పా అంటూ నినాదాలు చేయడం చూస్తుంటే.. ఆయన సమాజంలోకి ఏ విధమైన సందేశాన్ని పంపాలనుకుంటున్నారో ప్రజలు ఆలోచించాలి. గత ప్రభుత్వ హయాంలో తమ స్వార్థం కోసం ప్రజల ప్రాణాలతో జగన్ ప్రభుత్వం చెలగాటం ఆడింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో క్వాలిటీ లేని, స్పూరియస్ మద్యాన్ని సరఫరా చేశారు. ఆ మద్యం తాగి తమ కిడ్నీలు పాడైపోతున్నాయని, ఆరోగ్యం దెబ్బతింటోందని ప్రజలు మొత్తుకున్నా జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదు. కేవలం డబ్బు కోసం వేల మంది ప్రాణాలు పోవడానికి కారణమైన వైసీపీని ఉగ్రవాద పార్టీ అనడంలో తప్పులేదన్నారు. ఏ ప్రతిపక్షమైనా తాము వస్తే ఇంకా ఎక్కువ అభివృద్ధి చేస్తాం, యువతకు ఉద్యోగాలు ఇస్తాం అని చెప్తుంది. కానీ వైసీపీ మాత్రం కేవలం భయాందోళనలు సృష్టించి, పెట్టుబడిదారులను బెదిరించి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టాలని చూస్తోంది.

కొలంబియాలో పాబ్లో ఎస్కోబార్ కొకైన్ వ్యాపారంతో మాఫియా రాజ్యాన్ని ఏలి, "డబ్బు లేదా బులెట్" అనే సిద్ధాంతంతో నడిచాడు. ఈరోజు జగన్ రెడ్డి కూడా అదే మాఫియా, ఉగ్రవాద భావజాలంతో "డబ్బు లేదా అధికారం" అనే సూత్రంతో రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ప్రజల్లో, పెట్టుబడిదారుల్లో భయం సృష్టించి రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేయడమే ఆయన పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవమైన అమరావతిపై జగన్ తనకున్న ద్వేషాన్ని అధికారంలోకి వచ్చిన మొదటి రోజే చూపించారని గుర్తు చేశారు. తనకు నచ్చలేదనే ఒకే ఒక్క కారణంతో ప్రజా వేదికను కూల్చివేసి వినాశనానికి నాంది పలికారు. అమరావతిని దెబ్బతీయడానికి 'మూడు రాజధానుల' అనే ఆచరణ సాధ్యం కాని ముసుగును తీసుకొచ్చి రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టారు. తనను వ్యతిరేకించారనే కారణంతో శాసనమండలిని రద్దు చేయాలని చూసి తీరా అవసరం పడేసరికి 'మడం తిప్పిన' చరిత్ర ఆయన దని ఎద్దేవా చేశారు.

సొంత చెల్లిని ఆస్తి విషయంలో ఇబ్బంది పెడుతున్న జగన్, భవిష్యత్తులో తన స్వార్థం కోసం ఎంతకైనా తెగిస్తారు. ఎన్టీఆర్ మహిళలకు కల్పించిన సమాన ఆస్తి హక్కును ఈ ఉగ్రవాద భావజాలం ఉన్న పార్టీ రద్దు చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్రం ఇప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది. ఇటువంటి ఉగ్రవాద శక్తులను అణచివేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే కాకుండా ప్రజల మీద కూడా ఉంది. గత ఎన్నికల్లో జగన్ తీరుకు ప్రజలు 11 సీట్లతో తగిన బుద్ధి చెప్పారు. భవిష్యత్తులో ఈ ఉగ్రవాద శక్తులు రాష్ట్రంలో నామరూపాలు లేకుండా చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రాన్ని దేశంలోనే నెం.1 స్థానానికి తీసుకెళ్లేందుకు అహర్నిశలూ శ్రమిస్తున్న చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని ప్రతి ఒక్కరూ బలోపేతం చేయాలన్నారు. అధికారం కోసం వైసీపీ ఎంతటి దారుణానికైనా ఒడిగడుతుందని చెప్పడానికి వివేకానంద రెడ్డి మరణమే నిదర్శనమని మంత్రి విమర్శించారు. 2019 ఎన్నికల్లో గెలవడానికి సొంత బాబాయి మరణాన్ని ఒక ఆయుధంగా వాడుకున్నారని మండిపడ్డారు. వివేకానంద రెడ్డి శరీరంపై ఉన్న గాయాలను చూస్తే అది హత్య అని ఎవరికైనా అర్థమవుతుంది. కానీ అత్యంత దారుణంగా హింసించబడిన ఆ శవాన్ని చూసి కూడా 'గుండెపోటు' అని ప్రచారం చేయగలిగిన ఘనత ఒక్క వైసీపీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు.

ఒకవైపు ఉన్మాద శక్తులు రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తుంటే మరోవైపు నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం, యువతకు ఉపాధి కల్పించడం ద్వారా ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలపడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు. వైసీపీ లాంటి అరాచక శక్తులు పొరపాటున అధికారంలోకి వస్తే రాష్ట్రం మళ్లీ హింస, విధ్వంసం, అరాచకాల ఊబిలోకి వెళ్తుందని.. ప్రజలందరూ ఈ విషయాన్ని లోతుగా ఆలోచించాలని మంత్రి కోరారు. కేవలం అధికారం కోసం కుటుంబాన్ని, వ్యవస్థలను, చివరకు ప్రజల ప్రాణాలను పణంగా పెట్టే ఉగ్రవాద భావజాలాన్ని శాశ్వతంగా నాశనం చేయాల్సిన సమయం వచ్చిందని స్పష్టం చేశారు. అరాచక శక్తులను నామరూపాలు లేకుండా చేసి, అభివృద్ధికి అండగా నిలవాలని రాష్ట్ర ప్రజలకు మంత్రి పార్థసారథి విజ్ఞప్తి చేశారు.



# ప్రాజెక్టుల యజమానులను బెదిరించేందుకే

## జువ్వలదిన్నె పర్యటన చేస్తున్నారా?

- నాడు ఫిషింగ్ హార్బర్‌కు అడ్డుపడింది మీరు కాదా
- మీ ఐదేళ్ల పాలనలో విధ్వంసానికి బీజం వేశారు
- అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే నలిగిపోతావు
- జగన్‌రెడ్డిపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ధ్వజం



ఆత్మకూరు/నెల్లూరు (చైతన్యరథం): ప్రాజెక్టుల యజమానులను బెదిరించేందుకే జగన్‌రెడ్డి జువ్వలదిన్నె పర్యటనకు వస్తున్నారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ధ్వజమెత్తారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో విధ్వంస పరిపాలన జరిగింది. నేడు కూడా ఆ పార్టీ కుట్రలు చేస్తూనే ఉందని మండిపడ్డారు. జగన్ హయాంలో అమ రావతిలో అంబేద్కర్ విగ్రహం లేదన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వైసీపీకి వచ్చిన 11 సీట్లు కూడా ఆ పార్టీకి రావని వ్యాఖ్యానించారు. రాజధాని అమరావతిలో నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని, నాడు జగన్ మూడుముక్కల ఆట ఆడారని ధ్వజమెత్తారు. ఇప్పుడు కొత్తగా మావిగన్ అంటూ కొత్త నాటకా లకు తెర లేపారని మండిపడ్డారు. జగన్ వల్ల ఇతరులకు ప్రాణహాయం ఉంది.. తన తండ్రి దగ్గర నుంచి తన చిన్నాన్న వరకు ప్రాణాపాయంలో బతికారు. ఇప్పుడు గన్ కల్చర్ కావాల్సి వచ్చింది. జగన్ ప్రభుత్వం వచ్చాక అనేక ప్రాజెక్టులను మధ్యలోనే నిలిపివేశారు. లక్షలాది మంది రైతులు నిరాశ్రయులైన కన్నెత్తి చూడని దుర్మార్గుడు జగన్. గన్ కల్చర్, డ్రగ్ కల్చర్ కలిగిన వ్యక్తి. ఆయన ఇంట్లో ఉండి పబ్జి ఆడుకోవడం బెటర్ అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జగన్‌రెడ్డి నెల్లూరుకు వచ్చి ఏం చెప్పదలుచు కున్నాడో చెప్పాలని ప్రశ్నించారు. నెల్లూరు జిల్లాను అనుక్షణం అభివృద్ధి చేస్తూ ఉన్నాం. జగన్ హయాంలో అభివృద్ధి శూన్యం. జువ్వలదిన్నె పూర్తి చేసి ప్రారంభించి పరిశ్రమలు తెచ్చేందుకు కృషిచేస్తున్నాం. అక్కడ ఉన్న మత్స్యకార కుటుంబాలను ఆదుకుం టామని తెలిపారు. జగన్ ఏ మొహం పెట్టుకుని జువ్వలదిన్నె వస్తున్నారు. వాస్తవాలను వక్రీకరించడానికే వస్తున్నారా? ఇప్పుడు ఉన్న మీ ప్రజాప్రతినిధి కావలి నుంచి సముద్రం వరకు లే అవుట్ లు వేసుకుని అమ్ముకుంటే అడగడం చేతగాని వాడు జగన్‌రెడ్డి అని ధ్వజమెత్తారు. ప్రాజెక్టుల యజమానులను బెదిరించడానికి నెల్లూరు జిల్లాకు వస్తున్నారని మండిపడ్డారు. జగన్ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే జగన్నాథ రథచక్రాలు రోడ్డుపైన తిరుగు తున్నాయి. రథచక్రాల కింద మీరు, మీ పార్టీ నలిగిపోక తప్పదని హెచ్చరించారు. మేము కన్నెర్రజేస్తే మీరు ఎక్కడ ఉంటారో తెలియదు. నీ మేకపోతు గాంభీర్యానికి భయపడేవాడు ఎవడూ ఇక్కడ లేరని హితవుపలికారు. నా రాజకీయ జీవితంలో నీలాంటి బచ్చాగాళ్లను చాలామందిని చూశాను. వైసీపీ నాయకులు ఎవరైె నా హద్దులు మీరితే తాటతీస్తామని హెచ్చరించారు.

# టీడీపీతోనే దళితులకు సామాజిక న్యాయం

- ఎన్టీఆర్ పార్టీ స్థాపనతోనే రిజర్వేషన్లు
- వారికి అత్యున్నత పదవుల్లో అవకాశం
- అంబేద్కర్ ఆశయసాధనకు ప్రభుత్వం కృషి
- జయంతి వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం(చైతన్యరథం): అంబేద్కర్ అందించిన రాజ్యాం గం కారణంగానే బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని లక్ష్మీ టాకీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ కన్వెన్షన్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. దేశంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలంతా అంబేద్కర్ వారసులేనన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం కారణంగానే ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారు. హక్కులు పొందుతున్నారు. పూలే లాంటి ఎంతోమంది మహనీయులు సామాజిక అవసమానతలపై పోరాటం చేశారు. వారి బాటలోనే అంబేద్కర్ నడిచారు. విద్య ద్వారా మాత్రమే అసమానతల నిర్మూలన సాధ్యమని భావించి ఉన్నత చదువులు చదువుకున్నారు. దేశంలోని ప్రతిఒక్కరికీ విద్య సహా అన్ని హక్కులు అందాలని ఆకాంక్షించారు. రాజ్యాంగ రచనకు వచ్చిన అవకాశాన్ని బడుగు బలహీన వర్గాల వారి బతుకుల్లో వెలుగులు నింపడం కోసం ప్రత్యేక ప్రాధాన్యమిచ్చారని కొనియాడారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రజల హక్కులను అణచివేయాలని ప్రయత్నించినా ప్రజలు ప్రజా స్వామ్యాన్ని నిలబెట్టారు. గతంలో ప్రభుత్వాలు ప్రజలు, ప్రతిపక్షాలను అణచివేసేందుకు ప్రయత్నించినా ప్రజలు కాపాడుకున్నా రు. గత ఐదేళ్ల పాలనా కాలంలో అనుసరించిన దుర్మార్గపు విధానాల ను ఎదురించి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు. ప్రతిఒక్కరూ మరొకరికి చేయూత అందించినపుడే అసమానతలు తొలగిపోయి అంబేద్కర్ కోరిన సమాజం సాకారమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపనతో బడుగు బలహీన వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించారు. విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అనేక మార్పులు తీసుకొచ్చారు. లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగి, శాసనసభ స్పీకర్‌గా కావలి ప్రతిభాభారతిని ఎంపిక చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదని గుర్తుచేశారు. మచిలీపట్నం లో అంబేద్కర్ భవనం నిర్మాణానికి గతంలో శ్రీకారం చుట్టాం. త్వరలోనే ప్రారంభించుకుని పూర్తి చేస్తాం. అవసరమైన మేరకు సీఎస్ఆర్ ఫండ్స్ కూడా తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కలెక్టర్ డి.కె.బాలాజీ, ఎస్పీ వి.విద్యాసాగర్‌నాయుడు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ పాల్గొన్నారు.

## సామాజిక న్యాయాన్ని గొంతు నులిమేసి

# రాజ్యాంగంపై మాట్లాడతారా!

- మీ పాలనలో సాగింది రాజారెడ్డి రాజ్యాంగం
- దళిత ద్రోహులకు అంబేద్కర్ పేరు తలిచే అర్హత లేదు
- జగన్, వైసీపీ నేతలపై నిప్పులుచెరిగిన శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ



మంగళగిరి (చైతన్యరథం): 'ఈరోజు రాష్ట్రంలో ఒక విచిత్రమైన పరిస్థితి కనిపిస్తోంది. దళితులపై నిత్యం అరాచకాలకు పాల్పడే వైసీపీ నాయకులు, జగన్ మోహన్ రెడ్డి అంబేద్కర్ జయంతి వేడుకలు జరపడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు' అని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'ఒక దళితుడిని చంపి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీని పక్కన కూర్చోబెట్టుకుని రెడ్ కార్పెట్ పరిచిన మీకు అంబేద్కర్ పేరు తలిచే హక్కు ఉందా? ప్రాణాలు కాపాడే డాక్టర్ సుధాకర్ మాస్కులు అడిగితే.. పిచ్చివాడనే ముద్ర వేసి చిత్రహింసలు పెట్టి చంపేసిన పాపం మీది కాదా? ఇసుక మాఫియాను ప్రశ్నించిన వరప్రసాద్ అనే దళిత యువకుడికి సగం గుండు కొట్టించిన మీ అరాచక పాలనను చూసి అంబేద్కర్ క్షమిస్తారా? చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 'అంబేద్కర్ విదేశీ విద్య' పథకం నుంచి మహనీయుడి పేరు తీసేసి, జగన్మోహన్ రెడ్డి విదేశీ విద్య అని మీ పేరు తగిలించుకున్నప్పుడే మీ దళిత వ్యతిరేకత బయటపడలేదా? జగన్ మోహన్ రెడ్డీ మీ సొంత నియోజకవర్గమైన పులివెందులలో ఒక దళిత మహిళపై అత్యాచారం జరిగితే కనీసం అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. బాధితురాలికి న్యాయం చేయాలన్న ఆలోచన కూడా మీకు రాలేదు. ఇలాంటి ఘటనలపై నోరు మెదపని మీకు, బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు ఎత్తే నైతిక అర్హత అసలు ఉందా' అని అడుగుతున్నాను.

గిరిజనులకు సంబంధించిన 16 పథకాలను రద్దు చేసిన మీకు అంబేద్కర్ జయంతి జరిపే నైతిక అర్హత ఎక్కడిదని విమర్శించారు. గత ప్రభుత్వంలో మీరు అమలు చేసింది అంబేద్కర్ రాజ్యాంగం కాదు కేవలం 'రాజారెడ్డి రాజ్యాంగం'. ఎంతో మంది దళితులను, వెనుకబడిన వర్గాల వారిని అన్యాయంగా పొట్టనబెట్టుకున్నారు. ఎందరో బలహీనవర్గాల జీవితాలను ఛిద్రం చేసి అరాచక పాలన సాగించిన మీరు ఈరోజు ఏ మొహం పెట్టుకుని అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుతున్నారు? దళితులపై దాడులు చేస్తూ, వారిని వేధిస్తూ అంబేద్కర్ గారిని తలుచుకునే హక్కు మీకు ఎక్కడుంది?"

వైసీపీ పాలనలో దళితులపై జరిగిన అరాచకాలు చూస్తుంటే ఒళు గగుర్పొడుస్తోంది. మీ హయాంలో దాదాపు 56,981 మంది దళితులు దాడులకు గురయ్యారు. ఇంతమంది ప్రాణాలు, ఆస్తులు బలైపోతుంటే వైసీపీ సమాధానం చెప్పగలదా? 637 మంది దళిత మహిళలపై అత్యాచారాలు జరిగినా, ఏనాడూ జగన్మోహన్ రెడ్డి కనీసం ఒక్క రివ్యూ మీటింగ్ కూడా పెట్టిన పాపాన పోలేదు. దళిత బిడ్డల మానప్రాణాలకు రక్షణ లేని మీకు, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరు తలిచే హక్కు ఎక్కడిది? అంతేకాదు, దళితులు సాగు చేసుకుంటున్న 11వేల ఎకరాల భూములను నిర్దాక్షిణ్యంగా లాక్కున్న చరిత్ర మీది. టీడీపీ హయాంలో దళితుల సంక్షేమం కోసం అమలు చేసిన 28 పథకాలను పక్కన పెట్టేసి వారి అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకున్నారు. మీ మాటల్లో చిత్తశుద్ధి లేదు, చేతల్లో దళితుల పట్ల గౌరవం లేదు. ప్రశ్నించిన వారిని హింసించడం, హత్యలు చేసి 'డోర్ డెలివరీ' చేయడం వంటి అరాచకాలు మీ పాలనలో నిత్యకృత్యమయ్యాయి. ఇంతమంది దళితుల జీవితాలను సర్వనాశనం చేసిన మీకు, డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జరిపే అర్హత ఏ మాత్రం లేదు' అన్నారు.

# ఏ మొహం పెట్టుకుని జువ్వలదిన్నె వెళతావు?

- నాడు ఫిషింగ్ హార్బర్ రాకుండా అడ్డుకోలేదా?
- పోర్టు రాకుండా జీవోలు ఇప్పించింది మీరు కాదా?
- జగన్‌కు మంత్రి అనగాని సూటి ప్రశ్న
- మత్స్యకారులను రెచ్చగొట్టాలని చూస్తున్నారని ధ్వజం



*అమరావతి (చైతన్యరథం): తండ్రి అధికారంలో ఉన్నప్పు డు జువ్వలదిన్నె హార్బర్, రామాయపట్నం పోర్టు రాకుండా అడ్డుకునే లా జీవోలు ఇప్పించిన జగన్‌రెడ్డి ఏ మొహం పెట్టుకుని నేడు జువ్వలదిన్నె పర్యటనకు వెళు తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రశ్నించారు. క్రిష్ణపట్నం పోర్టుపై ఆధిపత్యం సాధించి ఆ పోర్టు నుంచి సొమ్ములు వసూలు చేసుకోవాలనే ఉద్దేశంతో వైఎస్ అధికారంలో ఉండగా తీరం వెంట మరో పోర్టు గానీ, హార్బర్ గానీ నిర్మించడానికి వీల్లేదంటూ జీవో నెం. 40 ఇచ్చింది వాస్తవం కాదా అని మంత్రి అనగాని ప్రశ్నించారు. 2014లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే జువ్వల దిన్నె హార్బర్, రామయపట్నం పోర్టు పనుల్లో కదలిక వచ్చిందన్నారు. ఆ కాలంలో కేంద్రంలో ఉన్న బిజెపితో టీడీపీ ప్రభుత్వానికి సఖ్యత లేనప్పటికీ సీనియర్ నేత వెంకయ్యనాయుడు సహకారంతో 288 కోట్లతో జవ్వెలదిన్నె హార్బర్‌ను 2019 మార్చిలోనే టీడీపీ ప్రభుత్వం సాధించిందన్నారు. ఆ తర్వాత ఎన్నికల్లో గెలిచిన వైసీపీ పార్టీ జువ్వెల దిన్నె హార్బర్ కాంట్రాక్టులు ఇచ్చి సొమ్ములు చేసుకుందే తప్ప ఐదేళ్ల కాలంలో దాన్ని పూర్తి చేయలేకపోయిందని చెప్పారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో ఒక్క హార్బర్‌ను, ఒక్క పోర్టునూ పూర్తి చేసింది లేదన్నారు. కానీ ఇప్పుడు జువ్వలదిన్నె హార్బర్‌ను ప్రైవేట్ పరం చేస్తున్నారంటూ జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. స్థానికంగా ఉన్న మత్స్యకారులను రెచ్చగొట్టి వారి నోట్లో మన్నుపోయాయాలని చూస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్‌గా జువ్వలదిన్నెను అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటుతో షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్, మెరైన్ ఇంజనీ రింగ్, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో యువతకు ఉద్యోగాలు లభి స్తాయన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఏపీ మారిటైం రోబోటిక్స్, అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్‌గా నిలవనుందన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను రూ.288.80 కోట్ల పెట్టుబడితో అభివృద్ధి చేశా మని, హార్బర్ నిర్మాణం ద్వారా 25 వేల మత్స్యకార కుటుంబాల జీవితాలు సమూలంగా మారబోతున్నాయని భరోసా ఇచ్చారు. 1,250 మెకనైజ్డ్, మోటరైజ్డ్ చేపల పడవలను సురక్షితంగా నిలిపేలా సదుపాయం కల్పించామన్నారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు రాబోతున్న తరుణంలో చూసి తట్టుకోలేని జగన్‌రెడ్డి చిచ్చు పెట్టేందుకే జువ్వలదిన్నె పర్యటనకు వస్తున్నారని విమర్శించారు.*

చైతన్యరథం

# నేరడీ బ్యారేజ్ ఏడాదిన్నరలో పూర్తి చేస్తాం

- నిరాటంకంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు
- తెలుగుదేశం హయాంలోనే గ్రామాల అభివృద్ధి
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- టెక్కలిలో అభివృద్ధి పనుల ప్రారంభం



టెక్కలి(చైతన్యరథం): జిల్లాలో తాగునీరు, సాగునీటి సమస్య లను శాశ్వతంగా పరిష్కరించేందుకు సుమారు రూ.1000 కోట్లతో నేరడీ బ్యారేజ్‌ను ఏడాదిన్నరలో పూర్తి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం టెక్కలి మండలంలో మంత్రి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. తెంబూరు రోడ్ నుంచి పెద్దసాన -పరశురాంపురం వరకు పంచాయతీరాజ్, జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో రూ.130 లక్షల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్డు, పోలవరం నుంచి లచ్చన్నపేట వరకు రూ.120 లక్షల రహదారి, ఎంపీపీ పాఠశాల నుంచి వంశధార కాలువ వరకు రూ.25 లక్షలతో రిటైనింగ్ వాల్, లచ్చన్నపేటలో రూ.12 లక్షల సీసీ రోడ్లు, కాలువలు, సీతాపురంలో రూ.55.30 లక్షల అంతర్గత సిమెంట్ రహదారులు-మొత్తం రూ.5.25 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ట్రిబ్యునల్ తీర్పుతో నేరడీ బ్యారేజ్ నిర్మాణానికి ఉన్న అడ్డంకులు తొలగాయని చెప్పారు. ఈ ప్రాజెక్టు కోసం సుమారు రూ.1000 కోట్ల నిధులు అవసరమని, ప్రాథమిక డిజైన్ పనులకు రూ.60 కోట్ల మంజూరుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సానుకూలంగా ఆలోచిస్తున్నారని తెలిపారు. బ్యారేజ్ పూర్తయితే జిల్లా సస్యశ్యామలం కావడంతో పాటు ముఖచిత్రం మారిపోతుందని అన్నారు. జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కుళాయిల ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు రూ. 625 కోట్లను మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరచి రూపురేఖలను మార్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. 2027 సంవత్సరం చివరి నాటికి టెక్కలి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించ డమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# బందరులో అభివృద్ధికి శ్రీకారం

- ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం
- గత ఐదేళ్లూ సమస్యలు పట్టించుకున్నవారే లేరు
- నేడు మచిలీపట్నానికి పరిశ్రమలు క్యూకడుతున్నాయి
- మూడోరోజూ పర్యటనలో మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించినపుడే ప్రజాప్రతినిధిగా తనకు ప్రత్యేక సంతృప్తి అని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని 31వ వార్డు శారదానగర్‌లో గ్రామ పరిశీలన..వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా పర్యటించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ ప్రజల నుంచి వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కట్టుబడి పని చేస్తున్నాం. మెడికల్ ఎమర్జెన్సీ కలిగిన వారికి ఆర్థిక సాయం అంది స్తున్నాం. మన నియోజకవర్గంలో 754 మందికి రూ.6.46 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించాం. 122 మందికి ఎల్వోసీ ద్వారా రూ.3.04 కోట్లు అందించాం. పేదల కోసం నిరంతరం పని చేస్తున్నాం. 31వ డివిజన్ శారదానగర్ పరిధిలో సుమారు 521 మందికి పెన్షన్లు అందిస్తున్నాం. 552 మందికి తల్లికి వందనం, 51 మంది ఆటో డ్రైవర్లకు పథకం, 19 మందికి టిడ్కో ఇళ్లు అందించాం. ఇంటి స్థలం ఉంటే.. నిర్మాణానికి రూ.1.50 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తు న్నాం. గతంలో ఈ ప్రాంతంలోనే 6400 టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేశాం. మరిన్ని ఇళ్ల నిర్మాణానికి ఉన్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. శారదానగర్ సమీపంలో ఎంఎస్‌ఎంఈ పార్కు ఏర్పాటు చేసి స్థానికంగా యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. గత ఐదేళ్లు మచిలీపట్నం అభివృద్ధికి రూపాయి తీసుకురాలేదు. కానీ కూటమి అధికారం లోకి రాగానే కేంద్రం నుంచి రూ.75 కోట్లు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేస్తున్నాం. పోలాటితిప్ప, గరాలదిబ్బ మీదుగా బందరు కోట అనుసంధానిస్తూ రోడ్డు నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి బందరు పోర్టును పూర్తి చేస్తామని వివరించారు. చిన్నాపురం రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించాం. రూ.60 కోట్లతో ఉల్లిపాలెం బ్రిడ్జిని నిర్మించాం. ఆ రోడ్డును రూ.35 కోట్లతో విస్తరిస్తున్నాం. మచిలీపట్నం మున్సి పాలిటీలో ప్రజల తాగునీటి అవసరాల కోసం గతంలో రిజర్వాయర్లు నిర్మించాం. మరింతగా అభివృద్ధి చేయడంతో పాటుగా బందరులో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుం టామని చెప్పారు. గోవా షిప్పింగ్ కంపెనీ బందరులో ఏర్పాటు కాబోతోంది. తద్వారా స్థానికంగా అనేక ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు.

# హంద్రీనీవా ప్రాజెక్టుకు ప్రాధాన్యం

- టీడీపీ హయాంలోనే రాయలసీమ అభివృద్ధి
- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



అనంతపురం(చైతన్యరథం): హంద్రీనీవా ప్రాజెక్టుకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. వైసీపీ చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. రాయలసీమలో ఘోర పరాజయం చవిచూసిన వైసీపీ నాయకు లకు చెప్పుకోవడానికి ఏమీలేదని ఆయన వ్యాఖ్యానించారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు ఆగిపోయిందని వైసీపీ నేతలు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు ఆగిపోయిందో, అనంతపురానికి ఎంత నీరు వస్తుందో వివరించాలని ప్రశ్నించారు. ప్రజలను మోసం చేయడా నికి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమ ర్శించారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టుకు నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ 2020 అక్టోబర్ 29న స్టే ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ తర్వాత తెలంగాణ సీఎం కేసీఆర్ ఫిర్యాదు చేయడంతో మళ్లీ విచారణ జరిగిందని చెప్పారు. 2021 జూలై 7న చీఫ్ సెక్రటరీ ఇచ్చిన అఫిడవిట్‌లో పనులు ఆగిపోయా యని స్పష్టం చేశారని తెలిపారు. ఇలాంటి పరిస్థితిలో ఆగిపోయిన ప్రాజెక్టును చంద్రబాబు ఎలా ఆపుతారని ప్రశ్నించారు. ప్రాజెక్టు ఆగిపోయాక నాలుగేళ్లు అధికా రంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై ఏం చేసిందని నిలదీశారు. కూటమి ప్రభుత్వం హంద్రీనీవా ప్రాజెక్టు ప్రాధాన్య మిస్తోందని తెలిపారు. గతంలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి రూ.3100 కోట్లు, కిరణ్‌కుమార్ రెడ్డి రూ.3600 కోట్లు ఖర్చు చేశారని, చంద్రబాబు కూడా రూ.4 వేల కోట్లకు పైగా ఖర్చు చేశారని వివరించారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు కేవలం మూడు టీఎంసీల నీటి సామర్థ్యంతో ఉందని, అది కేవలం కొన్నిరోజుల పాటు మాత్రమే నీటిని అందించగలదని అన్నారు. అసలు రైతుల కు ఉపయోగం ఎంత ఉంటుందో వైసీపీ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వైసీపీ తమ ప్రభుత్వంలో రాయల సీమకు సంబంధించిన 120 ప్రాజెక్టులను రద్దు చేసిందని ఆరోపిం చారు. రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, హంద్రీనీవా వంటి కీలక ప్రాజెక్టుల ను పూర్తి చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

# అంబేద్కర్ బాటలోనే కూటమి ప్రభుత్వం

- మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి
- విజయవాడలో రాష్ట్రస్థాయి జయంతి వేడుకలు



అమరావతి(చైతన్యరథం): భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛా విలువల స్థాపించడా నికి చేసిన కృషి అపారమని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ఆయన ఆశయాలు ప్రతిఒక్కరికీ మార్గదర్శ కం.. ఆయన చూపిన బాటలోనే రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతూ సామాజిక న్యాయ స్ఫూర్తితో ముందుకెళుతోందని అన్నారు. మంగళవారం అంబేద్కర్ రాష్ట్రస్థాయి 135వ జయంతి మహోత్సవం విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగింది. కళాక్షేత్రం ఎదురుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వివక్ష విజ్ఞాన సంపదకు అడ్డంకి కాదని నిరూపించి అడ్డంకులను అధిగ మిస్తూ అఖండ భారతావనికి గొప్ప రాజ్యాం గాన్ని అందించిన మహ నీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. నాణ్యమైన విద్యను అందించ డంలో రాజీ లేకుండా కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో దాదాపు 1,054 హాస్టళ్లు, 190 గురుకు లాల్లో సౌకర్యాల కల్పనకు కృషిచేస్తున్నామని, సీఎం కూడా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. వసతులతో పాటు కొత్త భవనాలను నిర్మిస్తున్నట్లు వెల్లడిం చారు. ఇక్కడి విద్యార్థుల్లో గతేడాది దాదాపు 60 మందికి ఐఐటీ, నీట్ సీట్లు వస్తే ఈసారి 200 మందికి పైగా సీట్లు సాధించేలా శిక్షణ అందించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు కేంద్రాల ద్వారా యూపీ ఎస్సీ సివిల్స్ శిక్షణ ఇస్తున్నామని వివరించారు.

# స్కాన్ చేసి సమాచారం పట్టేయ్

- క్యూఆర్ కోడ్‌తో వివరాలు తెలుసుకోవచ్చు
- సరికొత్త ఆలోచనకు ఎన్‌హెచ్‌ఏఐ శ్రీకారం
- రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వేలో నిర్వహణ




అమరావతి (చైతన్యరథం): జాతీయ రహదారులకు సంబంధిం చిన సమాచారం వాహనదారులకు అందుబాటులో ఉంచాలన్న ఉద్దేశంతో ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు సరికొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టారు. వాహనదారులకు జాతీయ రహదారుల గురించి, సమీపంలో ఉన్న అత్యవసర సేవల కేంద్రాల గురించి సమగ్ర సమాచారం అందించాలనే ఉద్దేశంతో జాతీయ రహదారులపై ఇతర రాష్ట్రాలకు చెందిన వాహనదారులు రాకపోకలు కొనసాగించే సమయాల్లో ఏదైనా సమాచారం కావాలన్నా అత్యవసర పరిస్థితుల్లో ఎవరిని సంప్రదించాలి? ప్రయాణికులు స్టే చేయాల్సి వస్తే హోటల్స్ ఎక్కడున్నాయి? శౌచాలయాలు, పెట్రోల్ బంకులు, ఈ-ఛార్జింగ్ స్టేషన్లు, సమీప పోలీసుస్టేషన్ వివరాలు తెలిసేవి కాదు. ఇకపై ప్రయాణికుల్లో ఎలాంటి ఆందోళనకు తావు లేకుం డా ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు క్యూఆర్ కోడ్ రూపంలో సమగ్ర సమాచారాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే సెకెన్ల వ్యవధిలోనే సమగ్ర సమాచారం డిజిటల్ గైడ్ రూపంలో సమాచారం అందుబాటులోకి వస్తుంది. కడప - కర్నూలు 40వ జాతీయ రహదారి 190 కి.మీ మేరా విస్తరించి ఉంది. ఈ మార్గంలో ఏర్పాటు చేసిన క్యూర్ కోడ్‌ను వాహనదా రులు స్కాన్ చేయగానే ఆ మార్గానికి సంబంధించిన పూర్తి వివరా లు సెకెన్లలో అందుబాటులోకి వస్తాయి. ప్రధానంగా హెల్ప్‌లైన్ వివరాలు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది వివరాలు, అంబులెన్స్, పోలీస్‌స్టేషన్లు, ఫైర్ ఇంజిన్లు, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు వివరాలు.. ఇలా అవసరమైన సమాచారం మన స్మార్ట్‌ఫోన్‌లో ప్రత్యక్ష మవుతుంది. ఈ జాతీయ రహదారిని రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే లిమిటెడ్ సంస్థ నిర్వహిస్తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నిర్వహణ, ప్రాజెక్టు కాలపరిమితి, ఎక్కడెక్కడ టోల్ ప్లాజాలు ఉన్నాయనే. వివరాలు సులభంగా ఒక్క స్కాన్‌తో తెలుసుకోవచ్చు.

# అంబేద్కర్ గురుకులంలో ఆకస్మిక తనిఖీలు

- విద్యార్థులతో మాట్లాడిన మంత్రి స్వామి

బాపట్ల(చైతన్యరథం): బాపట్ల జిల్లా యద్దనపూడిలోని అంబేద్క ర్ బాలికల గురుకుల పాఠశాలలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మంగళవారం నాడు ఆకస్మిక తనిఖీ చేశారు. వంటగది, బాత్రూములను పరిశీలించారు. అనం తరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంబేద్కర్ జీవిత చరిత్ర, జీవన శైలిని విద్యార్థులకు మంత్రి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశ యాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారు. పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నడూ లేని విధంగా గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. రూ.143 కోట్లతో గురుకులాలు, సంక్షేమ వసతిగృహాల్లో మరమ్మతులు చేశామ న్నారు. పేద పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు కావాలన్న సంకల్పంతో రాష్ట్రంలోని గురుకులాల్లో ఐఐటి, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు మూడు నుంచి పదికి పెంచామని తెలిపారు.



చైతన్యరథం

## పార్లమెంట్‌లో మహిళా బిల్లుపై చర్చ వీక్షణకు

# ఢిల్లీకి మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు

- మూడురోజుల పాటు అక్కడే మకాం
- ఈ నెల 18న ప్రధానికి కలిసి ధన్యవాదాలు
- చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడి

అమరావతి (చైతన్యరథం): ఈ నెల 16, 17, 18 తేదీల్లో పార్ల మెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. బుధవారం సాయంత్రం 4.30 గంటల కు హైదరాబాద్ నుంచి విమానంలో ఢిల్లీకి బయలుదేరనున్నారు. మంత్రి సవితతో పాటు మహిళా మంత్రులు వంగలపూడి అనిత, సంధ్యరాణి సహా పలువురు మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా ఢిల్లీ వెళ్లనున్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. భారత ప్రజాస్వామ్య చరిత్రలో సువర్ణా క్షరాలతో లిఖించిదగిన విషయం మహిళా బిల్లు ఆమోదమన్నారు. మహిళలకు చట్టసభల్లో ప్రాతినిథ్యం కల్పించడం ద్వారా భారత ప్రజాస్వామ్యం మరింత ధృడంగా మారుతుందన్నారు. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై ఆమె ఆనందం వ్యక్తంచేశారు. మహిళల అభివృద్ధితోనే సమాజాభివృద్ధిని ఆమె అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లుతో రాజకీయాల్లో మహిళల పాత్ర పెరిగి సాధికారతకు బలమైన పునాది పడుతుందన్నారు. ప్రధాని నరేంద్రమోడికి, కేంద్ర ప్రభుత్వానికి మంత్రి సవిత ధన్యవా దాలు తెలియజేశారు. పార్లమెంట్ ఉభయ సభల్లోనూ బిల్లు ప్రవే శం సందర్భంగా జరిగే చర్చను వీక్షించనున్నట్లు వెల్లడించారు. అనంతరం ఈ నెల 18న ప్రధానమంత్రి నరేంద్రమోదీని, ఇతర కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి ధన్యవాదాలు తెలియజేయనున్నట్లు



తెలిపారు. మహిళా బిల్లుకు ఏపీలోని సీఎ చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం పూర్తి మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపా రు. తనతో పాటు మహిళా మంత్రులు గుమ్మడి సంధ్యారాణి, వంగలపూడి అనిత, కూటమి ప్రభుత్వానికి చెందిన మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా ఢిల్లీ వెళు తున్నట్లు తెలిపారు.

## రాష్ట్రంలో అత్యధిక గరిష్ఠ ఉష్ణోగ్రతలు

- వడగాలుల ప్రభావం చూపే అవకాశం
- విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు



అమరావతి (చైతన్యరథం): రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఎండ తీవ్రత మరింత ప్రభావం చూపుతుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. మంగళవారం కడప జిల్లా ఒంటిమిట్టలో 45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని, అలాగే 262 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డు అయినట్లు వెల్లడించారు. బుధవారం రాయలసీమ, కోస్తా జిల్లాల్లో 42-44 డిగ్రీల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యేందుకు అవకాశం ఉందన్నారు. అలాగే శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతా రామరాజు, పోలవరం, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి మండలాల్లో తీవ్రవడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం జిల్లాలో 2, విజయనగరం 4, పోలవరం 7, అనకాపల్లి 4, కాకినాడ 5, తూర్పుగోదావరి 13, ఏలూరు 7, ఎన్టీఆర్ 3, గుంటూరు 1, పల్నాడు 16, మార్కాపురం 4, ప్రకాశం 1, నెల్లూరు 2, కడప 2, తిరుపతి 2 మండలాల్లో మొత్తం 73 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపనున్నట్లు తెలిపారు. ఎండ తీవ్రత, ఉక్కపోత పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# బలహీనవర్గాల పక్షపాతి టీడీపీ

- పార్టీ ముఖ్య నేతల ఉద్ఘాటన
- మంగగిరిలోని కేంద్ర కార్యాలయంలో ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

మంగళగిరి (చైతన్యరథం): భారత రాజ్యాంగ నిర్మాత, నవభారత విజ్ఞాన ప్రదాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నేతలు, రాష్ట్ర మంత్రులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆయన త్యాగాలను స్మరించుకుని ఘన నివాళులర్పించారు. వేడుకలో మంత్రులు కొలుసు పార్థసారధి, అనగాని సత్యప్రసాద్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ, పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు, పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య పాల్గొన్నారు. వారితో పాటు శాసనమండలి చీఫ్ విప్ పంచమర్తి అనురాధ, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు,



ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఏపీ మహిళా కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ పీతల సుజాత, హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాషా, శ్రీశైలం దేవస్థానం పాలకమండలి సభ్యుడు ఏవీ రమణ, మీడియా కో-ఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు, నేతలు మద్దిపట్ల సూర్యప్రకాష్, మద్దులూరు వెంకటేశ్వరరావు అంబేద్కర్‌కు నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... దేశంలో అణగారినవర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వానికి అంబేద్కర్ గీసిన బాట నేటికీ, ఏనాటికీ దిక్సూచి అని కొనియాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడమే మనం ఆ మహనీయునికి ఇచ్చే అసలైన నివాళి అని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ బలహీనవర్గాల పక్షపాతిగా ఉంటుందని, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం అందించడంలో ఎక్కడా రాజీ పడబోమని ఉద్ఘాటించారు.

# నా భర్త వాటా ఆస్తిని అక్రమంగా పంచుకున్నారు

- మరుదులపై గ్రీవెన్స్‌లో మహిళ ఫిర్యాదు
- సాగునీటి కాలువపై అక్రమ కట్టడాలు... చర్యలు తీసుకోవాలంటూ విజ్ఞప్తి
- గజం స్థలంలోనే అంత్యక్రియలు.. శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని వినతి
- అర్జీలు స్వీకరించి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు
- సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజా వినతుల పరిష్కార వేదిక నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన వారి నుంచి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

తిరుపతి జిల్లా పీలేరుకు చెందిన ముంతాజ్ అర్జీ... నా భర్త అయిన ఎస్.గాస్పెర్ చనిపోయి దాదాపు రెండు సంవత్సరాలు అవుతోంది. ఆయన బతికున్న సమయంలో రావాల్సిన కుటుంబ ఆస్తులను, నా మరుదులైన ఎస్.చాంద్‌బాషా, ఎస్.నజీర్ బాషా, ఎస్.జాకీర్ బాషా అక్రమంగా పంచుకున్నారు. అత్తమామల ఆస్తితో పాటు నా భర్తకు రావలసిన వాటాను కూడా ముగ్గురు మరుదులూ కలిసి వారి పేర్ల మీద మూడు పాస్ పుస్తకాలుగా మార్చుకున్నారు. నా భర్త వాటాను నాకు ఇవ్వకుండా నన్ను మానసిక ఇబ్బందులకు గురిచేస్తూ సతాయిస్తున్నారు. ప్రస్తుతం గ్రామంలో భూముల రీ సర్వే జరుగుతున్న తరుణంలో అధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకొని నా భర్తకు వచ్చే న్యాయపరమైన ఆస్తిని గుర్తించి నా పేరిట పట్టా మార్పిడి చేయాలని కోరింది.



మార్కాపురం జిల్లా పెద్దారవీడు మండలం కంభంపాడుకు చెందిన కేవీ లావణ్యకుమారి వినతి... మా గ్రామంలో సర్వే నెం. 519, 518, 517, 520 గుండా వెళ్లే పంట కాలువను అదే గ్రామానికి చెందిన వెన్న అల్లురెడ్డి, వెన్న కృష్ణారెడ్డి, వెన్న లక్ష్మీదేవి అక్రమంగా పూడ్చివేసి సాగు చేసుకుంటున్నారు.

కాలువను మూసివేయడంతో నీటి ప్రవాహం ఆగిపోయి నీరందక పంటలు ఎండిపోయి తీవ్ర నష్టం వాటిల్లుతోంది. ఇదే సర్వే నంబర్ల గుండా పొలాలకు వెళ్లే కాలిబాటను కూడా ఆక్రమించుకోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు.

నంద్యాల జిల్లా రుద్రవరం మండలం తువ్వపల్లె గ్రామానికి చెందిన వెంకటరమణ విన్నపం... మా గ్రామం నుంచి రుద్రవరం వెళ్లే రోడ్డు పక్కన వాగును ఆనుకుని కేవలం ఒక గజం వెడల్పు, 250 మీటర్ల పొడవు ఉన్న స్థలం మాత్రమే ప్రస్తుతం శ్మశానంగా వాడుకలో ఉంది. స్థలం లేకపోవడంతో కులమతాలకు అతీతంగా ఎస్సీ, ఓబీసీ, ఓసీ, మైనార్టీలు అందరూ ఒకేచోట గతంలో పూడ్చిన వారిపైనే మళ్లీ మళ్లీ పూడ్చాల్సిన దుస్థితి ఏర్పడింది. శ్మశాన విస్తీర్ణం చాలకపోవడంతో అంత్యక్రియల సమయంలో ప్రభుత్వ రహదారిపై రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఇది అటు వాహనచోదకులకు, ఇటు గ్రామస్థులకు ఇబ్బందిగా మారింది. గ్రామం చుట్టుపక్కల ఎక్కడా ప్రభుత్వ భూమి అందుబాటులో లేదు.

ప్రస్తుత శ్మశానాన్ని ఆనుకుని ఉన్న ప్రైవేటు భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి కనీసం రెండు ఎకరాల మేర శాశ్వత శ్మశానవాటిక ఏర్పాటు చేయండి. మా పూర్వీకుల నుంచీ వస్తున్న ఈ సమస్యను పరిష్కరించి, చనిపో యిన వారికి గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహించుకునేలా చూడండి.

శ్రీకాకుళం జిల్లా సరుబుజ్జిలి మండలం తెలికిపెంట గ్రామానికి చెందిన కృష్ణవేణి అర్జీ... మా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గత 25 ఏళ్లుగా విద్యార్థులకు వంట చేస్తూ సేవలు అందిస్తున్నాను. జీతాలు సరిగా లేని సమయంలోనూ ఎంతో కష్టపడి పనిచేశాను. ప్రస్తుతం ప్రభుత్వం నుంచి వేతనాలు అందుతున్న సమయంలో నన్ను ఆ ఉద్యోగం నుంచి తొలగించి ఆర్థికంగా బలంగా ఉన్న పెద్ద ఇంటి వ్యక్తులకు ఆ పనిని అప్పగించారు. పాఠశాల ఉపాధ్యాయుడు గంగుల రామారావు నన్ను లంచం అడిగారు. పేదరికం వల్ల డబ్బు ఇవ్వకపోవడంతో నన్ను తీసేశారు. వేరే వారి దగ్గర డబ్బు తీసుకుని వారికి ఈ ఉద్యోగం కట్టబెట్టారు. 2023లో పాఠశాల వంట గదికి వచ్చిన కొత్త సామగ్రిని కూడా నాకు అందకుండా చేశారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించండి.

పై వాటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా... మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# టీడీపీతోనే అంబేద్కర్ ఆశయాల సాకారం

- దళితులకు మేలు చేసేది చంద్రబాబే
- గత ప్రభుత్వం దళితులపై జగన్‌రెడ్డి వివక్ష
- విదేశీ విద్య పథకానికి పేరును తొలగించింది
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




శ్రీకాకుళం(చైతన్యరథం): అంబేద్కర్ 135వ జయంతి సంద ర్భంగా శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. సామాజిక న్యాయం, సమాన హక్కులు, అణగారిన వర్గాల సాధికారత కోసం ఆయన చూపిన మార్గంలోనే ఆశయాలను కొనసాగిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను కార్యరూపం లో అమలు చేసిన పార్టీగా తెలుగుదేశం పార్టీ నిలిచిందని తెలిపారు. దేశంలో ఏ ఒక్క కులానికి, మతానికి, పౌరుడికి ఇబ్బం ది కలగకుండా రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్క ర్ అని కొనియాడారు. దళిత కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం వంటి చర్యలు తీసుకున్నామని మంత్రి పేర్కొన్నారు. అంబేద్కర్ కలలుగన్న సమాన సమాజ నిర్మాణమే తమ లక్ష్యమని, ఆ దిశగా ప్రజలందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ విలువలను కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లుతో చట్టసభల్లో 33 శాతం మహిళలకు ప్రాతినిధ్యం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దళితుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని ప్రవేశపెడితే గత ప్రభుత్వం దళితులపై వివక్ష చూపి ఆ పథకం పేరును తొలగించి తమ సొంత పేరు పెట్టుకున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. గత ప్రభుత్వంలో దళితులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే దళితులకు సముచిత స్థానం లభిస్తుందని గుర్తు చేశారు.

### సబ్సిడీపై ఆటోలు పంపిణీ చేసిన మంత్రి

మంత్రి సబ్సిడీపై మహిళలకు ఆటోలను పంపిణీ చేశారు. మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం అందించిన సబ్సిడీతో ఆటోలను మహిళలకు మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కె.వి.మహేశ్వర, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, దళిత సంఘాలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో అంబేద్కర్ జయంతి వేడుకలు

**- పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



ఆత్మకూరు(చైతన్యరథం): అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆత్మకూరులో ఘన నివాళులర్పించారు. మున్సిపల్ బస్టాం డ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చూపించిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గమే దేశానికి దిక్సూచి. భారత రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ సేవలు చిరస్మరణీ యమని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన మహానేత అంబేద్కర్. విద్య, సమాన హక్కులు, స్వాభిమానం కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ప్రజా సంఘాల నేతలు, ఎస్సీ,ఎస్టీ బలహీనవర్గాల నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం

**- అవుకుమిట్టలో నూతన విగ్రహం ఏర్పాటు**
**- ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి**



బనగానపల్లె (చైతన్యరథం): పట్టణంలోని అవుకుమెట్ట దగ్గర అంబేద్కర్ జయంతి వేడుకల్లో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే నేడు రాష్ట్రంలోని సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం దళితుల సంక్షేమం-అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. అంబేద్కర్‌కు నివాళులర్పించడం అంటే అది మనకు మనం ఇచ్చుకునే గౌరవం..ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. నేటి తరం రాజకీయ నాయకులు ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. నేడు అవుకుమెట్టలో ఉన్న ఈ అంబేద్కర్ విగ్రహాన్ని రోడ్డు విస్తరణలో భాగంగా వేరే ప్రాంతానికి తరలించాల్సి ఉంది. ఇప్పటికే ఈ విగ్రహం శిథిలావస్థకు చేరు కున్న నేపథ్యంలో సరైన స్థలాన్ని ఎంపిక చేసి అక్కడ నూతన విగ్ర హాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున హాజరైన దళిత సంఘాల నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్‌ను కలిసిన బంజారా ప్రతినిధులు

### గిరిజన ప్రాంతాల్లో పల్లెపండగపై కృతజ్ఞతలు

మంగళగిరి(చైతన్యరథం): ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ప్రతినిధులు కలిశారు. మంగళగిరి క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన ఈ భేటీలో నాన్ షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని గిరిజన ఆవాసాల్లో పల్లెపండగ, సాస్కీ తదితర కార్యక్రమాల సౌకర్యాలు కల్పిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన తండాల్లోని పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాన్ షెడ్యూల్డ్ గిరిజన ఆవాసాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు ముందుకు తీసుకు వెళతామని పవన్‌కళ్యాణ్ తెలిపారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా బంజారా సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు చక్రి నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంబాబు నాయక్, ఉపాధ్యక్షుడు దొరస్వామి నాయక్, యూత్ ప్రెసిడెంట్ విష్ణుమూర్తి నాయక్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సీపట్నంలో అంబేద్కర్‌కు ఘననివాళి

- పాల్గొన్న స్పీకర్ అయ్యన్న హోంమంత్రి అనిత
- లబ్ధిదారులకు సోలార్ యూనిట్ల ప్రారంభం

అనకాపల్లి(చైతన్యరథం): నర్సీపట్నం నియోజకవర్గం నాతవ రంలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. నాతవరంలో అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సూర్య ఘర్ ముఫ్టీ బిజిలీ యోజన పథకం ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులు ఏర్పాటు చేసుకున్న సోలార్ యూనిట్లను ప్రారంభించారు. నాతవరం, గొలుగొండ, కేడీ పేట పోలీసుస్టేషన్ల నూతన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న మాట్లాడుతూ హోంమంత్రి అంటే ఎలాగా ఉండాలో చూపించిన ఏకైక హోంమం త్రి అనిత అని అభినందించారు. అసెంబ్లీలో కూడా అందరికీ అర్థమయ్యేలా మాట్లాడే మంత్రి అనిత అని ప్రశంసలు కురిపించారు. హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ అయ్యన్న పాత్రుడు మా గురువు.. నన్ను ఎంతో ప్రోత్సహించారు. ఆయనతో కలిసి అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. అంబేద్కర్ సిద్ధాంతాలతో తెలుగుదేశం పార్టీ పనిచేస్తుం దని తెలిపారు. నా తెలుగింటి ఆడపడుచు అని ఆప్యా యంగా పిలిచే ఏకైక నాయకుడు అన్న ఎన్టీఆర్. ఆ రోజు నుండే మహిళ లకు గౌరవం పెరిగింది. మహిళా రిజర్వేషన్ బిల్లుతో ఎందరో మహిళా నేతలను తయారవుతారని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వంలో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం లో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు దళితువాడల్లో వినియోగిస్తున్నామని తెలిపారు. 2018లో నర్సీపట్నం నియోజకవర్గంలో పోలీసుస్టేషన్ల కు శంకుస్థాపనలు చేస్తే ఇప్పుడు మరలా ప్రారంభోత్సవాలు చేసు కున్నామని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నాం. కొన్నిచోట్ల అమాయక గిరిజనులు గంజాయి రవాణా చేస్తూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఎన్‌డీపీఎస్ చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నాం. ఆ కేసుల్లో ఎందరో జైల్లో మగ్గుతున్నారు. రౌడీ మూకలపై ప్రత్యేకంగా దృష్టి సారించి పీడీ యాక్ట్‌ను పెడుతున్నాం. చట్టాలను సమర్థ వంతంగా అమలు చేస్తున్నాం. ఆరునెలల సమయంలో నర్సీపట్నం నియోజక వర్గంలో గంజాయి రవాణా, రౌడీ మూకలపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు.



## పాలకొల్లులో అంబేద్కర్ జయంతి వేడుకలు

- మంత్రి నిమ్మల రామానాయుడు నివాళి
- విగ్రహ రూఫ్ షెల్టర్ పనుల ప్రారంభం

పాలకొల్లు(చైతన్యరథం): పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పలు ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అబ్దుల్ కలాం హెల్త్ పార్కు వద్ద అంబేద్కర్ విగ్రహ రూఫ్ షెల్టర్, సుందరీకరణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్ ఆశయాలను భవిష్యత్తు తరంతో పాటు భావితరాలు ఆచరించాలి. అంబేద్కర్ ఆశలకు అనుగుణంగానే దళితుల అభివృద్ధికి నాడు ఎన్టీఆర్, నేడు చంద్ర బాబు కృషి చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో దళిత గ్రామాలు, వార్డుల్లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ద్వారా రోడ్లు, డ్రైన్ల అభివృద్ధి పనులు పెద్దఎత్తున జరిగాయి. అంబేద్కర్, మదర్‌థెరిస్సా స్ఫూర్తితోనే నా తండ్రి పేరుతో ధర్మారావు ఫౌండేషన్ సేవా సంస్థ ఏర్పాటుచేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాను. దళిత గ్రామం ఆర్యపేట గ్రామంలో మంత్రిగా బాధ్యతలు తీసుకుని మొదటి పనిగా అంబేద్కర్, బాబు జగజీవన్‌రామ్ విగ్రహాల రూఫ్ షెల్టర్ నిర్మాణాలకు బాధ్యత తీసుకున్నానని తెలిపారు.



# కరవు గడ్డ కాదు.. యాపిల్ బుట్ట!

## సిమ్లా, హిమాచల్‌ప్రదేశ్‌కు దీటుగా అనంత యాపిల్





**దార్శనికుడు దృష్టిపెడితే.. ఎడారులూ పచ్చదనాన్ని వంటబట్టించుకుంటాయనడానికి -రాయలసీమ హార్టీకల్చర్ హబ్ నిలువెత్తు నిదర్శనం. నీటికి కటకటలాడిన రాళ్లసీమకు -బిందు సేద్యాన్నిచ్చి బంగారం పండించడాన్ని అలవాటుచేసిన ఆధునిక రైతు చంద్రబాబు నాయుడు. హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టును అత్యంత వేగంగా ముందుకు తీసుకెళ్లిన ఘనతా ఆయనదే. కృష్ణా జలాలను అనంతపురం పరిగణాల మారుమూల భూములపై చిలకరించడమే కాదు, భగీరథ ప్రయత్నంతో పాతాళగంగను పైకితెచ్చి నెర్రలుతీసిన గడ్డపై పచ్చదనం దుప్పటికప్పిన ఖ్యాతీ చంద్రబాబుకే దక్కుతుంది. మునుపటి తెలుగుదేశం ప్రభుత్వంలో సాగిన అద్వితీయ కృషిని.. నిన్నటి వైకాపాసురుల ప్రభుత్వం విధ్వంసానికి గురిచేసినా.. పడిలేచిన కెరటంలా మళ్లీ సీమ వికాసానికి చిగురు తొడుగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు దీక్షా దక్షతకు -గార్లదిన్నె, కుందుర్పి, పెద్దపప్పూరువంటి మండలాల్లో చెట్లకు కనిపిస్తున్న యాపిల్స్ గుత్తులే నిదర్శనం!!**

ఒకప్పుడు అనంతపురం అంటే కరవుకు కేరాఫ్ అడ్రస్. ఎటుచూసినా ఎండిన చెరువులు, నెర్రెలుబారిన బీడు భూములు, బతుకుదెరువు కోసం వలసవెళ్లే కూలీల విషాద దృశ్యాలే వార్తల్లో నిలిచేవి. కానీ నేడు ఆ కరవు గడ్డపై సరికొత్త చరిత్ర ఆవిష్కృతమవుతోంది. నీటి చుక్కలేక అల్లాడిన అదే నేలమీద.. నేడు కశ్మీర్ ఆపిల్స్ సిరులు కురిపిస్తున్నాయి. ఒక నాయకుడి దార్శనికత రాష్ట్రాన్ని, ముఖ్యంగా ఒక వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ఎటువైపు తీసుకెళ్తుందో చెప్పడానికి అనంతపురంలో పండుతున్న ఆపిల్ తోటలే నేడు సజీవ సాక్ష్యాలు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ముందుచూపు, కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి.. వెరసి రాయలసీమ నేడు ప్రపంచస్థాయి హార్టీకల్చర్ హబ్‌గా తలెత్తుకుంటోంది.

**చంద్రబాబు విజన్: ఉద్యానవన హబ్‌గా సీమ**

రాయలసీమ భూములు ఉద్యానవన పంటలకు అత్యంత అనుకూలమని ముందే గుర్తించిన నారా చంద్రబాబు నాయుడు, ఈ ప్రాంతాన్ని ప్రపంచస్థాయి హార్టికల్చర్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో దశాబ్దాల క్రితమే బలమైన పునాదులు వేశారు. కేవలం వర్షాధార సంప్రదాయ పంటలకే పరిమితమైతే రైతులకు ఆర్థిక భరోసా ఉండదని భావించి, వాణిజ్యపరంగా లాభపడాలనే సంకల్పంతో 'మైక్రో ఇరిగేషన్' (బిందు సేద్యం)కు అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. ఇజ్రాయెల్‌వంటి దేశాల్లో తక్కువ నీటితో అద్భుతమైన దిగుబడులు సాధిస్తున్న సాంకేతికతను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, దానిని రాయలసీమ రైతులకు పరిచయం చేయడమే కాకుండా.. పేద రైతులు కూడా టెక్నాలజీని అందిపుచ్చుకునేలా భారీ సబ్సిడీలను కల్పించారు. రాయలసీమ దాహార్తిని తీర్చి, పొలాలకు నీరందించడమే లక్ష్యంగా హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టును అత్యంత వేగంగా ముందుకు తీసుకెళ్లి, కృష్ణా జలాలను అనంతపురం జిల్లాలోని మారుమూల చివరి భూములకూ అందించారు. ఈ భగీరథ ప్రయత్నంవల్ల భూగర్భ జలమట్టం పెరగడమే కాకుండా, నెర్రలుతీసిన గడ్డపై పచ్చదనం పరిఢవిల్లింది. నేడు గార్లదిన్నె, కుందుర్పి, పెద్దపప్పూరువంటి మండలాల్లో కశ్మీర్ ఆపిల్ సాగు విజయవంతంగా జరుగుతుందంటే, అది నాడు చంద్రబాబు నాయుడు వేసిన పటిష్టమైన నీటి సరఫరా పునాదులే. అయితే, గత ప్రభుత్వ పాలకుడు జగన్‌రెడ్డి హయాంలో ఈ వ్యవస్థలన్నీ పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. మైక్రో ఇరిగేషన్ సబ్సిడీలను నిలిపివేసి, ప్రాజెక్టుల నిర్వహణను గాలికొదిలేయడంవల్ల ఉద్యానరంగం తీవ్రంగా దెబ్బతింది. రైతుకు నీరు అందిస్తే భూమిలో బంగారం పండిస్తారనడానికి నిదర్శనంగా నిలిచిన రైతు కృషి వెనుక, ఆయనకు అవసరమైన మౌలిక సదుపాయాలను గతంలోనే కల్పించిన చంద్రబాబు ముందుచూపు స్పష్టంగా కనిపిస్తోంది. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మళ్లీ ఆ వైభవాన్ని పునరుద్ధరిస్తూ, రాయలసీమను ప్రపంచానికి పండ్లబుట్టగా మార్చే దిశగా అడుగులు పడుతున్నాయి.

**జగన్‌రెడ్డి హయాంలో నిర్వీర్యమైన వ్యవస్థలు**

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమ ఉద్యానరంగం తీవ్రమైన నిర్లక్ష్యానికి గురై కుంటుపడటమే కాకుండా, జగన్‌రెడ్డి హయాంలో ఈ రంగంలోని కీలక వ్యవస్థలన్నీ పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. రాయలసీమ రైతులకు జీవనాధారమైన 'బిందు సేద్యం' పథకాన్ని గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పక్కన పడేసింది. గతంలో చంద్రబాబు నాయుడి ప్రభుత్వం రైతులకు అందించిన 90శాతం భారీ రాయితీని అటకెక్కించి, నిధుల కేటాయింపు నిలిపివేయడం ద్వారా సామాన్య రైతులకు డ్రిప్ పరికరాలు అందకుండా చేశారు. కేవలం పథకాల నిలిపివేతకే పరిమితం కాకుండా, హంద్రీ-నీవావంటి కీలక ప్రాజెక్టుల నిర్వహణనూ పూర్తిగా గాలికొదిలేశారు. కాలువల పూడికతీత పనులు చేపట్టకపోవడం, నిర్వహణ లోపాలవల్ల డ్యాముల్లో నీరున్నా పొలాలకు చేరని దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. ఉద్యానవన శాఖను కేవలం నామమాత్రపు కార్యాలయాలుగా మార్చి, క్షేత్రస్థాయిలో రైతులకు సాంకేతిక సలహాలు, అవగాహన కల్పించే యంత్రాంగాన్ని ధ్వంసం చేశారు. దీనివల్ల సరైన మార్గదర్శకత్వంలేక, నీటి సౌకర్యం అందక వేల ఎకరాల్లో పండ్ల తోటలు కళ్లముందే ఎండిపోయి, అన్నదాతలు భారీ నష్టాలతో అప్పుల ఊబిలో కూరుకుపోయారు. చంద్రబాబు ఎంతో దార్శనికతతో నిర్మించిన ఉద్యానవన వ్యవస్థను జగన్‌రెడ్డి ప్రభుత్వం తన నిర్లక్ష్యంతో ఛిన్నాభిన్నం చేసి రాయలసీమ అభివృద్ధిని ఐదేళ్లపాటు వెనక్కి నెట్టింది.



**రాష్ట్రంలో నీటి భద్రత సాధిస్తే ఇతర రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుంది. రాష్ట్రాన్ని కరవురహితంగా చేయటమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. వేసవికంటే ముందు 6 మీటర్లు, వర్షపు సీజన్ పూర్తయ్యేనాటికి 3 మీటర్ల లోతులో భూగర్భజలాలు అందుబాటులో ఉండాలి. అందుకోసమే -నీటి సంరక్షణ.. జలవనరుల పరిరక్షణ అంశాలే అజెండాగా 100 రోజుల కార్యాచరణ నిర్దేశించుకున్నాం.**

సాగునీటి సంఘాలతో టెలికాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు ఇచ్చిన పిలుపు -జల సంరక్షణపై ఆయన దృక్పథాన్ని తేటతెల్లం చేస్తోంది.

**కూటమి ప్రభుత్వం -నవ శకానికి నాంది**

ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ఐదేళ్ల విధ్వంసాన్ని మళ్లీ వికాశంగా మార్చారు. ఉద్యానవనరంగానికి పూర్వ వైభవం తెచ్చే దిశగా నవ శకానికి శ్రీకారం చుట్టారు. రాయలసీమను ప్రపంచానికే పండ్ల బుట్టగా మార్చడమే లక్ష్యంగా ఆయన యుద్ధ ప్రాతిపదికన ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే, గత ప్రభుత్వం అటకెక్కించిన డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని పునరుద్ధరించి, రైతులకు మళ్లీ భారీ రాయితీతో కూడిన డ్రిప్ పరికరాల పంపిణీని అత్యంత వేగవంతం చేశారు. కేవలం పరికరాలకే పరిమితం కాకుండా, ఆధునిక టెక్నాలజీ బదిలీపై దృష్టిసారించి, క్లౌడ్ సీడింగ్‌వంటి వినూత్న పద్ధతులు, వాతావరణ మార్పులను తట్టుకునేలా ప్రపంచస్థాయి శాస్త్రవేత్తలతో రైతులకు ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారు. పండిన పంట మార్కెట్లో తక్కువ ధరకు అమ్ముడుపోయి రైతు నష్టపోకూడదనే ఉద్దేశంతో, అధునాతన కోల్డ్ స్టోరేజీల నిర్మాణం, పండ్ల ఎగుమతుల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు.

ముఖ్యంగా, అనంతపురంవంటి వేడి వాతావరణంలో కశ్మీర్ ఆపిల్ సాగు చేస్తూ అద్భుతాలు సృష్టిస్తున్న రైతును ప్రభుత్వం గుర్తించి, వారికి తగిన సాంకేతిక సహాయం అందిస్తూ ఇతర రైతులకు రోల్ మోడల్స్‌గా నిలబెడుతోంది. సాధారణంగా అతి శీతల ప్రదేశాల్లో మాత్రమే పండే ఆపిల్స్, నేడు అనంతపురం గడ్డపై కశ్మీర్ పండ్లకంటే కూడా తియ్యగా పండటం మన నేల గొప్పతనమైతే, ఆ నేలకు హంద్రీ-నీవావంటి ప్రాజెక్టుల ద్వారా నీరు అందించి రైతులో ధైర్యం నింపడం చంద్రబాబు నాయుడు దార్శనికతకు నిదర్శనం. ఇప్పటికే రాయలసీమ నుండి అరటి, బొప్పాయి, దానిమ్మవంటి పంటలు అంతర్జాతీయ మార్కెట్‌కు ఎగుమతి అవుతుండగా, ఇప్పుడు 'అనంత ఆపిల్' కూడా ఆ జాబితాలో చేరి గ్లోబల్ బ్రాండ్‌గా అవతరించడం కూటమి ప్రభుత్వ పారదర్శక పాలనకు, అభివృద్ధి కాంక్షకు ఒక తిరుగులేని నిదర్శనంగా నిలుస్తోంది. ఒక నాయకుడి ముందుచూపు, రైతు శ్రమ తోడైతే కరువు నేల కూడా కల్పవృక్షంగా మారి ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని ఈ ఉద్యానవన విప్లవం నిరూపిస్తోంది.

"రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది" అనే విశ్వాసంతో పనిచేస్తున్న చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాయలసీమ కరువు ఛాయలనుంచి విముక్తి పొందుతోంది. గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని పూడుస్తూ, కూటమి ప్రభుత్వం నిర్మిస్తున్న ఉద్యానవన సామ్రాజ్యం భవిష్యత్తులో ఏపీ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలవబోతోంది. అనంతపురం ఆపిల్ సాగు కేవలం ఒక పంట విజయం కాదు, అది ఒక జాతి ఆత్మవిశ్వాసానికి, సరైన నాయకత్వానికి దక్కిన విజయం.



- బి నిర్మలాజ్యోతి,
అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# అణగారిన వర్గాల సాధికారత కోసం జీవితాంతం పోరాడిన మహానేత అంబేద్కర్



విశాఖపట్నం (చైతన్యరథం): అణగారిన వార్గల సాధికారత కోసం జీవితాంతం పోరాడిన మహానేత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అని విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరాం వ్యాఖ్యానించారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని స్థానిక దాబా గార్డెన్స్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చోడే వెంకట పట్టాభిరాం మాట్లాడుతూ... అణగారిన వర్గాల సాధికారత కోసం జీవితాంతం పోరాడిన మహానేతగా అంబేద్కర్‌ని స్మరించుకుంటూ, సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి భారత సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. కుల వివక్ష, అంటరానితన నిర్మూలన కోసం ఆయన చూపిన మార్గం నేటికీ ప్రేరణగా నిలుస్తోందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే సమానత్వ సమాజం సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివక్ష లేని సమాజం కోసం కృషి చేసిన వ్యక్తి బి.ఆర్ అంబేద్కర్ : ఎమ్మెల్యే అదితి గజపతి



విజయనగరం (చైతన్యరథం): భారత రాజ్యాంగ నిర్మాత, గొప్ప సంఘ సంస్కర్త, ఆర్థికవేత్త, న్యాయవాది డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అంబేద్కర్ సమానత్వం, న్యాయం, స్వాభిమానానికి ప్రతీకగా నిలిచారని, వారు చూపిన మార్గం మన సమాజానికి మార్గదర్శకం అని అన్నారు. వివక్షలు లేని, ప్రేమతో నిండిన సమాజం కోసం వారు చూపిన మార్గంలో నడవడం మన అందరి బాధ్యత అని అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వారిని స్మరిస్తూ లంకాపట్నంలో మహిళలకు చీరలు మరియు విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.

# బీ.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

- పాడేరులో నివాళులర్పించిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్



పాడేరు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... దేశంలో సామాజిక న్యాయం, సమాన హక్కులు, విద్య ప్రాధాన్యత కోసం జీవితాంతం పోరాడిన అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన చూపిన మార్గం నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు.అంబేద్కర్ కలలుగన్న సమసమాజ స్థాపన లక్ష్యాన్ని సాధించేందుకు తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. పేదల సంక్షేమం, సామాజిక సమానత్వం, వెనుకబడిన వర్గాల అభివృద్ధి వంటి అంశాలలో పార్టీ అంకితభావంతో ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో మహానేత ఎన్టీఆర్ చూపిన ప్రజాసేవా మార్గంలోనే నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తూ ప్రజల కోసం కృషి చేస్తున్నారని రాష్ట్ర జీసీసీ చైర్మన్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. ప్రజలందరూ అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వాన్ని స్థాపించేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ స్ఫూర్తితో సమాజాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పిస్తూ, సమానత్వం, న్యాయం, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు.

# కుల వివక్షలేని సమసమాజ స్థాపనే అంబేద్కర్ పోరాటం : మంత్రి గుమ్మిడి



పార్వతీపురం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... దేశానికి చేసిన సేవలు, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. భారత రాజ్యాంగ శిల్పి అంబేద్కర్... అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని స్మరించుకున్నారు. కుల వివక్షలేని సమసమాజ స్థాపన కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల సాధికారత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంకాడ రామకృష్ణ, స్టేట్ డైరెక్టర్ జి. వెంకటనాయుడు, జిల్లా కలెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పోరాటంతోనే సామాన్యుడికి సైతం సమాన హక్కులు

- విజయవాడలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళి



విజయవాడ (చైతన్యరథం): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ పిలుపునిచ్చారు. విజయవాడలోని తన కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో డూండి రాకేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని కొనియాడారు. హోంమంత్రి వంగలపూడి అనిత నేతృత్వంలో సామాజిక న్యాయం, మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యత లభిస్తోందన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి, పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లే నేడు సామాన్యుడికి సైతం సమాన హక్కులు లభిస్తున్నాయని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ అసమానతలను తొలగించేందుకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నడుం బిగించాలని కోరారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల మహిళలను తన సొంత సోదరీమణులుగా భావించి వాళ్ళందరికి డూండి రాకేష్ ఘనంగా సత్కరించి చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఇతర ముఖ్య నాయకులు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, ఆర్య వైశ్య ప్రముఖులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు నేటితరం యువత కృషి చేయాలి



పాతపట్నం (చైతన్యరథం): నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక కోర్టు కూడలి దగ్గర అంబేద్కర్ స్మృతివనం వద్ద ఎన్డీఏ కూటమి నాయకులు, దళిత సంఘాలతో కలిసి బి.ఆర్ అంబేద్కర్ 135వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాతపట్నం ఈ కార్యక్రమంలో నియోజకవర్గం శాసనసభ్యులు, అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే... అంబేద్కర్ ఆదర్శప్రాయులని, ప్రపంచ మేధావి, అందరివాడు అంటూ కొనియాడారు. నేటి యువత ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించిన విప్ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో గన్నవరం అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా 1944లో ముంబై డాక్‌యార్డ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన 66 మంది అగ్నిమాపక సిబ్బందికి ఎమ్మెల్యే అగ్నిమాపక సిబ్బందితో కలిసి నివాళులు అర్పించారు. అనంతరం ఫైర్ స్టేషన్‌లోని వసతులు, ఫైర్ ఇంజన్‌ను పరిశీలించారు. అగ్నిమాపక సిబ్బంది అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది ముంబై డాక్‌యార్డ్ అగ్ని ప్రమాదంలో మృతి చెందిన అమరవీరుల స్మారకార్థం నేషనల్ ఫైర్ డేగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత 82 ఏళ్లుగా ఈ సంప్రదాయం కొనసాగుతున్నందుకు సిబ్బందిని అభినందించారు. అగ్నిమాపక వారోత్సవాల భాగంగా రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, పాఠశాలలు వంటి బహిరంగ ప్రదేశాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించి, అగ్ని ప్రమాదాలు మరియు వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారని తెలిపారు.

# బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు నిస్వార్థంగా కృషి చేద్దాం : ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు (చైతన్యరథం): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలోని మిరియాలపాలెం సెంటర్ నందు అంబేద్కర్ విగ్రహానికి, ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించిన అంబేద్కర్ ఆశయ సాధనకు మనమందరం కృషి చేద్దామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా బడుగు, బలహీన వర్గాల ఆర్థిక అభ్యున్నతికి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, భారత దేశంలో రాజ్యాంగా బద్ధ పదవులకు దళిత నాయకులను జనార్దన్ అన్నారు.

# అంబేద్కర్ ఆలోచనలే దేశాన్ని ప్రపంచంలో మేటిగా నిలిపాయి

**●అంబేద్కర్ స్ఫూర్తితోనే ఎన్టీఆర్, చంద్రబాబు బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారు**

**●జయంతి వేడుకల్లో భాగంగా బైక్ ర్యాలీలో పాల్గొన్న ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): ప్రపంచం గర్వించే అత్యుత్తమ రాజ్యాంగాన్ని భారతావనికి అందించిన మహనీయుడు, ప్రపంచమేధావి, భారతరత్న, బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, ఆయన ఆలోచనలే మనదేశాన్ని అన్నిదేశాలకు మేటిగా నిలిపాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బైక్ ర్యాలీలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. తన నివాసం నుంచి స్వయంగా బైక్ నడుపుతూ, స్థానిక సంజీవనగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న ప్రత్తిపాటి, రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం వద్ద, కళామందిర్ కూడళ్లలోని అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు అర్పించి, చివరిగా స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని, బాబాసాహెబ్ చిత్రపటానికి నివాళులర్పించారు. వేడుకల్లో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసిన ప్రత్తిపాటి.. ఎస్సీ సెల్ ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించి, ప్రజలకు అన్నవితరణ చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా ఎన్టీఆర్, చంద్రబాబులు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారు. అంటరానితనం, కులవివక్షపై అంబేద్కర్ సాగించిన పోరాటమే సమసమాజ స్థాపనకు దోహదపడిందని ప్రత్తిపాటి చెప్పారు. అంబేద్కర్ రచనా నైపుణ్యం వల్లే నేడు భారతీయులందరూ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలతో సంతోషంగా జీవిస్తున్నారన్నారు. ఈ దేశంలో భిన్న పార్టీలు, భిన్న వాదనలు, విభిన్న మతాలున్నా.. భారతీయులంతా ఐక్యంగా ఉండటానికి కారణం అంబేద్కర్ రాజ్యాంగమేనన్నారు. డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా అమలుచేస్తున్న ఏకైక పార్టీ దేశంలో తెలుగుదేశం ఒక్కటేనని ప్రత్తిపాటి చెప్పారు. ఆ మహనీయుడి ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా, ఆయన స్ఫూర్తితో నాడు స్వర్గీయ ఎన్టీఆర్, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు బడుగు, బలహీనవర్గాలకు అన్నివిధాల అండగా నిలిచారని, వారి ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి పాటుపడ్డారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, పట్టణ, మండల, వార్డు, గ్రామ, వివిధ హోదాలలో ఉన్న టీడీపీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కారణజన్ముడు అంబేద్కర్ : నివాళులర్పించిన ఎమ్మెల్యే బడేటి చంటి



ఏలూరు (చైతన్యరథం): దేశంలో కులమతాలకు అతీతంగా రాజ్యాంగ ఫలాలు అందించాలనే మంచి ఆశయంతో రాజ్యాంగానికి కృషిచేసిన కారణజన్ముడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఏలూరు పాత బస్టాండ్ సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే బడేటి చంటి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రజలందరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే అందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించడమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ విశ్వ మోహన్ రెడ్డి, సెట్వెల్ సీఈవో ప్రభాకర్, రాష్ట్ర మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఏలూరు కార్పొరేషన్ కమిషనర్ భాను ప్రతాప్, ఎమ్మార్వో గాయత్రి, EUDA చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,దళిత సంఘాల నేతలు డాక్టర్ మెండెం సంతోష్ కుమార్, జుంజు మోసెస్, రేవుల గడ్డ లాలా లజపతిరాయ్, దొడ్డిగర్ల సుభామాలిక్, మేతర అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల భవిష్యత్తుకు భరోసా 'అమరావతి'

**●ఏపీ రాజధానిపై సైకో జగన్ విషప్రచారం : మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మండిపాటు**



మైలవరం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల భావితరాల భవిష్యత్తుకు భరోసాగా అమరావతి రాజధాని నిలుస్తుందని, మన బిడ్డల జీవితాలు మన అమరావతితో మరింత బాగుపడతాయని, అమరావతి అంటే ఐదు కోట్ల ఆంధ్రుల ఎమోషన్ అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరం మండలం చంద్రాల గ్రామంలో మైలవరం మండల తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అన్న ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ... 'అమరావతి రాజధాని ఐదు కోట్ల ఆంధ్ర ప్రజల సెంటిమెంట్. దీన్ని అపహాస్యం చేస్తూ సైకో జగన్మోహన్ రెడ్డి 'మావిగన్' అంటూ వికృత చేష్టలకు దిగుతున్నాడు. అతని ఐదేళ్ల విధ్వంస పాలనలో రాష్ట్రం 20 ఏళ్ళు వెనక్కి వెళ్ళిపోయింది. మళ్ళీ ప్రజల మధ్య ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడతానికి జగన్ మోహన్ రెడ్డి చూస్తున్నాడు. అతని చర్యలను ప్రజలందరూ పార్టీలకు అతీతంగా తిప్పికొట్టాలి. ఇప్పటికే రెండు సార్లు మనం అభివృద్ధి చెందిన రాజధాని నగరాలు కోల్పోయాం. ఈ సారి అమరావతిని అభివృద్ధి చేసుకుంటున్నాం. ఇది ఇలానే కొనసాగాలంటే కూటమి ప్రభుత్వం మరో రెండు దశాబ్దాలు అధికారంలో ఉండాలి. ఇందుకు ప్రజలంతా కూటమికి అండగా ఉండాలి.

యువగళం పాదయాత్రతో తెలుగుదేశం పార్టీలో నారా లోకేష్ సమర్థవంతమైన నాయకత్వ పటిమ వెలుగులోకి వచ్చింది. అసాధారణ ప్రతిభా పాటవాలు ఆయన సొంతం. మానవత్వం మూర్తీభవించిన మంచి మనసు లోకేశ్‌కి ఉంది. ఆయన నాయకత్వ లక్షణాలు స్వయంగా చూసిన ప్రధాని మోదీ మూడు సార్లు లోకేష్‌ని కుటుంబంతో ఢిల్లీకి పిలిపించి అభినందించారు. తెలుగుదేశం పార్టీని లోకేష్ నడిపిస్తున్న తీరు స్ఫూర్తిదాయకం.

తెలుగుదేశం పార్టీలో కష్టపడిన కార్యకర్తలకే తొలి ప్రాధాన్యత. పార్టీ పట్ల అంకిత భావంతో పని చేసే వారికి ఖచ్చితంగా గుర్తింపు ఉంటుంది. పార్టీ కమిటీలను సీనియర్ నేతల పర్యవేక్షణలో గ్రామ, మండల నాయకుల ఏకాభిప్రాయంతో ఎంతో పారదర్శకంగా నియమించాం. రాజకీయాలు అంటే ప్రజాసేవే. సంకుచిత మనస్తత్వం విడనాడి ఆదర్శంగా ప్రజలకు సేవలందించాలి. ప్రజలకు, పార్టీ శ్రేణులకు మార్గదర్శిగా నిలబడాలి. నాయకత్వ ప్రతిభను చాటుకోవాలి. అసూయ, అహంకారం, రాగద్వేషాలు త్యజించాలి. మై టీడీపీ యాప్‌ను అందరూ మొబైల్ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకోవాలి. పార్టీ, ప్రభుత్వ సమాచారం అంతా అందులో ఉంటుంది. నేరుగా పార్టీ అధిష్టానంతో కూడా కనెక్ట్ కావచ్చు. ఈ యాప్ ప్రతి టీడీపీ కుటుంబ సభ్యుడు కలిగి ఉండే విధంగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

# మానవాళి ఉన్నంత వరకు అంబేద్కర్ ఆరాధ్యులే : ఎమ్మెల్యే అదిరెడ్డి శ్రీనివాస్

**●రెల్లిపేటలో అంబేద్కర్... జోగేంద్రనాథ్ మండల్‌రెడ్డి విగ్రహాలు ఆవిష్కరణ**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): "మానవాళి ఉన్నంత వరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత ప్రజల ఆరాధ్యుడిగానే నిలుస్తారని... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం నిలవడానికి కారణం అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే" అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా గోకవరం బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని పేర్కొన్నారు. కులాలు, వర్గాలు, రాజకీయాలకు అతీతంగా దేశవ్యాప్తంగా ప్రేమించబడుతున్న ఏకైక మహనుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు.

**2000 బైక్‌లతో భారీ ర్యాలీగా క్వారీ సెంటర్‌కు...**

గోకవరం బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో సుమారు 2000 బైక్‌లతో దేవీచౌక్, కంబాల చెరువు మీదుగా భారీ ర్యాలీగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ క్వారీ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, దళిత నాయకులు తదితరులతో కలిసి నివాళులర్పించారు.

**రెల్లిపేటలో విగ్రహాల ఆవిష్కరణ... పేద విద్యార్థికి ఆర్థిక సహాయం**

స్థానిక రెల్లిపేటలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహంతో పాటు, రెల్లి జాతి ముద్దుబిడ్డ, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడు జోగేంద్రనాథ్ మండల్‌రెల్లి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఇటువంటి చారిత్రాత్మక కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు.

# బలమైన ప్రజాస్వామ్య దేశంగా భారత్‌ను నిలిపిన వ్యక్తి బీ.ఆర్ అంబేద్కర్

**● నివాళులర్పించిన టీడీపీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు**



వేమూరు (చైతన్యరథం) : బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు గుంటూరు నగరం మరియు వేమూరు నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో పాల్గొని అంబేద్కర్‌కి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అంటరానితనం, కులవివక్ష వంటి ఎన్నో అవమానాలను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వించే అత్యున్నత స్థాయికి ఎదిగిన మహనీయుడని పేర్కొన్నారు. ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశంగా భారత్ నిలవడానికి ఆయన రచించిన రాజ్యాంగమే పునాది అని తెలిపారు. ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు, హక్కులు అందిస్తూ రాజ్యాంగ పరిరక్షణ కల్పించిన మహానుభావుడని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనే మన లక్ష్యంగా ఉండాలని, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ బాధ్యత గల పౌరులుగా జీవించడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించగలమని తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు నగరంలోని నాయకులు, వేమూరు నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యం: బొరగం శ్రీనివాసులు

పోలవరం (చైతన్యరథం): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను పోలవరం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ మరియు పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ బొరగం శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశానికి దిశానిర్దేశం చేసే అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తామని పేర్కొన్నారు.

# అందరి నాయకుడు బీఆర్ అంబేద్కర్

**● నివాళులర్పించిన గుంటూరు పశ్చిమ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి**




గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్‌కి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నామని, అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాకుండా, సమాజంలో మార్పుకు, పోరాటానికి, సమానత్వానికి ప్రతీకగా నిలిచారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. సమాజంలో మార్పు తీసుకువచ్చిన మహానుభావులను ఏ ఒక్క వర్గానికో, మతానికో పరిమితం చేయకూడదని, అంబేద్కర్ అందరి నాయకుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. అంటరానితనం నిర్మూలన కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని చెప్పారు. అంబేద్కర్ సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి, చీకటిని చీల్చుకుని వెలుగునిచ్చిన మహానుభావుడిగా నిలిచారని అభివర్ణించారు. ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని, మహిళల సాధికారత కోసం అంబేద్కర్ తీసుకొచ్చిన చట్టాలు, బిల్లులు ఎంతో గొప్పవని, మహిళగా తాను ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే టీడీపీ లక్ష్యం

**●విజయవాడలో నివాళులర్పించిన టీడీపీ నేతలు, కార్యకర్తలు**



విజయవాడ (చైతన్యరథం): భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు విజయవాడ పార్లమెంటు కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో వైభవంగా జరిగాయి. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సొంగా సంజయ్ వర్మ అధ్యక్షతన పార్టీ సీనియర్ నాయకులు తూమాటి ప్రేమ్‌నాథ్, బొప్పన భవకుమార్, పరిశపోగు రాజేష్, టీడీపీ రాష్ట్ర నాయకులు కొట్టేటి హనుమంతరావు, మాదిగాని గురునాథం, చెన్నుపాటి గాంధీ, చెన్నుపాటి ఉషారాణి, జాస్తి సాంబశివరావు, టీడీపీ ఎస్సీ సెల్ విజయవాడ అర్బన్ మాజీ అధ్యక్షుడు జీవి నరసింహారావు తదితరులు ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా నాయకులు మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్న ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వం అన్నారు. అంబేద్కర్ పిలుపునిచ్చిన 'పే బ్యాక్ టు సొసైటీ' నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఎంపీ కేశినేని చిన్ని సమాజ సేవలో ముందుంటున్నారని నేతలు కొనియాడారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ధ్యేయంగా కేశినేని ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను, శిక్షణా కార్యక్రమాలను ఎంపీ చిన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు.


# ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడు అంబేద్కర్



వినుకొండ (చైతన్యరథం): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత దేశ రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని జిడిసిసిబి ఛైర్మన్ మల్లికార్జున రావు అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు స్థానిక కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కూటమి నాయకులతో కలిసి స్థానిక నరసరావుపేట రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి మక్కెన మల్లికార్జున రావు పూలమాలలుతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించి బడుగు, బలహీన వర్గాల తలరాతలు మార్చిన విధాత అన్నారు. కుల వివక్ష, అంటరానితనంపై అంబేద్కర్ అలుపెరగని పోరాటం చేశారని తెలిపారు. అణగారిన వర్గాలు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం తన జీవితాన్ని దారపోశారన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు, ఆయన కలలు కన్న సమాజ స్థాపనకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు.

# క్వాంటం టెక్నాలజీలో ఏపీ చారిత్రాత్మక అడుగులు

**●అమరావతి క్వాంటమ్ రిఫరెన్స్ కేంద్రాల ప్రారంభోత్సవంలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ**




అమరావతి (చైతన్యరథం): ప్రపంచ క్వాంటం దినోత్సవం రోజున అమరావతిలో దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. 45 లక్షల మందికి క్వాంటం, ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చే లక్ష్యంతో వీటిని మంగళవారం అమరావతి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆవరణలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించడంతో టెక్నాలజీలో ఆధునిక యుగారంభం అయినట్లు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్న మోహనకృష్ణ... ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీ సహా, మేధా టవర్స్‌లోని 1 క్యూ క్వాంటం ఫెసిలిటీని ప్రారంభించడం జరిగిందని, ఈ రెండు క్వాంటం టెస్ట్ బెడ్స్ ద్వారా క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించేలా సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ రెండు కంప్యూటర్ల ఆవిష్కరణతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రెఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రం ఏపీ అని అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ సాంకేతిక ప్రపంచంలో అగ్రగామిగా నిలబెట్టే చారిత్రాత్మక ఘట్టమని మన్నవ మోహన్‌కృష్ణ పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి క్వాంటం మౌలిక వసతులు రాష్ట్రంలో ఏర్పాటు కావడం ద్వారా పరిశోధన, ఆవిష్కరణలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ఇది ఒక గొప్ప వేదికగా మారుతుందని అన్నారు. ఐటీ మంత్రి నారా లోకేష్ చురుకైన చర్యలు క్వాంటం రంగ అభివృద్ధికి దోహదపడుతున్నాయని, స్టార్టప్స్, పరిశోధనలు మాత్రమే కాకుండా యువతకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తూ కొత్త అవకాశాలను సృష్టిస్తున్నారని తెలిపారు.

# రాజ్యాంగ నిర్మాత జీవితం స్ఫూర్తిదాయకం : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): విద్యనే ఆయుధంగా మలుచుకుని భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించిన గొప్ప సామాజిక సంఘ సంస్కర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. మంగళవారం పాత గుంటూరు క్రిస్టియన్ పేట మెయిన్ రోడ్డు, గడ్డిపాడు మెయిన్ రోడ్డు, లాడ్జి సెంటర్, శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం, గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయం వద్ద అంబేద్కర్ జయంతి వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచారన్నారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మి, సమాన హక్కుల కోసం పోరాడిన ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని చెప్పారు. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతదేశానికి ఎనలేని సేవలందించారని తెలిపారు. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి విలువలను రాజ్యాంగంలో చేర్చారని, అందుకే ఆయనను "భారత రాజ్యాంగ పితామహుడు" అని పిలుస్తారని చెప్పారు. సమాజంలో కులవ్యవస్థను నిర్మూలించేందుకు ఆయన నిరంతరం పోరాటం చేశారన్నారు. అంబేద్కర్ రచించిన Annihilation of Caste అనే గ్రంథం సామాజిక సంస్కరణలకు ఒక గొప్ప దారిదీపంగా నిలిచిందని చెప్పారు. ఎన్ని కష్టాలు వచ్చినా మన లక్ష్యాన్ని వదలకుండా కష్టపడి ముందుకు సాగాలనే గొప్ప మార్గాన్ని తమ జీవితం ద్వారా తెలియజేశామని వివరించారు.

# గొప్ప విజన్ ఉన్నప్పుడే గొప్ప నగరాలు ఏర్పాడతాయి

**● అమరావతి నిర్మాణంపై దుష్ప్రచారాలు కట్టిపెట్టి.. అభివృద్ధికి సహకరించాలి**

**● మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న స్ట్రాంగ్ కౌంటర్**



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి నిర్మాణంపై ఎక్స్ వేదికగా మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అమరావతి అభివృద్ధి, నిర్మాణంపై మాజీ ఎంపీకి బహిరంగ లేఖ రాశారు. 'అయ్యా విజయసాయిరెడ్డి గారూ.. బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి నగరాలు శతాబ్దాలుగా అభివృద్ధి చెందినవి అనేది నిజమే. కానీ అవి పెద్ద నగరాలుగా మారడానికి ఒక దశలో ప్రభుత్వాలు దూరదృష్టితో పెద్ద స్థాయిలో పెట్టుబడులు పెట్టిన విషయాన్ని కూడా గుర్తించాలి' అని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి దీనికి ముఖ్యమైన ఉదాహరణ అని బుద్దా వెంకన్న చెప్పుకొచ్చారు. 400 సంవత్సరాలుగా కేవలం చారిత్రక నగరంగా ఉన్న హైదరాబాద్‌లో 26 సంవత్సరాల క్రితం ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు. ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ మాత్రమే కాదని.. ఐటీ రంగాన్ని ఆకర్షించడానికి చేసిన వ్యూహాత్మక నిర్ణయమని చెప్పుకొచ్చారు. 400 సంవత్సరాలుగా అక్కడ రూ.1 లక్ష లేని ఎకరం భూమి ధర.. నేడు రూ.100 కోట్లు పైగా పలుకుతోందని బుద్దా వెంకన్న అన్నారు. ఆ సమయంలో అది 'అవసరం లేని ఖర్చు' అని విమర్శలు వచ్చినా.. నేడు ఆ హైటెక్ సిటీ హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి ఐటీ హబ్‌గా మార్చిందని తెలిపారు. లక్షలాది ఉద్యోగాలు, ఎంతోమందికి ఉపాధి, అంతర్జాతీయ పెట్టుబడులు, భారీ ఆర్థికవృద్ధికి ఇది పునాది అయిందన్నారు. దూరదృష్టి ఉన్న నాయకత్వం ముందుగానే పెట్టుబడులు పెట్టకపోతే ఇంత అభివృద్ధి సాధ్యం కాదని లేఖలో స్పష్టం చేశారు. అమరావతి విషయంలో కూడా ఇదే వర్తిస్తుందన్నారు బుద్దావెంకన్న. ముందుగా కేవలం అసెంబ్లీ, సచివాలయం నిర్మించి ఆగిపోతే అది ఒక పరిమిత ప్రభుత్వ నగరంగా మాత్రమే మిగిలిపోతుందని తెలిపారు. పెద్ద స్థాయిలో మౌలిక వసతులు, ఆధునిక డిజైన్లు, ప్రణాళికాబద్ధ అభివృద్ధి.. ఇవన్నీ కలిసి పెట్టుబడులను, పరిశ్రమలను, ఉద్యోగాలను ఆకర్షిస్తాయని వెల్లడించారు. 'అమరావతి ప్రపంచ స్థాయి రాజధానిగా మారాలని ప్రజలు నిర్ణయించుకున్నారు కాబట్టే.. మిమ్మల్ని, మీ జగన్‌మోహన్ రెడ్డిని పక్కన పెట్టి చంద్రబాబునాయుడని ఎన్నుకున్నారు. ఈ వాస్తవాన్ని మీరు గుర్తించాలి' అని పేర్కొన్నారు. రాజధాని కోసం అప్పులు తీసుకోవడం తప్పు కాదని.. అవి సరిగ్గా ఉపయోగిస్తే భవిష్యత్తులో భారీ ఆర్థిక లాభాలు తెస్తాయని తెలిపారు. ప్రపంచంలోని అన్ని ప్రధాన నగరాలు కూడా మొదట్లో భారీ పెట్టుబడులతోనే నిర్మించబడ్డాయని గుర్తుచేశారు. రాజధాని నగరం అనేది కేవలం కార్యాలయాల సముదాయం కాదని... అది ఒక రాష్ట్రం ప్రతిష్ఠ, ఆర్థిక శక్తి, భవిష్యత్తు అవకాశాల కేంద్రమన్నారు. అందుకే అమరావతిని చిన్నగా ఆలోచించకుండా పెద్దగా, దీర్ఘకాల దృష్టితో నిర్మించాలని అన్నారు. ఇలాంటి విజన్ ఉన్న నాయకత్వం ఉన్నప్పుడే భవిష్యత్తులో గొప్ప నగరాలు రూపుదిద్దుకుంటాయన్నారు. ఇకనైనా అమరావతిపై అనవసరమైన దుష్ప్రచారాలు ఆపి, ప్రజలతో కలిసి అభివృద్ధికి సహకరించాలన్నారు. 'భవిష్యత్తులో మీరు కూడా మా రాష్ట్రానికి ప్రపంచ స్థాయి రాజధాని ఉంది అని గర్వంగా చెప్పుకోవచ్చు' అంటూ బుద్దా వెంకన్న లేఖలో పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చొరవతో నెరవేరిన పాతికేళ్ల కల

●ముదివర్తిలో 63 మంది ఎస్సీలకు ఇళ్ల పట్టాల పంపిణీ... హాజరైన ఎంపీ వేమిరెడ్డి, బీద రవిచంద్ర

●అంబేడ్కర్ జయంతి నాడు జై భీమ్ నగర్‌గా నామకరణం

●సీఎం చంద్రబాబుకు, ప్రశాంతిరెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ప్రజలు



కోవూరు (చైతన్యరథం): విడవలూరు మండలం ముదివర్తి గ్రామ వాసుల పాతికేళ్ల నిరీక్షణకు తెరపడింది. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహాయ సహకారాలతో 63 నిరుపేద ఎస్సీ కుటుంబాలు ఇళ్ల పట్టాలు పొందారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రాంతానికి జై భీమ్ నగర్‌గా నామకరణం చేయగా.. స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. మంగళవారం పేదల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముదివర్తి గ్రామానికి విచ్చేసిన నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ, టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు బీదా రవిచంద్ర, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికు స్థానిక టిడిపి మరియు కూటమి పార్టీల నాయకులు ఘనస్వాగతం పలికారు. సభాస్థలికి చేరుకొని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని సభా వేదికపై ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ముదివర్తి గ్రామానికి చెందిన 63 మంది లబ్దిదారులకు ఇంటి పట్టాలు పంపిణి చేశారు.

**ఈ సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ...** 2004 నుండి పాలకులు మారినా పరిష్కారం కాని నివాస స్థలాల సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవ తీసుకుని పరిష్కరించారని తెలిపారు. ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఇప్పుడు పట్టాలు రాని వారు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలోనే పట్టాలు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పట్టాలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందని, ఈ కాలనీకి 'జై భీమ్ నగర్ అని పేరు పెట్టి పేదలకు అంకితం చేస్తున్నామని ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ముదివర్తి గ్రామంలో చేసిన సాగు కాలువల పూడికతీత, పెన్నా నది పొర్లు కట్టల మరమ్మత్తులు, సింగిల్ ఫేస్ విద్యుత్ లైన్లను త్రీ-ఫేస్‌గా అప్ గ్రేడేషన్ తదితర అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు.

**అనంతరం ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ...** ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కలెక్టర్‌తో, స్థానిక తహసీల్దారు మరియు అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, క్షేత్రస్థాయిలోని అడ్డంకులను తొలగించి 63 మందికి పట్టాలు అందజేయడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అభివృద్ధికి చిరునామాగా మారిన వేమిరెడ్డి దంపతులు ప్రభుత్వ నిధులతోనే కాకుండా తమ విపిఆర్ ఫౌండేషన్ ద్వారా నిరంతర సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, ఇది వారి సేవాతత్పరతకు నిదర్శనమని కొనియాడారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ ఫలితంగానే ఏళ్ళ తరబడి అపరిష్కృతంగా ఉన్న పట్టాల పంపిణి సమస్యకు పరిష్కారం దొరికిందనన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి రోజే జై భీమ్ నగర్ ఏర్పాటు చేసుకుని పట్టాలు అందుకోవడం లబ్దిదారులకు గొప్ప కానుకగా అభివర్ణించారు.

# అంబేద్కర్ ఆశయాల సాధనకు పునరాంకితమవుదాం : ఎమ్మెల్యే కందుల



మార్కాపురం (చైతన్యరథం): భారత రాజ్యాంగ నిర్మాత, భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 35వ జన్మదినం సందర్భంగా మంగళవారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎమ్. విజయ సునీత ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ... చదువే ఆయుధంగా అంబేద్కర్ ఎదిగారని హిందువులకు భగవద్గీత, ముస్లింలకు ఖురాన్, క్రిస్టియన్స్‌కు బైబిల్ గ్రంధాలు ఎలానో, భారతదేశంలోని అన్ని మతాలు కులాలకతీతంగా భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తారని అటువంటి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించి అపర మేధావిగా ప్రఖ్యాతి చెందారని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నడుస్తున్నారని, దానికి ఉదాహరణ ఇటీవల పీఎం సూర్య ఘర్ పథకంలో ఎస్సీలకు ఎస్టీలకు ఉచితంగా సోలార్ ప్యానళ్లును వారి ఇంటిపై అమర్చి ఉచిత విద్యుత్ అందిస్తున్నారని మిగిలిన విద్యుత్తును ప్రభుత్వానికి కూడా విక్రయించవచ్చునని అన్నారు. మరొకసారి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు ప్రతి ఒక్కరం పునరంకితమౌదామని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# యర్రగొండపాలెంలో అంబేద్కర్‌కు ఎరిక్షన్‌బాబు నివాళులు

యర్రగొండపాలెం (చైతన్యరథం): భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి జెఏసి ఆధ్వర్యంలో యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఘన నివాళులు అర్పించారు. భారతదేశానికి సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను అందించిన మహానుభావుడని, పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. సమాజంలో ఉన్న అంటరానితనం, వివక్ష, అసమానతలను నిర్మూలించేందుకు ఆయన చేసిన కృషి అపారమైనదని అన్నారు.

# టీడీపీతోనే కురువ- కురుమల అభ్యున్నతి సాధ్యం : దేవేంద్రప్ప




మదనపల్లె (చైతన్యరథం): రాష్ట్రంలో ఉన్న కురుమ,కురుబ కురువల అభివృద్ధి కోసం కృషి చేస్తానని రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప అన్నారు. మంగళవారం అన్నమయ్య జిల్లా మదనపల్లెలో రాష్ట్ర కురుబ సంఘం నూతనంగా ఎన్నికైన వారి సన్మాన సభ నిర్వహించారు. ఈ సన్మాన సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్పతో పాటు స్థానిక ఎమ్మెల్యే షాజహన్ భాష, మరియు నూతనంగా ఎన్నికైన కురుబ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె మల్లికార్జున హాజరయ్యారు. ఈ సమావేశం కురుబ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బల్లె రెడ్డిప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఎమ్మెల్యే షాజహాన్ భాషతో పాటు రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**రాష్ట్ర కురుబ- కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప మాట్లాడుతూ...** రాష్ట్రంలో ఉన్న కురుబలు ఆర్థికంగా, విద్య పరంగా, రాజకీయంగా అభివృద్ధి చెందినప్పుడే కురుబలు అన్ని రంగాలలో రాణిస్తారని ఆయన పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా కుల సంఘాలను అభివృద్ధి చేసుకుంటూ వెళ్తే రాజకీయాల్లో పైకి రావడం చాలా సులువు అని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న కురుబలను గుర్తించి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తమ కులానికి పెద్దపీట వేశారన్న విషయాన్ని గుర్తు చేశారు.

# ప్రతి ఒక్కరికి రాజ్యాంగ హక్కులు కల్పించిన మహనీయుడు బీఆర్. అంబేద్కర్

●నెల్లూరులో నివాళులర్పించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నెల్లూరు వీఆర్సీ సెంటర్‌లోని విగ్రహంతో పాటు టీడీపీ జిల్లా కార్యాలయంలో చిత్రపటానికి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాళులర్పించారు. దేశంలోని కోటీశ్వరుడైనా, నిరుపేద అయినా ఒకే న్యాయం, ఒకే చట్టం.. కల్పించిన నాయకుడు బీఆర్ అంబద్కేర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ గౌరవంగా జీవించే పరిస్థితి కల్పించారని, ప్రతి ఒక్కరి హక్కులను రాజ్యాంగం కాపాడుతుందన్నారు. ఇంకా పేదరికంలో మగ్గిపోతున్న వారి జీవితాల్లో మార్పు రావాలని, పేదల అభ్యున్నతి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజీ లేని ప్రయత్నం చేయాలన్నారు. సమాజంలో ఇప్పటికీ బీసీలు, దళితులు, గిరిజనులు అన్యాయానికి గురవుతున్నారని, వారికే చెందాల్సిన ఆస్తులు, భూములు దోపిడీకి గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. వైసీపీ పాలనలో పొదలకూరు పోలీసుల చేతిలో దళిత సోదరుడు ఉదయగిరి నారాయణ హత్యకు గురైతే ఆత్మహత్యగా చిత్రీకరించడంతో పాటు ఆధారాలు లభించకుండా మృతదేహాన్ని బలవంతంగా దహనం చేయించారని అన్నారు. కావలిలోనూ దుగ్గిరాల కరుణాకర్‌ను బలిగొన్నారని, ఈ దారుణాలను జాతీయ ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబాలకు న్యాయం చేయగలిగామని సోమిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు (చైతన్యరథం): గిద్దలూరు పట్టణంలోని క్లబ్ రోడ్డులో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ... 1947లో స్వాతంత్రం వచ్చిన తరువాత మన దేశం అతి పెద్ద ప్రజాస్వామ్యం ఎన్నో రాష్ట్రాల, కులాలతో ఉన్నది అని అన్ని వర్గాలు, కులాలతో ఉండటానికి కారణం ఆ మహనీయుడు చూపించిన చొరవే కారణమన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ అని కూడా రాబోవు రోజుల్లో ఆయన కలలు నెరవేర్చే దిశగా మనం అందరము కలిసి ముందుకు వెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో మండల మరియు పట్టణ నాయకులు, అధికారులు మరియు జై భీమ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల సాధనే మా లక్ష్యం : ధర్మవరం సుబ్బారావు

●నెల్లూరు వీఆర్‌సి సెంటర్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పించిన నేతలు



నెల్లూరు (చైతన్యరథం): రాజ్యాంగ నిర్మాత బ.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నగరంలోని వీఆర్‌సి సెంటర్‌లో నిర్వహించిన వేడుకలు ఉత్సాహభరితంగా, జనసందోహంతో ఘనంగా సాగాయి. మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు.. ధర్మవరం బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం సామాజిక చైతన్య వేదికగా నిలిచింది. రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు, 47వ డివిజన్ ఇన్‌ఛార్జ్ గణేష్ నేతృత్వంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. టీడీపీ సీనియర్ నేత బ్రహ్మం గుప్తా, జనరల్ సెక్రటరీ కలవకుంట భాస్కర్, యూనిట్ ఇన్‌చార్జ్ ఆదంకి చంద్రశేఖర్, బూత్ ఇన్‌ఛార్జ్‌లు కంచి కృష్ణ, నీలకంఠం ముని కృష్ణ, షేక్ సుభాని, కార్తిక్ తదితర నాయకులు పాల్గొని కార్యక్రమానికి మరింత ఉత్సాహం తీసుకొచ్చారు. వేదిక మొత్తం "జై భీమ్" నినాదాలతో మార్మోగిపోగా, వీఆర్‌సి సెంటర్ ఉద్యమరంగాన్ని తలపించింది. భారీగా తరలివచ్చిన కార్యకర్తలు అంబేద్కర్ ఆశయాల పట్ల తమ నిబద్ధతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని, సమానత్వ సమాజ నిర్మాణానికి అవే పునాది అని పేర్కొన్నారు. మంత్రి పొంగూరు నారాయణ మార్గదర్శకత్వంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గణేష్ మాట్లాడుతూ, "అంబేద్కర్ ఆలోచనలను ప్రతి ఇంటికి తీసుకెళ్లడం మా బాధ్యత. సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణమే మా లక్ష్యం" అని తెలిపారు.

## కర్నూలు మెడికల్ కళాశాలలో రూ.66 లక్షలతో వీ.డి.ఆర్.ఎల్ ల్యాబ్ నిర్మాణం

●రాష్ట్ర మంత్రి టీ.జీ భరత్‌తో కలిసి ప్రారంభించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



కర్నూలు (చైతన్యరథం): మెడికల్ కళాశాలలో 66 లక్షల రూపాయలతో నిర్మించిన వీ.డి.ఆర్.ఎల్ ల్యాబ్‌ను రాష్ట్ర మంత్రి టీ.జీ భరత్ గుప్తాతో కలిసి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఎంపీ నాగరాజు మాట్లాడుతూ... కర్నూలు జనరల్ ఆసుపత్రి రాష్ట్రంలోనే అత్యధిక ఓపీ సేవలు అందిస్తున్న ప్రముఖ ప్రభుత్వ ఆసుపత్రిగా గుర్తింపు పొందిందన్నారు. రోజు వారీగా వేలాది మంది రోగులు ఈ ఆసుపత్రిని ఆశ్రయించడం ద్వారా ఇక్కడి వైద్య సేవల ప్రాముఖ్యత స్పష్టమవుతుందని తెలిపారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇటీవల ఎంపీలతో జరిగిన చర్చలో, కర్నూలు ఆసుపత్రి రాష్ట్రంలోనే అత్యధిక రోగులు వచ్చే ప్రధాన ఆసుపత్రిగా అభివర్ణించారని, ఇక్కడి వైద్యులు మరియు సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారని పేర్కొన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ, మంత్రి భరత్ సహకారంతో భూమి పూజ చేసిన ఆరు నెలలలోనే వి.ఆర్.డి.ఎల్ ల్యాబ్ నిర్మాణాన్ని పూర్తి చేయడం సంతోషకరమని తెలిపారు. ఇది వైద్య సేవల నాణ్యతను మరింత పెంచుతుందని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఆసుపత్రి అభివృద్ధి పనులు నిర్లక్ష్యం పాలయ్యాయని, ప్రారంభించిన పనులు నిర్ణీత గడువులో పూర్తికాలేదని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి టి.జీ భరత్ గుప్తా నాయకత్వంలో మరియు ఎంపీగా తాను పలుమార్లు ఆసుపత్రిని సందర్శించి సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి కృషి చేశామని తెలిపారు. సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా రూ.1.50 కోట్లతో వెంటిలేటర్ సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. అలాగే నర్సింగ్ కళాశాల విద్యార్థుల కోసం ఎంపి నిధులతో ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందించడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కేవలం కర్నూలు జిల్లా మాత్రమే కాకుండా, పరిసర జిల్లాలు మరియు తెలంగాణ రాష్ట్రం నుండి కూడా పెద్ద సంఖ్యలో రోగులు ఇక్కడికి వస్తున్నారని చెప్పారు. గతంలో నిలిచిపోయిన క్యాన్సర్ యూనిట్‌ను తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చామని తెలిపారు. ఆసుపత్రిలో జరుగుతున్న నిర్మాణ పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఏపీఎంఐడిసి అధికారులకు సూచించారు. కర్నూలు మెడికల్ కాలేజ్ సమీపంలో సంవత్సరాలుగా ప్రమాదాలకు కారణమైన బ్లాక్ స్పాట్‌ను మంత్రి భరత్ సహకారంతో తొలగించడం ద్వారా ప్రజల ప్రాణాలను కాపాడగలిగామని తెలిపారు. అధికారులు మరింత అంకితభావంతో పనిచేయాలని, ప్రజా ప్రతినిధులుగా అభివృద్ధి కార్యక్రమాల్లో పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. మంత్రి ఆధ్వర్యంలో కర్నూలును స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. కర్నూలు జనరల్ ఆసుపత్రి అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందరూ సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించగలమన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, జి.జి.హెచ్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి, డాక్టర్ హరి చరణ్, వి డి ఆర్ ఎల్ ల్యాబ్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ రేణుకా దేవి తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వానికి ప్రతీక అంబేద్కర్... మంత్రాలయంలో ఘన నివాళులర్పించిన నేతలు



మంత్రాలయం (చైతన్యరథం): భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని మంత్రాలయం టౌన్‌లో ఆయన విగ్రహానికి మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఎన్.రాఘవేంద్రరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ... బీ.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడానికి ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాడుతూ, పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు ప్రారంభించారని, ఈ రోజు కూడా తెలుగుదేశం పార్టీ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. సమాన అవకాశాలు, విద్య, ఉపాధి ద్వారా ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో సమానత్వం, సామాజిక న్యాయం బలోపేతం అవుతున్నాయని తెలిపారు. అలాగే యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ యువతలో స్ఫూర్తిని నింపుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. సమాజంలో సమానత్వం, న్యాయం, స్వాభిమానం కోసం బీ.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు అమూల్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని నివాళులు అర్పించారు.

## అంబేద్కర్ జయంతి రోజున దళితుల ఇళ్లకు వెలుగులు

●కనగానపల్లి మండలం శివపురం గ్రామంలో పీఎం సూర్య ఘర్ యూనిట్ల ప్రారంభం

●కోటి 20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభం

●ప్రకాష్ రెడ్డి అంత తోపు అయితే పేరూరు ప్రాజెక్టు పనులు ఎందుకు పూర్తి చేయలేదు

●ఎమ్మెల్యే పరిటాల సునీత మండిపాటు



రాప్తాడు (చైతన్యరథం): ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసం పరితపించిన అంబేద్కర్ జయంతి రోజున దళితుల ఇళ్లకు కొత్త వెలుగులు వచ్చాయి. కనగానపల్లి మండలం శివపురం గ్రామంలో పీఎం సూర్య ఘర్ - పథకం కింద సోలార్ యూనిట్లను ఆమె ప్రారంభించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే పరిటాల సునీతకు స్థానిక టిడిపి నాయకులు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. తప్పెట్లు మేళ తాళాలు, టపాసులు కాలుస్తూ, పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆమె గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కనకదాసు విగ్రహానికి కూడా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ విద్యుత్ పథకాన్ని ప్రారంభించారు. శివపురంలో 30లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన మూడు సి.సి రోడ్లు ప్రారంభించారు. శివపురం కొట్టాలలో 90లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన 2 సి.సి రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ... గతంలో ఎప్పుడూ లేనివిధంగా కనగానపల్లి మండలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో అన్ని మండలాల కంటే కనగానపల్లికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు చెప్పారు. సబ్ స్టేషన్లు, సిసి రోడ్లు గతంలో ఎప్పుడు లేని విధంగా నిర్మించినట్లు చెప్పారు. పిఎం సూర్యా ఘర్ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సబ్సిడీ ద్వారా సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయన్నారు. రెండేళ్ల క్రితం వరకు కరెంట్ బిల్లులు ఎంత వచ్చేవో అందరికీ తెలిసిందేనన్నారు. కరెంట్ బిల్లులు చూడాలంటేనే భయం వేసేదని.. అవి ముట్టుకుంటే షాక్ కొట్టేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చాక.. విద్యుత్ ఛార్జీలు పెంచకుండా ఆ భారాన్ని ప్రభుత్వం భరించేలా నిర్ణయం తీసుకున్నారన్నారు. పైగా కరెంట్ ఛార్జీలు తగ్గించేలా కూడా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారన్నారు. అయినప్పటికీ మనం విద్యుత్ ఛార్జీలు చెల్లించకుండా మన ఇంటిపైనే విద్యుత్ ఉత్పత్తి చేసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం సూర్య ఘర్ అనే పథకాన్ని తీసుకొచ్చాయన్నారు. గృహాలతో పాటు ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, కళాశాలలు తదితర వాటిపై సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేసుకుంటే మనకు పూర్తిస్థాయిలో ఉచిత విద్యుత్ అందడమే కాకుండా... తిరిగి ప్రభుత్వానికి విక్రయించే పరిస్థితి కూడా ఉందనన్నారు. నెలకు 120 యూనిట్ల విద్యుత్తును వినియోగిస్తే 1000కి పైగా బిల్లు వస్తోందని.. అయితే సోలార్ రూఫ్‌టాప్‌తో 338కి ఖర్చు తగ్గించుకోవచ్చన్నారు. పీఎం సూర్యఘర్ యోజన కింద 1కిలో వాట్స్ అయితే ఖర్చులో 30వేల వరకు సబ్సిడీ, 2కిలో వాట్స్‌కు 60వేలు, 3కిలో వాట్స్‌కి 78వేల వరకు సబ్సిడీ ఉంటుందన్నారు. ఇందులో ఎస్సీ, ఎస్టీలకైతే పూర్తి ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలో మొత్తం 18వందలకు పైగా ఇళ్లపైన దీనిని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ ఎస్టీలకు ఇది పూర్తిగా ఉచితంగా ఉంటుందని అందుకే అంబేద్కర్ జయంతి రోజున వారికి ఈ పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వివరించారు.

## చంద్రబాబునాయుడు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలి

● రాయదుర్గం పట్టణంలో శృంగేరి మఠం వేద పండితులచే ప్రత్యేక హెూమాలు నిర్వహించిన ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు



రాయదుర్గం (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు నిండు నూరేళ్లు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో రాయదుర్గం పట్టణంలోని శృంగేరి మఠం వేద పండితులచే పది రోజుల పాటు ప్రత్యేక హోమాలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని జంబుకేశ్వర స్వామి ఆలయం వద్ద మంగళవారం ఆయన మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు వల్లనే ఈ రాష్ట్రం బాగుపడుతుందని, ప్రజలందరికీ మేలు జరుగుతుందని అందరూ విశ్వసిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా ఈ నెల 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 'దశమహావిద్యల' పేరుతో, పట్టణంలోని అత్యంత ప్రాచీనమైన స్వయంభూ జంబులింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో ఈ హోమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయన పరిపాలన ఈ రాష్ట్రానికి చాలా అవసరమని.. ఆయన ఆయుష్షు, ఆరోగ్యం, కుటుంబ క్షేమం కోసం, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం, ముఖ్యంగా రాయదుర్గం నియోజకవర్గ ప్రజల క్షేమాన్ని కాంక్షించి ఈ హోమాలు చేస్తున్నట్లు వివరించారు. గతంలో ఇదే జంబులింగేశ్వర స్వామి ఆలయంలో వరుణ యాగం చేయగా వర్షాలు కురిశాయని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం పది మంది దేవతలను ఆవాహన చేస్తూ, ప్రతిరోజూ ఒక్కో దేవికి సంబంధించిన హోమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిరోజు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు జరిగే ఈ కార్యక్రమాల్లో పట్టణ ప్రజలు, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని చెప్పారు. గత మూడు రోజులుగా హోమాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయని, ఈరోజు భువనేశ్వరి దేవి హోమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పది రూపాల్లో అమ్మవారిని ఆవాహన చేసి, హోమం నిర్వహించి పూర్ణాహుతి చేయడం జరుగుతుందన్నారు. అమ్మవారి పూజ ద్వారా చంద్రబాబు నాయుడుకి మంచి జరగాలని ఆశిస్తూ, రాయదుర్గం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబం తరపున ఈ కార్యక్రమాన్ని అత్యంత పవిత్రంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలియజేశారు.

## భానుడి భగభగ... ఒంటిమిట్టలో 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

విశాఖపట్నం (చైతన్యరథం): ఏపీలో భానుడు భగభగలాడుతున్నాడు. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత మరింత పెరుగుతుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్టలో మంగళవారం 45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు వెల్లడించారు. 262 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపారు. కర్నూలు జిల్లా లద్దగిరి, నంద్యాల జిల్లా సంజామలలో 44.2, తిరుపతి జిల్లా వరదయ్యపాలెంలో 43.8, మార్కాపురం జిల్లా అనుమలపల్లిలో 43, నెల్లూరు జిల్లా కొమ్మిపాడులో 43, అనంతపురం జిల్లా రాయదుర్గంలో 42.8, పల్నాడు జిల్లా దుర్గిలో 42.8, శ్రీసత్యసాయి జిల్లా తలుపులలో 42.8, అన్నమయ్య జిల్లా కంభంవారిపల్లెలో 42.6, ప్రకాశం జిల్లా కొప్పరపాడులో 42, కృష్ణా జిల్లా కంకిపాడులో 41.1, చిత్తూరు జిల్లా నగరిలో 41 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చెప్పారు. బుధవారం రాయలసీమ, కోస్తా జిల్లాల్లో 42-44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. అదే విధంగా శ్రీకాకుళం జిల్లాలో 4 మండలాలు, విజయనగరం 19, పార్వతీపురం మన్యం 14, పోలవరం 4, అనకాపల్లి 2, కాకినాడ, తూర్పుగోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఒక్కో మండలంలో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు.




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ విభాగం చిన్న పిల్లల కోసం కాలేజ్ విల్లెలోని ఎవాన్స్‌బర్గ్ స్టేట్ పార్క్‌లో ఈస్టర్ ఎగ్ హంట్ నిర్వహించింది. తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి మద్దతుతో తానా మిడ్-అట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి ఫణి కంతేటి, బెనిఫిట్ కో-ఆర్డినేటర్ వెంకట్ సింగు సమన్వయంతో విజయవంతంగా జరిగింది.



# గోల్డెన్ ఎగ్ హంట్

**'తానా' మిడ్ అట్లాంటిక్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహణ**

**కేరింతలతో తెలుగు చిన్నారుల సందడి**



**ఎవాన్స్‌బర్గ్:** ఈస్టర్ ఎగ్ హంట్‌లో భాగంగా రంగురంగుల గుడ్లు, ప్రత్యేక 'గోల్డెన్ ఎగ్స్' కోసం పిల్లలు ఎంతో ఉత్సాహంగా వెతికారు. వారి నవ్వులు, కేరింతలు వేడుకల్లో అసలైన పండుగ వాతావరణాన్ని తలపింపజేసింది. ఈ కార్యక్రమానికి వచ్చిన పిల్లలందరికీ పిజ్జా వడ్డించారు. ఇది వేడుకలో మరింత ఉత్సాహాన్ని నింపింది.

ఈవెంట్ కో-ఆర్డినేటర్లు దీప్తి కోకా, భవాని మామిడి అద్భుతమైన ప్రణాళికతో ఈ ఆటలను నిర్వహించి కార్యక్రమం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారు. వీరు పెద్దలకు, పిల్లలకు నిర్వహించిన ఆటలు అందరినీ అలరించాయి.

మిడ్-అట్లాంటిక్ బాయ్స్, గర్ల్స్ క్లబ్ అందించిన సహకారం మరువలేనిది. ఫుడ్ స్టాల్స్, నిధుల సేకరణ కోసం ఆటలను నిర్వహించడంలో వీరి ఉత్సాహం, టీమ్ వర్క్ ప్రశంసనీయమని 'తానా' నాయకులు అన్నారు.

వాలంటీర్లు, పాల్గొనేవారి చెక్-ఇన్, చెక్-అవుట్ ప్రక్రియను సురేష్ యలమంచి ఎంతో సులభతరం చేశారు. ఎంసీగా తన వ్యాఖ్యానంతో అందరినీ ఉత్తేజపరిచారు. విశ్వనాథ్ కోగంటి ఈ వేడుకలోని మధుర క్షణాలను తన కెమెరాలో ఎంతో చక్కగా బంధించారు.

తానా ఈస్టర్ బన్నీతో పిల్లలు ఫొటోలు దిగుతూ ఆడుకుంటూ గడిపిన సమయం కుటుంబాలకు తీపి జ్ఞాపకాలను మిగిల్చింది. కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లందరికీ వారి నిరంతర కృషికి గుర్తింపుగా 'వాలంటీర్ అవర్ సర్టిఫికెట్లు' అందజేశారు.

బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమాలు కేవలం ఆనందాన్ని ఇవ్వడమే కాకుండా, సమాజంతో మన సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయి. ఈ కార్యక్రమాన్ని ఇంతటి ఘన విజయం చేసిన తానా ఫిలడెల్ఫియా టీమ్‌కు, వాలంటీర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. సేవ, సంతోషం, సంఘీభావంతో మనం కలిసి ముందుకు సాగుదామని ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు.

చివరగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినవారందరికీ 'తానా' నాయకులు ధన్యవాదాలు తెలిపారు.







# న్యూజెర్సీలో ఘంటసాల సంగీత విభావరి

**ఈ నెల 22 నుంచి శిక్షణ తరగతులు**

**న్యూజెర్సీ:** న్యూజెర్సీలోని తెలుగు కళా సమితి (TFAS) ఆధ్వర్యంలో అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు పాటలు, పద్యాలపై ఘంటసాల స్వర పరిశోధకుడు, "స్వర సామ్రాట్" డాక్టర్ టి.శరత్‌చంద్ర ప్రత్యేక శిక్షణ తరగతులు (వర్క్‌షాప్) నిర్వహించనున్నారు. ఈ నెల 22 నుంచి 27వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం ఆరు గంటలకు శ్రీ గంగాధర్ దేశు నివాసం, 11 ఆర్లింగ్టన్ కోర్ట్, వారెన్, న్యూజెర్సీ 07059లో శిక్షణ ఇస్తారు.

పిల్లలు, పెద్దలు ఎవరైనా పాల్గొనవచ్చు. రిజిస్ట్రేషన్ ఫీజు $100. ఆసక్తి ఉన్నవారు https://tinyurl.com/2026TFASGhantasala ద్వారా నమోదు చేసుకోవచ్చు. శిక్షణ పొందిన వారికి మే 3న జరిగే ఉగాది వేడుకల్లో ప్రదర్శన ఇచ్చే అవకాశం ఉంటుంది. మరింత సమాచారం కోసం వరలక్ష్మి శ్రీనివాస్ (774-288-9365), ప్రసాద్ పూటుకూరు (732-789-0272)లను సంప్రదించగలరు. శరత్‌చంద్రను +91 95422 44456 (వాట్సాప్ ద్వారా) కూడా సంప్రదించవచ్చు.

TFAS బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (2024-2026) సభ్యులు మధు అన్న, లోకేందర్ గిరకల, అరుంధతి శకెల్లి, వెంకట సత్య తాతా, శేష గిరిరావు కంభంమెట్టు, వరలక్ష్మి రాధాకృష్ణ, వాణి కునిశెట్టి, లతాదేవి మడిశెట్టి, ప్రసాద్ పూటుకూరు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# విశ్వనగరంగా అమరావతి

**చంద్రబాబు విజన్‌కు ప్రవాసాంధ్రుల జేజేలు... ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో మిడిల్‌టౌన్‌లో సంబరాలు**




**మిడిల్‌టౌన్, డెలావేర్:** ఆంధ్రుల కలల రాజధాని అయిన అమరావతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరిస్తూ గెజిట్ విడుదల చేసిన సందర్భంగా అమెరికాలోని డెలావేర్ రాష్ట్రంలో సంబరాలు అంబరాన్నంటాయి. ఎన్ఆర్ఐ టీడీపీ యూఎస్ఏ విల్మింగ్టన్, డెలావేర్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో మిడిల్‌టౌన్‌లో విజయోత్సవం ఉత్సాహంగా జరిగింది.

శాతవాహనుల కాలం నాటి వైభవం మళ్లీ అమరావతికి దక్కడం శుభపరిణామమని, ఇది భవిష్యత్తులో ప్రపంచ స్థాయి నగరంగా ఎదిగి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ప్రగతికి ఇంజన్‌లా మారుతుందని ప్రవాసాంధ్రులు ఆకాంక్షించారు. రాజధాని సాధనలో అలుపెరుగని కృషి చేసిన ముఖ్యమంత్రి, దార్శనికుడు నారా చంద్రబాబునాయుడికి, యువ నేత, మంత్రి నారా లోకేష్‌కి ప్రవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి సమక్షంలో కేక్ కట్ చేసి విజయోత్సవం జరుపుకున్నారు. సిటీ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ పొన్నగంటి, ఉపాధ్యక్షులు శ్రీధర్ బాబు ఆలూరు, శ్రీకాంత్ గూడూరు, హరిబాబు తూబాటి, కిషోర్ కూకలగుంట్ల, సందీప్ వెంపరాల సమన్వయకర్తలుగా వ్యవహరించి దిగ్విజయం చేశారు. పెన్సిల్వేనియా ఎన్ఆర్ఐ టీడీపీ నేతలు రాధాకృష్ణ మూల్పూరి, మురళి పమిడిముక్కల మిత్ర బృందం ఈ వేడుకకు మద్దతుగా విచ్చేశారు. ప్రముఖులు మధు చుండూరు, గంగాధర్ గుత్తా, సంగమేశ్వరరావు పంచమర్తి, జ్యోతిష్ నాయుడు, కళ్యాణ్ నవాన, సందీప్ మిత్ర బృందం పాల్గొన్నారు.

కుమారి ఆరాధ్య చౌదరి వెంపరాల, కుమారి ప్రియానా నవాన నృత్య ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ అలరించాయి. వారాంతంలో తీరిక లేని పనులను పక్కనపెట్టి కుటుంబ సమేతంగా తరలివచ్చిన ప్రవాసాంధ్రులందరికీ ఎన్ఆర్ఐ టీడీపీ విల్మింగ్టన్ కమిటీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసింది.





# న్యూయార్క్‌లో 18న ఉగాది వేడుకలు

**న్యూయార్క్:** అమెరికాలోని తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘం (TLCA), న్యూయార్క్-న్యూజెర్సీ-కనెక్టికట్ విభాగాల ఆధ్వర్యంలో 'పరాభవ నామ సంవత్సర' ఉగాది, శ్రీరామనవమి వేడుకలను వైభవంగా నిర్వహించనుంది. ప్రముఖ భారతీయ సినీ గేయ రచయిత, గాయకుడు, ఆస్కార్ అవార్డు విజేత చంద్రబోస్ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. తెలుగు ఇండియన్ ఐడల్ ఫైనలిస్ట్ మనోజ్ఞ బెల్లంకొండ, ఈటీవీ పాడుత తీయగా విజేత అర్జున్ అడపల్లి తమ గాత్రంతో శ్రోతలను అలరించనున్నారు. శ్రావంతి ప్రతిపాటి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తారు.

తేదీ: ఏప్రిల్ 18 (శనివారం), సమయం: మధ్యాహ్నం రెండు గంటల నుంచి

వేదిక: ది హిందూ టెంపుల్ సొసైటీ ఆఫ్ నార్త్ అమెరికా, ఫ్లషింగ్, న్యూయార్క్

ప్రవేశ విరాళం: $20 (Donation)

కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు, టాలీవుడ్ సినీ గీతాల వినోదంతో పాటు తెలుగు సావనీర్ ఆవిష్కరణ జరుగుతుంది. మద్దిపట్ల ఫౌండేషన్ ప్రత్యేక రాఫిల్స్ నిర్వహించనుంది. అతిథులందరికీ రుచికరమైన విందు భోజనం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని TLCA అధ్యక్షుడు సుమంత్ రామ్ సెట్టి నేతృత్వంలోని కార్యవర్గ బృందం తెలుగు వారందరినీ సాదరంగా ఆహ్వానిస్తోంది. మరిన్ని వివరాలకు www.tlca.com వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

# లోక్‌సభ స్థానాలు 850కి పెంపు

- పునర్విభజన బిల్లుకు రంగం సిద్ధం
- రేపు పార్లమెంటులో పెట్టనున్నట్లు వార్తలు



లోక్‌సభ సభ్యుల సంఖ్యను 543 నుంచి 850కి పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ మేరకు నియోజకవర్గాల పునర్వి భజన, మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఈ నెల 16న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుంది. వివిధ రాష్ట్రాల లోక్‌సభ సీట్లను 815కు, కేంద్ర పాలిత ప్రాంతాల సీట్లను 35కు పెంచబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. దీంతో మొత్తం సీట్ల సంఖ్య 543 నుంచి 850కి చేరొచ్చని సమాచారం. ఈ రెండు బిల్లుల గురించి పార్లమెంటరీ వ్యవ హారాల శాఖకు, ఎంపీలకు కేంద్రం సమాచారం ఇచ్చింది. ఆ ప్రతులను వారికి పంపింది. నియోజకవర్గాల పునర్వి భజన గురించి గత రెండు వారాలుగా రాజకీయ వర్గాల్లో జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. ఆ ముసాయిదా చట్ట ప్రతులను మంగళవారం తొలిసారిగా ఎంపీలకు కేంద్రం పంపింది. పార్లమెంటు గురువారం నుంచి మూడు రోజుల పాటు సమావేశమవుతుంది. ఆ సమావేశాల్లోనే ఈ రెండు బిల్లులను కేంద్రం ప్రవేశపెట్టనుంది. లోక్‌సభలో ఈ బిల్లు ఆమోదం పొందిన తర్వాత కేంద్రం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసి సీట్ల పెంపు కార్యక్రమాన్ని పూర్తి చేయనుంది. అన్నీ అనుకున్నట్టు జరిగితే 2029 ఎన్నికల్లో 850 ఎంపీ స్థానాలకు ఎలక్షన్స్ జరుగుతాయి. కాగా, అన్ని రాష్ట్రాలకు సగటున లోక్‌సభ, అసెంబ్లీ సీట్లను 50 శాతం పెంచాలని కేంద్రం భావిస్తున్నట్టు సమాచారం. దీని వల్ల అన్ని రాష్ట్రాలకూ ఇప్పుడున్న రాజకీయ ప్రాతినిధ్యం యథా తథంగా కొనసాగే అవకాశం ఉంటుంది. మరి బిల్లు పెడితే ఆమోదం లభిస్తుందో లేదో చూడాలి.

## జాతీయ రహదారులపై కొత్త ఫీజు విధానం

**- ఓవర్ లోడుతో వెళితే భారీ జరిమానాకు నిర్ణయం**



జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలకు విధించే జరిమానాలను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సవరించింది. జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలకు భారీ జరిమానా విధించ బోతున్నట్టు తెలిపింది. ఈ నిబంధనలు ఏప్రిల్ 15వ తేదీ నుంచి అమల్లోకి రాబోతున్నాయి. వాహనానికి అనుమతిం చిన బరువు కంటే అదనంగా ఉన్న భారాన్ని బట్టి జరిమానా వసూలు చేస్తారు. అనుమతించిన దాని కంటే పది శాతం ఓవర్‌లోడ్ ఉంటే జరిమానా ఉండదు. 10 నుంచి 40 శాతం వరకు ఓవర్‌లోడ్ ఉంటే సాధారణ టోల్ రుసుము కంటే రెండు రెట్లు అధికంగా వసూలు చేస్తారు. 40 శాతం కంటే ఎక్కువ ఓవర్‌లోడ్‌తో వెళితే నాలుగు రెట్లు అదనంగా టోల్ రుసుము విధిస్తారు. ఓవర్‌లోడ్‌కు విధించే జరిమానాను ఫాస్టాగ్ ద్వారానే చెల్లించాల్సి ఉంటుంది. ఓవర్ లోడ్ ఎంత ఉందో లెక్కేసే యంత్రాలు టోల్‌ప్లాజా వద్ద ఉంటాయి. ఒకవేళ టోల్‌ప్లాజా వద్ద బరువు కొలిచే ఏర్పాటు లేకపోతే ఎలాంటి జరిమానా చెల్లించాల్సిన అవసరం ఉండదు.

## ఛత్తీస్‌గఢ్‌లో పవర్‌ప్లాంటులో భారీ పేలుడు

**-10 మంది కార్మికుల మృతి**



ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సక్తి జిల్లాలోని వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలడంతో 10 మంది కార్మికులు మృతిచెందగా, సుమారు 40 మంది గాయప డ్డారు. ఈ ఘటన బాయిలర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో జరిగినట్లు అధికారులు అను మానిస్తున్నారు. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సంఘటన సమయంలో అక్కడ పనిచేస్తున్న కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై అధికారులు విచారణ ప్రారంభిం చారు. ప్రమాదానికి గల అసలు కారణాలు ఏమిటి అనే దానిపై పరిశీలన కొనసాగుతోంది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం మరోసారి పారిశ్రామిక భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. భారీ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

## మహిళా రిజర్వేషన్‌తో కొత్త యుగం

- నారీ శక్తికి ప్రధాని నరేంద్ర మోదీ లేఖ



ఢిల్లీ: భారత నారీ శక్తికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగ లేఖ రాశారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ల కలను సాకారం చేశామని ప్రకటించారు. శాసనసభలు, పార్లమెంటులో మహిళల భాగస్వామ్యం దేశ భవిష్యత్తును మారుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నారీ శక్తి వందన్ అధినియం బిల్లు చట్టం మాత్రమే కాదని, దేశ నిర్మాణంలో మహిళలకు లభించిన గౌరవమని వెల్లడించారు. మహిళల అభివృద్ధి నుంచి 'మహిళల నేతృత్వంలోని అభివృద్ధి' దిశగా భారత్ అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. దేశం 'వికసిత్ భారత్'గా మారడంలో మహిళల పాత్ర కీలకమని అన్నారు. ఈ చారిత్రక మార్పును స్వాగతిస్తున్న భారత నారీ శక్తికి ప్రధాని హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మహిళా బిల్లు చట్టం అమలు చేసేందుకు తమ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## బిహార నూతన సీఎంగా సమ్రాట్ చౌధరి

**-20 ఏళ్ల తర్వాత బీజేపీకి చెందిన నేతను వరించిన పదవి**



బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపిక య్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్‌కుమార్ కాసేపటి క్రితమే రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత పదవిని అధిరోహించనున్న తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌధరీ నిలిచారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహా కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహా వర్గమే అతి పెద్దది. ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహా కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా ప్రకటించాలని షరతు విధించినట్టు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్టు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు. కాగా, బిహార్ కొత్త సీఎం అయిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి. ఆయన మొదట ఆర్జేడీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తర్వాత జేడీ (యు)లో చేరారు. ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నాయకు డిగా ఎదిగారు. ఈ రకంగా ఆయనకు బిహార్‌లోని మూడు ప్రధాన పార్టీల్లో పనిచేసిన అనుభవం ఉంది. కాగా, ఏప్రిల్ 15వ తేదీన బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## కార్మికులకు వేతనాన్ని పెంచిన యూపీ ప్రభుత్వం

యూపీ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. వివిధ కేటగిరీల కార్మికుల కనీస వేతనాలను రూ.3 వేల వరకూ పెంచుతున్నట్టు ప్రకటించింది. గౌతమ్ బుద్ధ నగర్, ఘూజియాబాద్‌లోని నైపుణ్యాలు లేని (అన్‌స్కిల్డ్) కార్మికుల నెలవారీ వేతనాలు రూ.11,313 నుంచి రూ.13,690కి పెరిగాయి. సెమీ స్కిల్డ్ వర్కర్ల కనీసం వేతనం రూ.15,059, స్కిల్డ్ వర్కర్ వేతనం రూ.16,306కు పెరిగింది. ఏప్రిల్ 1 నుంచే వీటిని అమలు చేస్తున్నట్టు ప్రభుత్వం పేర్కొంది. ఇక మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతాల్లో అన్‌స్కిల్డ్ వర్కర్లు నెలవారీ వేతం రూ.13,006గా, సెమీ స్కిల్డ్ వర్కర్ల వేతం రూ.14,306గా, స్కిల్డ్ వర్కర్ నెలవారీ వేతనం రూ.16,025గా ప్రభుత్వం నిర్ణయించింది. ఇతర జిల్లాల్లో అన్‌స్కిల్డ్ వర్కర్ల కనీస వేతనం రూ.12,356, సెమీస్కిల్డ్ వర్కర్ల వేతనం రూ.13,591, స్కిల్డ్ వర్కర్ల వేతనం రూ.15,224గా ప్రకటించింది. ఇది మధ్యంతర నిర్ణయమని, త్వరలో పూర్తిస్థాయి సమీక్ష నిర్వహిస్తామని కూడా అధికారులు పేర్కొన్నారు. కార్మికుల నిరసనల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

చైతన్యరథం

# మీతో రక్షణ ఒప్పందం రద్దు

## ఇజ్రాయెల్‌కు షాకిచ్చిన ఇటలీ ప్రధాని



ఇరాన్, లెబనాన్లతో యుద్ధంలో మునిగివున్న ఇజ్రాయెల్‌కు ఇటలీ షాకిచ్చింది. ఆ దేశంతో కుదుర్చుకున్న రక్షణ ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్టు ప్రకటించింది. ఈమేరకు ఇటలీ ప్రధాని జార్జియా మెలోని మంగళవారం ప్రకటన చేశారు. "ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకుని ఇజ్రాయెల్‌తో కుదుర్చుకున్న రక్షణ ఒప్పందం పొడిగింపును రద్దు చేసుకుంటూ ఇటలీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది" అని జార్జియా మెలోని వెరోనాలో జరిగిన కార్యక్రమంలో ప్రకటించారు. ఇజ్రాయెల్– ఇటలీ మధ్య రక్షణకు సంబంధించి సైనిక పరికరాలు, సాంకేతిక సహకారం అందించే విషయంలో ఒప్పందం ఉంది. అయితే, ఈ రక్షణ ఒప్పందం ఇప్పటికిప్పుడు రద్దు కాదు. ఒప్పంద కాలపరిమితి ముగిసిన తర్వాత పొడిగింపు జరగాలి. ఈ పొడిగింపునే ఇటలీ రద్దు చేసుకుంటూ నిర్ణయం తీసుకుంది. ఈ ఒప్పందాన్ని మళ్లీ కొనసాగించాలంటే అప్పటి పరిస్థితుల్ని బట్టి ఇటలీ ప్రభుత్వం సమీక్షించి నిర్ణయం తీసుకుంటుంది. రెండు దేశాల మధ్య 2006లో ఈ ఒప్పందం కుదిరింది. ఇది ప్రతి ఐదేళ్లకోసారి సమీక్షించి పొడిగించుకుంటూ వస్తున్నారు. ఈసారి మాత్రం ఒప్పందాన్ని రద్దు చేసుకోబోతుంది ఇటలీ. ఇరాన్‌తో యుద్ధానికి సంబంధించి ఈ ప్రాంతంలో స్థిరత్వం, శాంతి కోసం అన్నిరకాల సంప్రదింపులు జరపాలని జార్జియా మెలోని కోరుతున్నారు. హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు ప్రయత్నించాలని ఆమె సూచించారు. హర్మూజ్ జలసంధి తమకు కూడా చాలా ముఖ్యమని, చమురుతోపాటు ఎరువుల రవాణాకు కూడా ఎంతో కీలకమని మెలోని వ్యాఖ్యానించారు. ఇరాన్‌తో ఇటీవల అమెరికా జరిపిన చర్చలు విఫలమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రెండో దశ చర్చలకు ఇరు దేశాలు సిద్ధమవుతున్నాయి. ఈనెల 16న మరోసారి చర్చలు జరిగే అవకాశం ఉంది. దీనికోసం ఇంకా వేదిక ఖరారు కాలేదు.



## ప్రమాదకరం.. బాధ్యతా రాహిత్యం

**- అమెరికా చర్యను తప్పుబట్టిన చైనా..**

హోర్మూజ్ జలసంధిని అమెరికా దిగ్బంధించిన విషయం తెలిసిందే. దీనిపై చైనా స్పందించింది. ఇరానీ నౌకాశ్రయాలను మూసివేయడం ప్రమాదకరమని, బాధ్యతారాహితం అవుతుందని పేర్కొన్నది. నౌకలను అడ్డుకోవడంవల్ల పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతాయని చైనా విదేశాంగ కార్యాలయ ప్రతినిధి గూవో జియాకున్ అన్నారు. రెండువర్గాలు తాత్కాలిక కాల్పుల విరమణకు అంగీకరించాయని, జలసంధివద్ద అమెరికా తన బలగాల సంఖ్యను పెంచుతోందని, టార్గెట్ చేసి నౌకలను బ్లాక్ చేస్తున్నదని, దీంతో సమస్య మరింత జఠిలమయ్యే అవకాశం ఉన్నట్టు జియాకున్ అన్నారు. సీజ్‌ఫైర్‌ను గౌరవించాలని అన్ని దేశాలను చైనా కోరింది. చర్చలకు కట్టుబడి ఉండాలని చెప్పింది. ప్రాంతీయ ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఆచరణాత్మక అడుగులు వేయాలని గూవో తెలిపారు. మరోవైపు మంగళవారం అమెరికా అనుమతితో ఓ చైనీస్ ట్యాంకర్ హోర్మూజ్ జలసంధి దాటింది. ద రిచ్ స్టారీ అనే నౌక ఆ జలసంధి దాటినట్టు తెలుస్తోంది. మెరైన్ ట్రాఫిక్ అండ్ కెప్లెర్ డేటా ఆధారంగా ఈ విషయాన్ని తెలిపారు. ఆ ట్యాంకర్ షాంఘై జువాన్‌రన్ షిప్పింగ్ కంపెనీకి చెందినది. మీడియం రేంజ్ ట్యాంకర్ ఇది. దీంట్లో రెండున్నర లక్షల బ్యారళ్ల ఇంధనం పడుతుంది. పశ్చిమాసియా శాంతి, స్థిరత్వం కోసం నాలుగు సూత్రాల ప్రతిపాదన చేశారు చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్. అబుదాబి ప్రిన్స్ షేక్ ఖాలిద్ బిన్ మొహమ్మద్ బిన్ జయిదాతో బీజింగ్‌లో భేటీ అయిన సందర్భంగా జిన్‌పింగ్ ఆ నాలుగు పాయింట్ల గురించి చెప్పారు. శాంతియుత సహజీవనం, జాతీయ సార్వభౌమత్వం, అంతర్జాతీయ చట్టాలు, అభివృద్ధి–భద్రత సహకారానికి కట్టుబడి ఉండాలని జిన్‌పింగ్ తెలిపారు.

## యురేనియర్ శుద్ధీకరణపై ఐదేళ్ల బ్రేక్

**- అమెరికాకు ఇరాన్ క్లియర్**



శుద్ధీకరించిన యురేనియం అంశంలో ఇరాన్ క్లారిటీతో ఉన్నది. రాబోయే 20 ఏళ్ల వరకు యురేనియం శుద్ధీకరణ నిలిపివేయాలని అమెరికా ఇటీవల కోరింది. ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చల సమయంలో ఇరాన్‌పై ఆ ఆంక్షలు పెట్టింది. కానీ సోమవారం అధికారికంగా ఇరాన్ తన నిర్ణయాన్ని వెల్లడించినట్లు తెలుస్తోంది. కేవలం అయిదేళ్ల వరకు మాత్రమే యురేనియం శుద్ధీకరణ నిలిపివేసేందుకు సుముఖంగా ఉన్నట్టు ఇరాన్ పేర్కొన్నది. దీనికి సంబంధించిన కథనాన్ని న్యూయార్క్ టైమ్స్ ప్రచురించింది. ఓ అమెరికా అధికారితోపాటు ఇద్దరు ఇరానీ అధికారులు ఆ రిపోర్టుపై స్పందించారు. ఇరాన్ చేసిన ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తిరస్కరించినట్టు తెలుస్తోంది. శుద్ధీకరించిన యురేనియం అంశంలో అమెరికా చేస్తున్న రిక్వెస్ట్‌లను కూడా ఇరాన్ తిరస్కరిస్తున్నది. ఈ అంశంపైనే మొదటి దఫా చర్చలు స్తంభించిపోయినట్టు తెలిసింది. తమవద్ద ఉన్న యురేనియం గాఢతను తగ్గిస్తామని ఇరాన్ పేర్కొన్నట్టు రిపోర్టులో తెలిపారు. యురేనియంను పలుచన చేసిన తర్వాత మళ్లీ అవసరాన్ని బట్టి అణ్వాయుధానికి తగినట్లు శుద్ధీకరించుకుంటామని ఇరాన్ పేర్కొన్నట్లు తెలుస్తోంది.

మరోవైపు యురేనియం అంశంలో రష్యా ఆసక్తిగా ఉన్నది. ఇరాన్ వద్ద ఉన్న శుద్ధీకరించిన యురేనియంను తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్టు రష్యా తెలిపింది. దీనిపై క్రెమ్లిన్ సోమవారం ప్రకటన చేసింది. యురేనియం అంశంలో అమెరికాతో డీల్‌పై ఎదురుచూస్తున్నట్టు రష్యా చెప్పింది. అమెరికాతోపాటు ప్రాంతీయ దేశాలతో ఈ అంశంపై పుతిన్ ప్రతిపాదన చేసినట్టు తెలుస్తోంది. తాము ఇచ్చిన ఆఫర్ ఇంకా టేబుల్‌పైనే ఉన్నట్లు రష్యా చెబుతోంది. కానీ దాన్ని ఎవరూ ఆమోదించలేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ తెలిపారు. అమెరికా, ఇరాన్ మధ్య చర్చల్లో యురేనియం నిల్వల అంశమే కీలకంగా మారింది. ఇరాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్టు రష్యా పేర్కొన్నది.

## పరువు పోగొట్టుకున్న పాక్

**- చర్చల హోటల్ బిల్లు కట్టడానికి తంటాలు...**




అమెరికా–ఇరాన్ మధ్య చర్చలకు మధ్యవర్తిత్వం వహించిన పాకిస్థాన్ ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచింది. ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతోన్న ఆ దేశం.. చర్చల ఫలితంతో సంబంధం లేకుండా ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. దీనికి సంబంధించిన మీడియా కథనాల ప్రకారం.. పశ్చిమాసియా ఘర్షణలకు ముగింపు పలికి అంతర్జాతీయంగా ఖ్యాతి తెచ్చుకోవాలని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం భావిస్తోంది. అందుకోసం అమెరికా–ఇరాన్ మధ్య శాంతి చర్చలకు ఆతిథ్యమిచ్చింది. అందుకు ఇస్లామాబాద్‌లోని సెరెనా హోటల్ వేదికైంది. అటు యూఎస్.. ఇటు ఇరాన్‌నుంచి భారీ సంఖ్యలో ప్రతినిధులు వచ్చారు. చర్చల్లో ఎలాంటి ఫలితం రాలేదు కానీ.. హోటల్ బిల్లులు మాత్రం మోగిపోయాయని నిఘావర్గాలను పేర్కొంటూ కథనాలు వచ్చాయి. ఆ బిల్లుల్ని పాక్ ప్రభుత్వం చెల్లించలేదట. సమస్యను పరిష్కరించేందుకు హోటల్ యజమాని రంగంలోకి దిగాల్సి వచ్చిందని రాసుకొచ్చాయి. రెండు దేశాలకు ఆతిథ్యం ఇచ్చినప్పుడు వచ్చే రొటీన్ ఖర్చులు కూడా చెల్లించడంలో పాక్ విఫలమైందని పేర్కొన్నాయి. పాక్ దౌత్య ఆశయాలకు, అంతర్గతంగా నెలకొన్న ఆర్థిక అస్థిరతలకు మధ్య ఎంతో దూరముందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం పాకిస్థాన్ ఆర్థిక సమస్యల నుంచి తాత్కాలికంగా గట్టెక్కేందుకు అంతర్జాతీయ ద్రవ్యనిధిని ఆశ్రయించిన సంగతి తెలిసిందే. మరోవైపు ద్రవ్యోల్బణం ఏడునుంచి తొమ్మిది శాతం మధ్య ఉంది. ఈ సమస్యల మధ్య మరోదఫా యూఎస్–ఇరాన్ మధ్య చర్చలు జరగనున్నాయి. ఏప్రిల్ 21తో రెండువారాల విరమణ ముగియనుంది. ఈలోపే ఆ చర్చలు ఉండొచ్చని తెలుస్తోంది.

## అస్ట్రేలియాకు మహిళా ఆర్మీ చీఫ్



ఆస్ట్రేలియా కొత్త చరిత్ర లిఖించనున్నది. తొలిసారి ఓ మహిళ ఆ దేశ ఆర్మీకి చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. సుసాన్ కోయిలీని ఆర్మీ చీఫ్‌గా నియమించారు. ఆస్ట్రేలియా సర్కారు ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. 125 ఏళ్ల ఆసీస్ చరిత్రలో.. ఆర్మీకి తొలిసారి ఓ మహిళ అత్యున్నత పదవిలో కొనసాగనున్నది. జూలైలో ఆమె బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం సుసాన్ కొయిలీ లెఫ్టినెంట్ జనరల్‌గా ఉన్నారు. లెఫ్టినెంట్ జనరల్ సైమన్ స్టువార్ట్ స్థానంలో ఆమె తన కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. 1987లో ఆర్మీ రిజర్వ్‌లో ఆమె ఉద్యోగంలో చేరారు. కమాండ్ పాత్రలో ఆమె ఎన్నో మిషన్స్ చేపట్టారు. ఆఫ్ఘనిస్తాన్, పశ్చిమాసియాలో ఆమె విధులు నిర్వర్తించారు. కొత్త మిలిటరీ చీఫ్‌పై ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రకటన చేశారు. ఇది చరిత్రాత్మక సందర్భం అవుతుందని రక్షణ మంత్రి రిచర్డ్ మార్ల్స్ పేర్కొన్నారు.



## పశ్చిమాసియా సంక్షోభం: భారత్‌లో లక్షలమంది పేదరికంలోకి..

పశ్చిమాసియాలో సంక్షోభం నేపథ్యంలో.. ఇప్పటికే చమురు ధరలు మండిపోతున్నాయి. పలు దేశాల్లో నిత్యావసర సరకుల ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయి. ఈ సంక్షోభం భారత్‌పైనా తీవ్ర ప్రభావం చూపనుందని తాజాగా ఐక్యరాజ్యసమితి పేర్కొంది. యుద్ధం కారణంగా దేశంలోని 25 లక్షలమంది ప్రజలు పేదరికంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని పేర్కొంది. 'పశ్చిమాసియాలో సైనిక ఉద్రిక్తతలు.. ఆసియా, పసిఫిక్‌లో మానవ అభివృద్ధిపై ప్రభావాలు' అనే పేరుతో యూఎన్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఓ నివేదికను రూపొందించింది. దీని ప్రకారం.. ఈ యుద్ధం ఆసియా, పసఫిక్ అంతటా అభివృద్ధిని తగ్గిస్తుందని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా 88 లక్షలమంది ప్రజలు పేదరికంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని అంచనా వేసింది. చైనాలో కూడా దీని ప్రభావం అధికంగానే ఉండవచ్చని పేర్కొంది. ఇక, పెరిగిన ఇంధన ధరలు, రవాణా, ముడిసరకుల ఖర్చులు కుటుంబాల కొనుగోలు శక్తిని దెబ్బతీస్తాయని తెలిపింది. ఆహార సంబంధిత సమస్యలు పెరుగుతాయని, ప్రభుత్వ బడ్జెట్లపై భారం పడుతుందని, జీవనోపాధిని బలహీనపరుస్తుందని వెల్లడించింది. భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్, ఫిలిప్పీన్స్‌లో సహా అనేక దేశాల్లో ఆహార భద్రత ఒత్తిళ్లు తీవ్రమవుతాయని పేర్కొంది. ఈ సంఘర్షణ సుదీర్ఘకాలం కొనసాగితే భారత్‌లో యూరియా నిల్వలు తగ్గిపోయి.. రైతులపై తీవ్ర ప్రభావం పడుతుందని వెల్లడించింది. హర్మూజ్ జలసంధి పరిసరాల్లో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా.. భారత్‌లో వైద్య పరికరాలకు సంబంధించిన ముడిపదార్థాల ధరలు సుమారు 50 శాతం పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది. ఔషధాల టోకు ధరలు ఇప్పటికే

# ఆర్ఆర్‌తో మ్యాచ్‌లో వీరే హీరోలు



- ఆ ఒక్క మాటతోనే వికెట్లు తీశారు
- సన్ రైజర్స్ బౌలింగ్ కోచ్ వరుణ్ ఆరోన్
- హింగే, హుస్సేన్‌పై ప్రశంసల జల్లు

ప్రస్తుతం సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ పేసర్లు ప్రఫుల్ హింగే, సకిబ్ హుస్సేన్ పేర్లు మార్మోగుతున్నాయి. రాజస్థాన్ రాయల్స్‌తో ఒక్క మ్యాచ్ వీరిద్దరి స్వరూపాన్నే మార్చేసింది. తమ బౌలింగ్ దళం పటిష్ఠంగా లేదని బాధపడుతున్న ఆరెంజ్ అభిమా నులకు హింగే, హుస్సేన్ రూపంలో మెరుపులాంటి కుర్రాళ్లు దొరికారు. వీరిద్దరిపై ఆ జట్టు బౌలింగ్ కోచ్ వరుణ్ ఆరోన్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ యువ బౌలర్లు వచ్చిన నేపథ్యం చూస్తే.. వారు సాధించినది చాలా గొప్ప విషయమని కొనియాడా డు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన సన్ రైజర్స్ నయా పేసర్లు ప్రఫుల్ హింగే (4/34), సాకిబ్ హుస్సేన్(4/24) అద్భుత ప్రదర్శనతో ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా ప్రఫుల్ హింగే.. రాజస్థాన్ ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే మూడు వికెట్లు తీసి సరికొత్త చరిత్రను లిఖించాడు. సాకిబ్ హుస్సేన్ కూడా నాలుగు వికెట్లతో రాజస్థాన్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న వరుణ్ ఆరోన్ ఈ కుర్రాళ్లను ప్రశంసిం చాడు. ఈ యువ పేసర్లతో తాను రచించిన బౌలింగ్ వ్యూహం గురించి వివరించాడు. 'ఫలితం గురించి ఆలోచించకుండా అరంగేట్ర మ్యాచ్‌ను ఆస్వాదించాలని కుర్రాళ్లకు చెప్పాను. ఆ మాట బాగా పనిచేసింది. ఏ ఫార్మాట్‌లోనైనా మీరు ఒక్కసారే అరంగేట్రం చేస్తారు. అందుకే ఈ ఆటను పూర్తిగా ఆస్వాదించండి. ఒకవేళ మీరు ఈ ఆటను ఆస్వాదించకపోతే నాకు చాలా కోపం వస్తుందని చెప్పాను. వారు నిజంగానే ఆటను ఆస్వాదించారు. హింగే, హుస్సేన్ బౌలింగ్‌ను నేను కూడా ఎంజాయ్ చేశాను' అని ఆరోన్ తెలిపాడు. 'వైభవ్ సూర్యవంశీని తొలి బంతికే ఔట్ చేస్తానని ప్రఫుల్ హింగే నాతో అన్నాడు. అన్నట్లుగానే వైభవ్‌ను గోల్డెన్ డకౌట్ చేసి మాట నిలబెట్టుకున్నాడు. అయితే అతడిని ఔట్ చేసేందుకు మేం ప్రత్యేక వ్యూహం రచించాం. 'ఓవర్ ది వికెట్' బౌలింగ్ చేస్తే..కచ్చితంగా వికెట్ తీస్తావని చెప్పాను. చివరకు అనుకున్నదే అయింది. వైభవ్ వికెట్ విషయంలో ప్రఫుల్ చాలా ఆత్మవిశ్వాసంగా ఉన్నాడు. అదే అతనికి విజయాన్ని అందించింది' అని వరుణ్ ఆరోన్ చెప్పుకొచ్చాడు.

## ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్

# సంజు శాంసన్



టీమిండియా బ్యాడ్ లక్ ప్లేయర్ అంటూ ఎన్నో విమర్శలు చేసినా.. ప్రశాంతంగా తన రోజు కోసం ఎదురుచూశాడు స్టార్ బ్యాటర్ సంజు శాంసన్. టీ20 ప్రపంచ కప్ 2026లో అనూహ్యంగా జట్టులోకి వచ్చి అసాధారణ ఇన్నింగ్స్ ఆడాడు. కీలక మ్యాచుల్లో పుంజుకుని జట్టుకు విజయాలను అందించాడు. 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా కూడా నిలిచాడు. తాజాగా ఐసీసీ మార్చి నెలకు సంబంధించి 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డును ప్రకటించింది. తన అద్భుతమైన ప్రదర్శనలతో ఈ అవార్డును కూడా సంజునే గెలుచుకోవడం విశేషం. టీమిండియా టీ20 ప్రపంచ కప్‌ను వరుసగా రెండో సారి గెలుచుకున్న సంగతి తెలిసిందే. టోర్నీలో కీలక సమయాల్లో శాంసన్ ఆడిన ఇన్నింగ్స్ భారత జట్టు విజయానికి పునాది వేశాయి. సూపర్ 8 దశలో వెస్టిండీస్‌పై అమితుమీ తేల్చుకోవాల్సిన మ్యాచ్‌లో సంజు 50 బంతుల్లో 97 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. తన ప్రదర్శన అదృష్టంతో కలిసి రాలేదని నిరూపిస్తూ సెమీ ఫైనల్‌లో ఇంగ్లండ్‌పై 42 బంతుల్లో 89 పరుగులు చేసి మ్యాచ్‌ను టీమిండియా వైపు తిప్పాడు. ఇక ఫైనల్‌లో సౌతాఫ్రికాపై 46 బంతుల్లోనే 89 పరుగులు సాధించి భారత జట్టుకు ఓవరాల్‌గా మూడో టీ20 ప్రపంచ కప్ టైటిల్ అందించాడు. ఈ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డు కోసం పోటీపడ్డ టీమిండియా స్టార్ పేసర్ బుమ్రా, సౌతాఫ్రికా ప్లేయర్ కానూర్‌ను వెనక్కి నెట్టి ఈ గౌరవాన్ని దక్కించుకున్నాడు.

### మహిళల విభాగంలో అమెలియా కెర్

మహిళల విభాగంలో న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ అమెలియా కెర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డు లభించింది. అటు బ్యాట్‌తోనూ, ఇటు బంతితోనూ అద్భుత ప్రదర్శనలు చేస్తూ జట్టుకు విజయాలను అందించిన కెర్‌కు మూడోసారి ఈ అవార్డు దక్కడం విశేషం.

# మా కుర్రాళ్లు ఎంత కసితో ఉన్నారు



ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తొలి ఓటమిని చవిచూసింది. సొంత మైదానంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుతం చేసింది. బ్యాటింగ్ పరంగా బలంగా ఉన్నప్పటికీ బౌలింగ్ విభాగంలో ఎస్ఆర్‌హెచ్ తేలిపోతోందని నిన్నటి వరకు విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. ఎలాంటి అంచనాలే లేకుండా బరిలోకి దిగిన హైదరాబాద్ యువ బౌలర్లు సత్తా చాటారు. అరంగేట్రంలోనే కుర్రాళ్లు ప్రఫుల్ 4, సకిబ్ హుస్సేన్ 4 వికెట్లు తీసి సన్‌రైజర్స్ గెలుపులో కీలక పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో కొత్త కుర్రాళ్ల ప్రదర్శనపై కెప్టెన్ ఇషాన్ కిషన్ ప్రశంసల వర్షం కురిపించాడు.'ఈ విజయంతో మా ఖాతాలో రెండు పాయింట్లు వచ్చి చేరాయి. చాలా సంతోషంగా ఉంది. కేవలం గెలుపు గురించి కాకుండా.. మా యువ బౌలర్ల సత్తా ఏంటో అందరికీ తెలిసింది. వారి నుంచి నేను ఆశించింది నెరవేరింది. స్వేచ్ఛగా ఆడి వారి ప్రణాళికలను సరిగ్గా అమలు చేస్తే చాలు.. ఫలితం సానుకూలంగా వస్తుందని తెలుసు. రాజస్థాన్‌పై అదే చేసి చూపించాం. ఈ ఘనత పూర్తిగా యువ బౌలర్లదే. ఈ ప్రదర్శనతో మా కుర్రాళ్లు ఎంత కసితో ఉన్నారో అర్థమైంది. ప్రాక్టీస్ మ్యాచుల్లోనూ అదరగొట్టారు. ఎప్పుడెప్పుడు ప్రధాన మ్యాచుల్లో ఆడాలనే వారి ఆకలికి ఇది నిదర్శనం. మా బౌలింగ్ కోచ్ వరుణ్ ఆరోన్‌తో కలిసి వారు చాలా కష్టపడ్డారు. ఈ మ్యాచ్‌లో మేం తీసుకున్న నిర్ణయం సరైందేనని నిరూపించారు' అని ఇషాన్ తెలిపాడు.

**అందుకే కీపింగ్ చేయలేదు..**

'నేను వికెట్ కీపింగ్ చేయకపోవడానికి కూడా ఓ కారణముంది. స్టంప్స్ వెనుక ఉండటం వల్ల మిగతా ప్లేయర్లతో మిస్ కమ్యూనికేషన్ అవుతోంది. బౌలర్లతో తరచూ మాట్లాడకపోతే ప్రణాళికలు సరిగ్గా అమలుచేయలేం. అందుకే వేరొకరికి ఆ బాధ్యతలు అప్పగించా. దీంతో బౌలర్లకు చేరువగా ఉండి సూచనలు చేయగలుగుతున్నా. ఫీల్డింగ్‌లో ఏవైనా మార్పులు కావాలంటే చర్చిస్తున్నా. మున్ముందూ ఇదే కొనసాగే అవకాశం లేకపోలేదు' అని ఇషాన్ స్పష్టం చేశాడు. కాగా రాజస్థాన్‌తో మ్యాచ్‌లో సలీల్ అరోరా వికెట్ కీపింగ్ చేసిన సంగతి తెలిసిందే.

# మ్యాచ్‌కు ముందు 3వేలు తర్వాత 3లక్షలు

- ప్రఫుల్ హింగేకు అనూహ్యంగా పెరిగిన ఫాలోవర్స్
- ఎక్కడ లేని ఇమేజ్ తెచ్చి పెట్టిన తొలి ఓవర్



*అరంగేట్ర మ్యాచ్‌లోనే సంచలన ఆటతీరుతో సోషల్ మీడియా స్టార్‌గా మారిపోయాడు ప్రఫుల్ హింగే. సన్ రైజర్స్ హైదరాబాద్ ఎదుర్కొంటున్న బౌలింగ్ సమస్యకు మంచి పరిష్కారం లభిం చిందని ఆరెంజ్ అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. రాజస్థాన్ రాయల్స్‌పై ఒకే ఓవర్‌లో 3 వికెట్లు.. ఓవరాల్‌గా 4 వికెట్ల ప్రదర్శనతో ఘనమైన అరంగేట్రంతో ఆశ్చర్యపరిచాడు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో ఉప్పెన వచ్చింది. యాక్టివ్‌గా ఉండే ప్రఫుల్‌కు ఫాలోవర్ల సంఖ్య లక్షల్లోకి చేరింది. రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్ ముందువరకూ ప్రఫుల్ హింగే ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్య దాదాపు 3 వేలు వరకు ఉంది. ఎప్పుడైతే ఒకే ఓవర్‌లో విధ్వంసకర బ్యాటర్లు వైభవ్ సూర్యవంశీ, ధ్రువ్ జురెల్, ప్రిటోరియస్‌ను పెవిలియన్ పంపాడో.. క్షణాల్లో ఫాలోవర్ల సంఖ్య భారీగా పెరిగింది. కేవలం గంటల వ్యవధిలోనే 3 వేల నుంచి 3 లక్షలు దాటేసింది. ప్రస్తుతం అతడి ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్య 3.20 లక్షలుగా ఉంది. గతంలో ప్రఫుల్ హింగే పోస్టులకు వేలల్లో వచ్చే వ్యూస్.. ఇప్పుడు మిలియన్లకు చేరింది. తన తొలి ఓవర్‌ను తల్లిదండ్రులు చూస్తున్న వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశా డు. ఆ వీడియోను ఇప్పటికే 4.6 మిలియన్ల మంది వీక్షించడం గమనార్హం. భవిష్యత్తులో ఎన్ని మ్యాచులు ఆడుతాడో తెలియదు కానీ.. ఆడిన తొలి మ్యాచ్ మాత్రం చరిత్రలో నిలిచిపోయేలా ప్రదర్శన చేశాడు ప్రఫుల్ హింగే.*

# ఐపీఎల్ కోసం పీఎస్ఎల్‌కు గుడ్‌బై..

## ముజరబానిపై పీసీబీ రెండేళ్ల నిషేధం



ఫ్రాంచైజీ లీగ్‌ల మధ్య పోటీ మరోసారి చర్చనీయాంశమైం ది. జింబాబ్వే స్టార్ పేసర్ బ్లెస్సింగ్ ముజరబాని ఐపీఎల్ 2026లో ఆడేందుకు పాకిస్థాన్ సూపర్ లీగ్‌ను మధ్యలోనే వదిలేసి వచ్చిన సంగతి తెలిసిందే. దీంతో అతడిపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కఠిన చర్యలు తీసుకుంది. ముజరబానిపై రెండేళ్ల నిషేధం విధిస్తూ అధికారిక ప్రకటన విడుదల చేసింది. తొలుత ఈ ఏడాది ఐపీఎల్ వేలంలో ముజరబానిని ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపకపోవడంతో అతడు అన్‌సోల్డ్‌గా మిగిలాడు. దీంతో పీఎస్ఎల్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాడు. అయితే భారత్-బంగ్లా ఉద్రిక్తతల నేపథ్యంలో బంగ్లాదేశ్ ప్లేయర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను బీసీసీఐ ఆదేశాల మేరకు ఐపీఎల్ నుంచి కేకేఆర్ తప్పించిన సంగతి తెలిసిందే. రెహమాన్ స్థానంలో ముజరాబానిని కేకేఆర్ తీసుకుంది. దీంతో అతడు పీఎస్ఎల్‌ను వదిలి ఐపీఎల్‌లో కేకేఆర్ జట్టులో వచ్చి చేరాడు. ఈ నిర్ణయం పీఎస్ఎల్ నిబంధనలకు విరుద్ధమని భావించి పీసీబీ కఠినంగా స్పందించింది.

ముజరబాని స్థానంలో ముస్తాఫిజుర్..

ముజరబాని పీఎస్ఎల్‌ను వీడటంతో ఇస్లామాబాద్ జట్టు అతడి స్థానంలో తిరిగి ముస్తాఫిజుర్ రెహమాన్‌ను తీసుకుంది. గతంలో సౌతాఫ్రికా స్టార్ ప్లేయర్ కార్బిన్ బోష్ కూడా పీఎస్ఎల్ నుంచి ఐపీఎల్‌కు వచ్చాడు. అతడిపై ఏడాది నిషేధం మాత్రమే పడింది. కానీ ముజరబానికి రెండేళ్ల నిషేధం విధించ డం గమనార్హం. ఇక మరో ఇద్దరు ఆటగాళ్లు కూడా ఉన్నట్టుండి పీఎస్ఎల్‌ను వీడారు. జాన్సెన్, శనక పీఎస్ఎల్ ఒప్పందాల నుంచి తప్పుకుని ఐపీఎల్‌లో పాల్గొన్నారు. వీరిపై కూడా ఇలాంటి చర్యలు ఉండే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

చైతన్య రథం సినిమా

బుధవారం 15 ఏప్రిల్ 2026 X

# మళ్లీ.. ట్రాక్‌లోకి వచ్చిన నివేదా



గత కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉన్న నివేదా పేతురాజ్ మళ్లీ వార్తల్లోకొచ్చింది. ఇటీవల ఆమె వ్యక్తి గత జీవితం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారడం తెలిసిందే. దుబాయ్‌కు చెందిన వ్యాపారవేత్త రాజ్‌హిత్ ఇబ్రాన్‌తో నిశ్చితార్థం జరిగిందన్న వార్తలకు.. ఇద్దరూ కలిసివున్న ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకోవడంతో బలం చేకూరింది. అయితే అనూహ్యంగా నివేదా తన సోషల్ మీడియా ఖాతానుంచి ఫోటోలన్నింటినీ తొలగించడమే కాదు, అతడిని అన్‌ఫాలో చేయడం చర్చనీయాంశమైంది. అదే సమయంలో రాజ్‌హిత్ మరో యువతితో నిశ్చితార్థం చేసుకున్నారనే వార్తలు వైరల్ కావడంతో, నివేదా పెళ్లి రద్దయ్యిందనే ప్రచారం బలపడింది. ఈ అంశంపై నివేదా అధికారికంగా స్పందించకున్నా.. నెటిజన్లు మాత్రం బ్రేకప్‌కు ఫిక్సైపోయారు. ఈ పరిణా మాల మధ్య నివేదా మళ్లీ తన సినీ కెరీర్‌పై దృష్టి సారించినట్టు కనిపి స్తోంది. సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నట్లు ఇండస్ట్రీ వర్గాల టాక్. హీరోయిన్ పాత్రలతోపాటు, కీలకమైన సపోర్టింగ్ రోల్స్ చేయడానికీ సిద్ధంగా ఉన్నట్టు సమాచారం. నటిగా వైవిధ్యమైన పాత్రలను ఎంచుకోవడంలో ఎప్పుడూ ముందుండే నివేదా, ఈసారి మరింత బలమైన కథలతో ప్రేక్షకుల ముందుకు రావాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. 2017లో మెంటల్ మదిలో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన నివేదా, తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత చిత్రలహరి, బ్రోచేవారెవరురా సినిమాలతో నటిగా ప్రతిభను చాటుకుంది. అల వైకుంఠపురములో కీలక పాత్ర పోషించి మెప్పించిన ఆమె, రెడ్‌లో పోలీస్ ఆఫీసర్‌గా మరో కోణాన్ని చూపించింది. బ్లడీ మేరీలో టైటిల్ రోల్, దాస్ కా ధమ్కీలో నటనతో మాస్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. వ్యక్తిగత జీవితంలో ఎదురైన ఒడిదుడుకులను పక్కన పెట్టి, మళ్లీ సినిమాల్లో బిజీ కావడానికి సిద్ధమవుతున్న నివేదా పేతురాజ్ సెకండ్ ఇన్నింగ్స్ ఎలా ఉండబోతుందోనన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

# డ్రాగన్‌లో ఆలియా కీరోల్



జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో తెరకెక్కుతున్న చిత్రం 'డ్రాగన్'. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ ఒక శక్తివంతమైన పాత్రలో నటించనున్నట్టు తాజా సమాచారం. గతంలో రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రంలో తారక్, ఆలియా మెప్పించగా, మరోసారి ఈ జంట వెండితెరపై కనిపించబోతుండటం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. సినిమాలో ఆలియా భట్ కేవలం గ్లామర్ పాత్రకే పరిమితం కాకుండా, కథను మలుపు తిప్పే ప్రాధాన్యమున్న పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఇప్పటికే కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో కథానాయికగా ఎంపికైనట్టు ప్రచారం జరుగుతుండగా, ఆలియా కూడా చేరితే సినిమాలో ఇద్దరు హీరోయిన్లుండే అవకాశం ఉంది. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటికే ఆలియాను సంప్రదించారని, దానికి ఆమె సానుకూలంగా స్పందించారని టాక్. అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న సినిమా కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా 'కలరి పయట్టు' వంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్‌కు ఆలియావంటి టాలెంటెడ్ నటి తోడైతే, ఈ పాన్-ఇండియా చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయం.

# వేగంగా.. పవన్ తదుపరి ప్రాజెక్టు



'ఓజీ', 'ఉస్తాద్ భగత్‌సింగ్' ప్రాజెక్టులతో అలరించిన పవన్‌కళ్యాణ్.. తదుపరి ప్రాజెక్ట్‌ల విషయంలో జాగ్రత్తగా అడుగులేస్తున్నారు. స్టయిలిష్ మేకర్ సురేందర్ రెడ్డి దర్శకత్వంలో భారీ ప్రాజెక్ట్‌కు పవన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం తెలిసిందే. ఈ ప్రాజెక్టు పనులను సురేందర్‌రెడ్డి వేగవంతం చేశారని టాక్. దీనికోసం హైదరాబాద్‌ను వదిలిపెట్టి.. ప్రత్యేకంగా విజయవాడలో కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ఆసక్తికరంగా మారింది. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బాధ్యతల కారణంగా ఎక్కువ విజయవాడలోనే ఉంటుండటంతో, స్క్రిప్ట్ చర్చలు, ప్రీ-ప్రొడక్షన్ పనుల కోసం విజయవాడను కేంద్రంగా ఎంచుకున్నట్టు తెలుస్తోంది. పవన్‌ను పూర్తిగా మెప్పించేలా పక్కా కమర్షియల్ కథను సిద్ధం చేయడంలో దర్శకుడు నిమగ్నమై ఉన్నారు. సురేందర్‌రెడ్డి గతంలో 'అతనొక్కడే', 'కిక్', 'రేసుగుర్రం'వంటి కమర్షియల్ హిట్లతో తనదైన ముద్ర వేసుకున్నారు. అలాగే 'సైరా నరసింహారెడ్డి' వంటి భారీ పీరియాడిక్ సినిమాను తెరకెక్కించిన అనుభవం ఆయనకుంది. 'ఏజెంట్' సినిమా ఆశించిన స్థాయిలో ఆడకున్నా, ఈసారి పవన్ కళ్యాణ్‌తో కలిసి మళ్లీ బలంగా రీ-ఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్నారు. పవన్ కళ్యాణ్ కథ విషయంలో ఎలాంటి రాజీ పడరన్నది తెలిసిందే. ఈ సినిమాలో ప్రతి సన్నివేశాన్నీ ఆసక్తికరంగా, స్టయిలిష్‌గా డిజైన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. పవన్ ఇమేజ్‌కు తగ్గట్టుగా యాక్షన్, మాస్ ఎలిమెంట్స్‌తో చిత్రం రూపొందనుంది. పవర్ స్టార్ అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వింటేజ్ ఎనర్జీ, స్టైలిష్ లుక్‌ను సినిమాలో చూపించే ప్రయత్నం జరుగుతోందని ఫిల్మ్ వర్గాలు చెబుతున్నాయి. రాజకీయాలు, సినిమాలను బ్యాలెన్స్ చేస్తూ పవన్ కళ్యాణ్ ఈ ప్రాజెక్ట్‌ను ఎప్పుడు సెట్స్‌పైకి తీసుకెళ్తారోనన్న ఆసక్తి నెలకొంది. విజయవాడ కేంద్రంగా జరుగుతున్న ఈ ప్రీ-ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాక ఈ భారీ ప్రాజెక్ట్‌పై మరిన్ని క్రేజీ అప్‌డేట్స్ వచ్చే అవకాశం ఉంది.



# లెనిన్‌నుంచి సెకెండ్ సింగిల్ రెడీ

హీరో అఖిల్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ 'లెనిన్'. సెకండ్ సింగిల్ 'ఎట్టా ఎట్టా' వీడియో సాంగ్‌ను ఏప్రిల్ 16న విడుదల చేస్తున్నట్టు చిత్ర యూనిట్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. మ్యూజిక్ సెన్సేషన్ ఎస్ఎస్ తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా.. కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్నారు. అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్. ఈ చిత్రం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.


అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, వంశీ ఐరటనేని చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో ఒక వైవిధ్య మైన మాస్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న సినిమాపై అక్కినేని అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

### 'జన నాయగన్' మేకర్స్‌తో

# విజయ్ మరో సినిమా

విజయ్ చివరి సినిమాగా తెరకెక్కిన 'జన నాయగన్' విడుదల వ్యవహారం ఇప్పటిలో ఒక కొలిక్కి వచ్చేలా లేదు. విడుదల ఎప్పటికప్పుడు వాయిదా పడుతూనే ఉంది. ఈ సినిమా సోషల్ మీడియాలో లీక్ కావడం చిత్ర బృందానికి మరో షాక్. ఈ క్రమంలోనే దీనికి సంబంధించి మరో వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ మేకర్స్‌తో విజయ్ మరో సినిమా చేసేందుకు సుముఖంగా ఉన్నారన్నది దాని సారాంశం. హెచ్.వినోద్ దర్శకత్వం వహించిన 'జన నాయగన్'ను కేవీఎన్ ప్రొడక్షన్ నిర్మించింది. ఇప్పుడు ఈ కాంబినేషన్లోనే విజయ్ మరో సినిమా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారట. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక దీనిపై ఆలోచించే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడక పోయినప్పటికీ వార్త మాత్రం వైరల్ అవుతోంది. జనవరిలో 'జన నాయగన్' విడుదల కావాల్సి ఉంది. సెన్సార్ సర్టిఫికెట్ ఇంకా రాని కారణంగా దీని విడుదలపై ఇంకా క్లారిటీ రాలేదు. ఒకవైపు లీక్ కలవరపెడుతుండగా.. మరోవైపు మొత్తం సినిమా కోయంబత్తూరులో లోకల్ ఛానల్లో ప్రసారంచేయడంతో మూవీ యూనిట్ దిగ్భ్రాంతి చెందింది. లీక్ వ్యవహారంలో సైబర్ క్రైమ్ పోలీసులు ఆరుగురిని అరెస్ట్ చేయగా.. తాజాగా ఈ లోకల్ ఛానల్ యజమానిని కస్టడీలోకి తీసుకున్నారు.





# చెప్పిన టైంకే టాక్సిక్

కన్నడ స్టార్ నటుడు యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ డైరెక్షన్‌లో సిద్ధమవుతున్న భారీ బడ్జెట్ చిత్రం 'టాక్సిక్'. సినిమా విడుదల వాయిదా పడిందంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. అయితే ఈ వార్తలపై చిత్ర బృందం తాజాగా క్లారిటీనిచ్చింది. సినిమాను అనుకున్న తేదీ ప్రకారమే జూన్ 4న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయబోతున్నట్టు ప్రకటించింది. తొలుత ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్‌లో విడుదల చేయాలని భావించినప్పటికీ ఇరాన్ -అమెరికా వార్ నేపథ్యంలో వాయిదా వేసుకుంది. ప్రస్తుతం యశ్ ఈ సినిమా ప్రమోషన్ల కోసం అమెరికాలోని లాస్‌వెగాస్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక 'సినీమాకాన్' వేడుకలో పాల్గొంటున్నారు. దీనిని కేవలం పాన్-ఇండియా స్థాయిలోనే కాకుండా గ్లోబల్ మార్కెట్‌లోనూ భారీగా విడుదల చేసేందుకు టీమ్ ప్లాన్ చేస్తోంది. 1940 నుండి 1970 మధ్య కాలంలో గోవా గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామాలో నయనతార, కియారా అద్వానీ, హ్యూమా ఖురేషీవంటి అగ్రతారలు నటిస్తున్నారు.